# యద్దనపూడి సులోచనారాణి

## ఆంధ్ర యువకుడా - దారి ఇటు



## ఇందులో...

షేమ్

అసమర్థుడు

ఆంధ్ర యువకుడా! దారి యిటు–

భార్య

# షేమ్

సిటీలో చాలా ప్రసిద్ధి చెందిన హోటలు అది!

ఆరు అంతస్తులతో, వాటినిండా కళకళలాడుతూ వెలుగుతున్న లైట్లతో వున్న ఆ భవనం చూస్తుంటే, దీప తోరణాలు ఉన్న ఎత్తయిన అంబారిని మోస్తున్న మదపుటేనుగు గుర్తుకు వస్తోంది.

ప్రసిద్ధ వ్యాపారవేత్త, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ భవానీప్రసాద్ ఆరో అంతస్తులో, బాల్కనీలో నిలబడి, హుస్సేన్‌సాగర్ మీద అలుముకున్న అగాధంలాంటి చీకటిని, దాన్ని జయించటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ మినుకు మినుకు మంటున్న లైట్లనీ తదేకంగా గమనిస్తున్నాడు. అప్పటికి పదో సిగరెట్ కాల్చబోతున్న అతను పెట్టెతెరిచి సిగరెట్ తీసి చేతిమీద లయగా తాటిస్తూ, సాలోచనగా నిలబడ్డాడు.

చాలాసేపటినుంచి కుడికాలుమీద బరువుమోపి నిలబడిన అతను, శరీర భారం ఎడమకాలుమీదికి మార్చుకుని ముఖం కుడివైపుకి తిప్పాడు. రాత్రి పొద్దుపోవటంతో సిటీ అంతా సద్దుమణిగింది! క్రింద రోడ్డు మీద రణగొణ ధ్వనిచేసే ట్రాఫిక్ పూర్తిగా తగ్గిపోయింది. అప్పుడప్పుడూ ఒకటీ, అరా కార్లు చీమల్లా పాక్కుంటూ వెళుతున్నాయి.

అతను సిగరెట్ వెలిగించుకొన్నాడు.

భవానీప్రసాద్ ఆ క్షణంలో చాలా అశాంతిగా వున్నాడు! చాలామంది వ్యాపారవేత్తల్లాగానే, అతనికి కూడా జీవనవేగం హెచ్చుగా వుంటుంది! దేనికీ క్షణం తీరదు! రోజులో 24 గంటలు 24 క్షణాల్లా గడిచి పోతుంటాయి! ఏరోజు కారోజు - ఎప్పటికప్పుడు చెయ్యాల్సిన పనులున్నా మిగిలిపోతూనే వుంటాయి. ఎప్పుడూ, ఎవరో తరుముకొస్తున్నట్లుగా భోజనం, స్నానం, నిద్ర ముగిస్తాడతను! తీరిక అంటే ఏమిటో ఎరగని జీవితం అతనిది. బాత్‌టబ్‌లో సుగంధద్రవ్యాలు వేసిన గోరువెచ్చటి నీటిలో స్నానం చేస్తున్నప్పుడు కూడా, అతని మనసు సర్వం మరచినట్టు హాయిని పొందకుండా, ఆలోచన మేఘాలమధ్య నుంచి రాకెట్‌లా దూసుకుపోతూనే వుంటుంది. బుద్ధి తెలిసినప్పటినుంచీ అతను విరామం లేకుండా, జీవితంలో కుస్తీ పడుతూనే వున్నాడు. ఎప్పుడూ ఎవరినో ఒకరిని తన మార్గానికి అడ్డురాకుండా అణచటమో, తనపైన వున్న వాడిని లాగి, ఆ సింహాసనంమీద తను అధిష్టించటం ఎలా అని ప్రయత్నించటమో చేస్తూనే వుంటాడతను! ఎప్పుడూ ఏదో చిరాకు, ఏదో సమస్య, ఏదో అర్జెంట్ పని అతన్ని ముట్టడించటానికి ఎదురుచూస్తూనే వుంటాయి.

అతనికి కష్టపడి సంపాయించిన డబ్బు వుంది! సామర్థ్యంతో చేజిక్కించు కున్న హోదా, అధికారం వున్నాయి! కానీ అవి అనుభవించే తీరుబడి మాత్రం లేదు. ఎల్లవేళలా తను సంపాయించుకున్న డబ్బుని, హోదాని అప్రమత్తతతో కాపలా కాస్తున్న మనిషిలా అతిజాగ్రత్తగా వుండే ఆలోచనలలో మునిగి తేలటమే సరిపోతుందతనికి.

ఒక్కోసారి మానసికంగా, ఈ యుద్ధంలో అతను విపరీతంగా అలసిపోతాడు! మనసు డస్సిపోతుంది! బుర్ర చవిటిపర్రలా ఎందుకు పనికిరానట్లు అవుతుంది. ఎక్కడికో పాతాళంలోకి కృంగిపోయినట్లుగా అనిపిస్తుంది. తన కెవరూ లేరని, వంటరివాడినని బెంబేలు పడతాడు.



అలాంటి స్థితి కలిగినప్పుడల్లా అతనికి తన వయసు అయిపోతోందని, శక్తి సన్నగిల్లుతోందని భయం వేసేది! ఆ భయం అతన్ని మరింత కృంగదీసేది జీవితంతో అప్పుడే రాజీ పడటానికిగాని, లొంగిపోవటానికిగాని సిద్ధంగా లేడతను!

అతను చాలా దిగులు పడేవాడు. ఆ దిగులు అతన్ని తరచుగా సుస్తీపడేలా చేయసాగింది. డాక్టర్లు అతన్ని పరీక్షచేసి జబ్బేంలేదని, విశ్రాంతి తీసుకోమని సలహా యిచ్చారు. అతను విశ్రాంతి తీసుకున్న కొద్దీ ఆ సుస్తీ మరింత ఎక్కువ అయేది!

ఒకసారి - అతన్ని చూడటానికి వచ్చిన స్నేహితుడు, భాగస్వామి అయిన రంగారావు, అతని స్థితి అంతా విని నవ్వుతూ, "నీ జబ్బేమిటో ఆ డాక్టర్లకి తెలియదు. నాలాటి స్నేహితులకే తెలుస్తుంది...." అన్నాడు.

"ఏమిటంటావు?"

"నీకు పెద్దవాడిని అయిపోతున్నాననే భయం పట్టుకుంది. అదీ నీ వ్యాధి!"

"వ్యాధి అను! భయం అను! ఖర్మలను! యిది నిజమేగా!"

"నాన్సెన్స్! భగవంతుడు ఒకసారి యవ్వనం ఇస్తాడు. మనిషి రెండోసారి పునర్ యవ్వనం తెచ్చుకోవాలి. నీకు మానసికంగా, శారీరకంగా బాగా సేదదీరే అవకాశాలు కావాలి. నీ వైఫ్ కేరీర్ లేడీ అవటంతో ఆవిడకి మొదటి బాధ్యత ఆ వుద్యోగమే తప్ప, నువ్వు కావు. నిన్ను అర్థం చేసుకునే శ్రద్ధ, తీరుబడి ఆవిడకు లేవని నాకు తెలుసు. నేను ఒక మంత్రం ఉపదేశిస్తాను. పఠించి చూడు. ఫలితం నీకే తెలుస్తుంది. నేను స్వానుభవంమీద చెబుతున్నాను."

"ఏమిటది?"

అతను చెప్పాడు!

భవానీప్రసాద్ ముఖం వెలవెలపోయింది! అతని కళ్ళు చప్పున భయంగా గుమ్మంవైపు చూశాయి.

"సుజీ విన్నదంటే నీ కాళ్ళు విరక్కొడుతుంది" అన్నాడు.

"ఆవిడ కెవరు చెబుతారట?"

"చెప్పకపోయినా తెలుస్తుంది! సుజీ రాక్షసి యింకో ఆడదాని వాసన నాకు తగిలిందంటే యిట్టే పసిగట్టేస్తుంది!"

"కాస్త మగాడిలా మాట్లాడు, ఆ మాత్రం రహస్యం నీ జీవితంలో నీ కుండకపోతే నువ్వు బొత్తిగా చాతకాని వాడవన్నమాట! అష్టరాల్! భార్యలంటే ఎవరూ? పెళ్ళి పేరుతో మనల్ని దోచుకునే వాళ్ళేగా! మనల్ని సేదదీర్చాలనే జ్ఞానం వాళ్ళకి లేనప్పుడు, వాళ్ళపట్ల పవిత్రంగా వుండాల్సిన కర్తవ్యం మన కెందుకుండాలి?"

అతని తర్కం భవానీప్రసాద్‌కి నచ్చింది. రంగారావు వెళ్ళిపోయిన తర్వాత అతని మనసులో ఆలోచనల్లో యీ విషయంమీద రహస్య స్థావరం స్థాపిస్తున్న సైనికులు రాత్రింబవళ్ళు పనిచేయసాగినాయి.

దాదాపు సంవత్సరం క్రితం - వ్యాపారరీత్యా హైదరాబాదు వచ్చిన అతను - యిదే హోటల్లో - యిదే గదిలో, రంగారావు చెప్పిన మంత్రం పఠించాడు.

సిల్వియా గదిలోకి అడుగు పెట్టగానే అతను స్కూల్ కుర్రాడిలా నోట్లోంచి మాటరానట్టు ఖంగారు పడ్డాడు. ఆడపిల్లకంటే ఎక్కువగా బిడియపడ్డాడు! కాని అనుభవంగల సిల్వియా అతన్ని మచ్చికచేసింది. అతని ఖంగారుని బిడియాన్ని నేర్పుగా వదలగొట్టి తను మచ్చిక అయింది.

ఆ రోజు అతను చాలా సేదదీరాడు! రంగారావు చెప్పినట్టు అతనికి పునర్ యవ్వనం వచ్చినట్టే అనిపించింది. జీవితంపట్ల మళ్ళీ ఆసక్తి ఏర్పడింది! జీవన వేగంలో మళ్ళీ చురుకుదనం పుంజుకుంది! వ్యాపారంలో అతనికి రాబడి మళ్ళీ పెరగసాగింది.

ఆ హోటల్ గౌరవప్రతిష్ఠల విషయంలో చాలా పేరెన్నికగలది! అయినా భవానీప్రసాద్‌కు భయమే! తను జీవితంలో ఊహ తెలిసినప్పటినుంచి ఎంతో కష్టపడి సంపాయించుకున్న మర్యాదకి కలలోకూడా భంగం రావటం అనేది అతను



సహించలేడు. అందుకే ఎప్పుడు వచ్చినా రాత్రి పొద్దుపోయిన తర్వాత వస్తాడు. మళ్ళీ ఉదయమే వెళ్ళిపోతాడు. అతను ఆ హోటల్‌కి వచ్చాడంటే అతని అవసరం ఏమిటో హోటల్ మేనేజర్‌కి బాగానే తెలుసు.

అతను గదిలో అడుగు పెట్టగానే సిల్వియా కోసం టాక్సీ పరుగెత్తుతుంది. అరగంటలో ఆమె నవ్వుతూ, అతని సమస్త చిరాకులూ మాయంచేసే దేవతలా అతని ముందు నిలబడుతుంది. అతని బాధలూ - అందోళన అన్నీ మంత్రించినట్టు మాయమవుతాయి! సిల్వియా ఎక్కడుంటుందో, ఆమె కుటుంబ వివరాలేమిటో అతనికి తెలియవు. తెలుసుకోవాలనే ఆసక్తికూడా లేదతనికి అతన్ని గురించిన వివరాలు కూడా చెప్పలేదు. ఒకటి రెండుసార్లు ఆమె కుతూహలంతో ప్రశ్నించబోతే యుక్తిగా ఆ సంభాషణ తప్పించాడు. ఈ రోజు ఆమె కుటుంబం గురించి అడగటానికి, తన ఫామిలీ విషయాలు చెప్పటానికి అతను నిశ్చయించు కున్నాడు.

తలుపు తట్టిన శబ్దం అయింది! బాల్కనీలో నిలబడిన భవానీప్రసాద్ సిగరెట్ కిందపడేసి, స్లిప్పర్‌తోరాచి, వెనక్కు తిరిగి గదిలోకి వచ్చాడు.

"కమిన్!" అధికారంగా అన్నాడు.

తలుపులు తెరుచుకున్నాయి! తెల్లని బట్టలతో నల్లగా, పొట్టిగావున్న హోటల్ మేనేజరు లోపలకు అడుగు పెట్టాడు.

"యస్?" భవానీప్రసాద్ ప్రశ్నార్థకంగా చూశాడు.

"షి యీజ్ నాట్ ఎవై లబుల్ సార్! అతని గొంతు యిలాంటి విషయాలు మాట్లాడటంలో బాగా తర్ఫీదు పొందినట్టుగా తగ్గుస్థాయిలో సుస్పష్టంగా వుంది. భవానీప్రసాద్ ముఖం ఆశాభంగంతో కుంచించుకు పోయింది. తన ముఖ కవళికలు అతనికి కనిపించనివ్వడం యిష్టంలేనట్టుగా, చటుక్కున ప్రక్కకు తిరిగి టేబిల్ దగ్గరక వెళ్ళి యిటువైపు వీపుపెట్టి సిగరెట్‌తీసి వెలిగించుకుంటూ నిలబడ్డాడు! మేనేజరు అనుభవజ్ఞుడు! అతను వెంటనే వచ్చినపని అయిపోయి నట్టుగా వెళ్ళిపోలేదు. మనిషి ముఖం చూడకపోయినా అవతల వ్యక్తి నిలబడిన తీరులో ఆశాభంగం పొందాడో, ఆనందంగా వున్నాడో గ్రహించగలడు.

"షల్ ఐ సెండ్ సమదర్ లేడీ సర్?" భవానీప్రసాద్ వెంటనే సమాధానం చెప్పలేదు.

"షియీజ్ బ్యూటిఫుల్ సర్; వెరీ యంగ్."

భవానీప్రసాద్ నిశ్చయం చేసుకోలేకపోతున్నాడు. కొత్తవాళ్ళంటే మళ్ళీ భయం, జంకు. చిన్నవయసు అంటున్నాడు. ఎంత వుంటుందో! సరిగ్గా అతని మనసులో ఆలోచన తెలిసినట్లుగా, జవాబిచ్చాడు మేనేజరు. "నాట్ మోర్ దేన్ ట్వంటీ ఇయర్స్, ఐథింక్ యు విల్ ఎంజాయ్ హర్!"

"సెండ్ హర్!"

మేనేజరు వెళ్ళబోతుంటే భవానీప్రసాద్ యిటు తిరిగాడు.

"ఎంత టైం పడుతుంది?" వెనుకనుంచి అడిగాడు.

"ఓన్లీ హాఫెనవర్." అతను నిశ్శబ్దంగా తలుపులు మూసి వెళ్ళిపోయాడు.

భవానీప్రసాద్ మనసులో చిరాకు రెట్టింపు అయింది. సిగరెట్ కాలుస్తూ గదిలో అటూ యిటూ తిరగసాగాడు. 20 సం. అమ్మాయి అంటే తనకెలాగో వుంది. అతని ఆలోచనలు భార్యవైపు మళ్ళినాయి. సుజీకి తనతో పెళ్ళి అయ్యేనాటికి 29 సంవత్సరాలు. పెళ్ళి కాకముందే, ఒంటరిగా వున్న ఒకరోజున సుజీతో ఎఫైర్ మొదలవటంతో అన్నీ ముందే జరిగిపోయినాయి! పెళ్ళి చేసుకునే రోజుకి సుజీకి మూడోనెల! అతని మనసు వుస్సురంది. పెళ్ళిలో సరదా, తొలిరాత్రిలో తియ్యదనం అతనికి తెలియవు ఇద్దరి వయసుల్లో – ఒక్క సంవత్సరం కూడా తేడా లేకపోవటంతో దాదాపు తన వయసేగల సుజీతో అతని దాంపత్యజీవితం, ఒక కాంట్రాక్టులా అన్పిస్తుందే తప్ప – మామూలు భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధం తక్కువనే చెప్పాలి. సుజీ చాలా తెలివిగలది. స్వతంత్ర అభిప్రాయాలున్న మనిషి. తన యిష్టా యిష్టాలు ఖచ్చితంగా అమలు పరచుకోగలదు. ఒక్కోసారి ఏం చెయ్యలేని నిస్సహాయత్వంతో తను దహించుకుపోయిన సంఘటనలెన్నో వున్నాయి! కానీ పైకి ఏమీ అనలేదు! సోషల్ వెల్ఫేర్ డైరెక్టరుగా సుజీకి చాలా మంచి పేరుంది. చాలా శ్రద్ధతో, దీక్షతో, తనసలు అందుకోసమే పుట్టిందా అన్నట్టు ఉద్యోగం నెరవేరుస్తుంది. అతని కళ్ళముందు కమల మెదిలింది. తనకు భార్య కావలసిన కమల! పుట్టగానే ప్రసాద్ భార్య అన్పించుకొన్న కమల! సుజీ తన జీవితంలో ప్రవేశించటంతో అతను కమలని చేసుకోనని తండ్రికి ఖచ్చితంగా చెప్పేశాడు! తను చేసుకోనని చెప్పేసిన ఆర్నెల్లకే కమలకి ఏదో ఆఫీసులో పనిచేస్తున్న ఒక గుమాస్తాతో పెళ్ళి అయిపోయింది. చాలీ చాలని జీతంతో, పిల్లలతో వాళ్ళు చాలా యిబ్బంది పడుతున్నారని ఎవరో చెప్పగా విని, అతను సానుభూతితో జాలిపడ్డాడు.



దరిద్రంతో కృంగిపోయిన కమలే అతని మనోఫలకంలో చిత్రించుకుపోయింది. కానీ – కొద్దిరోజుల క్రితం బెజవాడలో – ఒక బంధువుల యింట్లో పెళ్ళిలో దాదాపు 15 సం॥ తర్వాత, హఠాత్తుగా మళ్ళీ కమలను చూసిన అతను ఆశ్చర్యపోయాడు. కమలలో దారిద్ర్యచిహ్నాలు మచ్చుకి కూడా లేవు. ముగ్గురు పిల్లలట! ముత్యాలులా వున్నారు. పెద్దపిల్ల కాలేజీ చదువుకు వచ్చిందట! చాలా బాగా చదువుతుందట. కూతుర్ని గురించి చెప్పటంలో ఆనందమే తప్ప అతిశయం ఏమాత్రం లేకపోవటం అతను గమనించాడు. కమల నడివయసులో నిండుగా, హుందాగా వుంది. ఆ పెద్దమనిషి తరహా, అందరిపట్లా ఆత్మీయతతో, నిండుగా ప్రవర్తించే ఆ తీరు చూసి అతను ముగ్ధుడయ్యాడు. తమ పెళ్ళి విషయం గురించి అసలు మర్చిపోయినట్టే చనువుగా మాట్లాడింది. భర్త పదిసంవత్సరాల క్రితం గవర్నమెంట్ ఉద్యోగం మానేసి, ఫారెన్ కొలాబరేషన్‌తో పనిచేస్తున్న ప్రైవేట్ కంపెనీలో చేరాడట! మంచి జీతం వస్తోందని, దేనికీ లోటు లేదని చెప్పింది. ఇల్లు కట్టుకున్నారుట! పిల్లల భవిష్యత్తు కోసం కాస్తోకూస్తో వెనక వేశాడు కాబట్టి దిగులు లేదుట! హైదరాబాదు వస్తే తమ యింటికి రావటం మర్చిపోవద్దని మరీ మరీ చెప్పింది.

భవానీప్రసాద్ సుజీ వుద్యోగం మూలంగా, మద్రాసులో స్థిరపడిపోయినా అతని వ్యాపారం చాలావరకూ ఆంధ్రాలోనే వుంది. తరచుగా ఎప్పుడైనా హైదరాబాదు రావల్సిన పని అతనికి కలుగుతూనే వుంటుంది. అతను ఈ మధ్య

యిక్కడికి రావటం యింకా ఎక్కువైంది. ఎందుకంటే అతని కూతురు హాస్టల్లో ఉండి చదువుతోంది.

అతను ఈసారి హైదరాబాదు రాగానే కమల చెప్పిన ఆహ్వానం గుర్తు పెట్టుకుని వాళ్ళ సంసారం చూడాలనే కుతూహలంతో మధ్యాహ్నం వాళ్ళ యింటికి వెళ్ళాడు. వెంట కూతురుని కూడా తీసుకువెళ్ళాలని అనుకున్నాడు. కానీ పరీక్షలు దగ్గరికి వచ్చాయి రానని అనటంతో ఒక్కడే వెళ్లాడు.

లోన్ తీసుకుని కట్టుకున్నారట యిల్లు! చిన్నదైనా చాలా పొందికగా, అందంగా వుంది. సక్రమంగా, సుశిక్షణతో పెరిగిన పిల్లలు, కమలని ప్రాణంగా చూసుకునే భర్త. అతనికి చాలా యీర్ష్య కలిగింది. కమలకి తనకి వున్న సంపదలో మూడోవంతుకూడా లేదు. అయినా ఆ కుటుంబానికి వున్న నిశ్చింతలో, ఆనందంలో వెయ్యోవంతు కూడా తనకి లేదనిపించసాగింది. అతను వెళ్ళిన సమయానికి భర్తకూడా యింట్లోనే వున్నాడు. అతనుకూడా అరమరికలు లేకుండా, ఆత్మీయంగా మాట్లాడడంతో, అరగంట వుండి వచ్చేద్దామనుకున్న అతను ఆ పూటంతా అక్కడే వుండిపోయాడు. కమల భోజనం చేస్తేగాని వెళ్ళటానికి వీల్లేదని బలవంతం చేసింది. చిన్న వంటయింట్లో - అందరూ వరసగా పీటలు వేసుకుని కూర్చుని భోజనం చేశారు. తమ అతిధి కాబట్టి పంక్తిలో మొదటిస్థానం యిచ్చారు. తల్లిపోయిన యిన్నేళ్ళ తర్వాత మళ్ళీ సంతృప్తిగా భోజనం చేసినట్టు అన్పించింది అతనికి.

తన యింటికి రాత్రిపూట డిన్నర్‌కి తప్ప సాధారణంగా పగలు ఎవరూ భోజనానికి రారు. ఒకవేళ ఏ స్నేహితుడయినా వచ్చినా సుజీ వుండదు. సుజీ వున్నా ఆవిడ ప్రాధాన్యత వేరు! ఆవిడ యిలాంటి పనులు చేయదు. వంటవాళ్ళని పెట్టుకున్నది ఎందుకట! అంటుంది.

దాదాపు 20 సం॥ తర్వాత - కమల సంసారం చూసిన తర్వాత గాని కమలని పెళ్ళి చేసుకోకపోవటంవల్ల తను పోగొట్టుకొన్నదేమిటో అతనికి అర్థంకాలేదు. కమలలాంటి భార్యవున్న మగవాళ్ళెవరూ, యిలా రహస్యంగా హోటల్స్‌లో ఆనందం కొనుక్కోటానికి చాటున రారు. మొన్న వ్యాపారరీత్యా అతను



50 వేలు నష్టపోయిన చిరాకుకంటే ఈ రోజు కమలను చూసింతర్వాత గుండెల నిండుగా పేరుకున్న అసంతృప్తి అతన్ని మరీ వేధిస్తోంది. అతనిని సేదతీర్చ గలిగిన సిల్వియా దొరక్కపోవటం అతనికి యింకా నరకంగా వుంది.

ఆలోచనల మధ్య చిక్కడిపోయినట్టుగా, సోఫాలో వెనక్కువాలి కూర్చున్న అతను యింతలో ఫోన్ గణగణ లాడటంతో వులిక్కిపడ్డట్టుగా యీ లోకంలోకి వచ్చాడు.

వెళ్ళి రిసీవర్ తీశాడు.

"యస్?" అధికారంగా ప్రశ్నించాడు.

"ఆ అమ్మాయి వచ్చిందిసార్, పైకి పంపించాను వస్తోంది."

"థాంక్ యూ!" అతను అప్రయత్నంగా ఆ మాట పైకి అనేశాడు.

"సర్!"

"యస్?"

"యూ మస్ట్ పే టూ హండ్రెడ్ ఫర్ హర్."

"ఆల్ రైట్" ఫోను పెట్టేశాడు. ఒక్కసారిగా అతని ఆలోచన్లు మాయ మైనాయి. అతన్ని ఆవరించుకున్న విసుగు, చిరాకు మంత్రించినట్టు పోయినాయి.

అతనికళ్ళు ఆత్రంగా, ఆ గదినంతటినీ పరిశీలించినాయి. ఎంతో ఆధునాతనంగా, అందంగా వుంది. అతను లేచి పెద్ద లైటుతీసి, కాంతి తక్కువగా వున్న లైటు వేశాడు. 20 సం॥ అమ్మాయి. మైగాడ్! అతను ఆత్రంగా వెళ్ళి అద్దంలో ముఖం చూసుకున్నాడు. చెంపలు నెరిసినాయి! బట్టతల కన్పించకుండా జాగ్రత్తంగా దువ్వుకోవటం అతను ఎప్పుడో అలవాటు చేసుకున్నాడు. అతని దృష్టి సిల్కుషర్ట్ క్రింద వుబ్బుగా కన్పిస్తున్న పొట్టమీద నిల్చింది. వేళ్ళతో కొట్టుకుంటూ 'తాగుడు తగ్గించాలి' అనుకున్నాడు. 20 సం॥ అమ్మాయి! ఇంత వయసు వచ్చిన తర్వాత ఎంతకొత్త అనుభవం! బ్యూటిఫుల్‌గా వుంటుందని చెప్పాడు. బహుశా చాలా ఆరోగ్యంగా కూడా వుండి వుంటుంది.

భవానీప్రసాద్ షర్ట్ గుండీలు విప్పేశాడు. అందులో నుంచి తొంగి చూస్తున్న ఛాతీని ఒక్కక్షణం రెప్పవాల్చకుండా చూసుకున్నాడు. సిల్వియాకి యీ ఛాతీ అంటే ఎంతో యిష్టం అని చెబుతూ వుంటుంది. అతను పౌడర్ తీసి, అరచేతిలో వేసుకుని ఛాతీమీద, మెడదగ్గర అద్దుకున్నాడు.

ఈ రోజు తన జీవితంలో మధురమైన రోజు కావాలి! చదుకునేటప్పుడు అతను చదివిన ఇంగ్లీషు నవలల్లోని రొమాంటిక్ హీరోలందరూ ప్రాణం పోసుకుని వచ్చి అతనిలో ఐక్యం అయ్యారు. అతని శరీరంలో అణువణువులో వుత్సాహం పురకలు వేస్తోంది అతని మనస్సు నిషాతో, మత్తెక్కినట్టుగా పిచ్చిపిచ్చిగా వుంది.

ఇంతలో తలుపుమీద అతి సున్నితంగా, వేళ్ళతో తట్టిన చప్పుడు అయింది. ఆ శబ్దం అతనికి ఎంతో ఆనందం యిచ్చింది, తలుపు దగ్గరకి వచ్చాడు. తలుపు వెంటనే మళ్ళీ మూసేట్టుగా కొద్దిగా మాత్రమే తెరిచాడు.

అతి నాజూకైన పాదాలు, చీరకుచ్చెళ్ళని సున్నితంగా కదిలిస్తూ లోపలికి వచ్చినాయి.

చటుక్కున తలుపులు మూసి, బిగియారా దగ్గరకు లాక్కోవటానికి చేతులు చాచిన అతను షాక్ తిన్నట్లుగా ఆగిపోయాడు. "ప్రీతీ!" వేటగాడి బాణం దెబ్బతిన్న లేడికూన అరుపులా వచ్చిందా పిలుపు.

"డాడీ!" ప్రాణం ఎగిరిపోయినట్టు చూసిన ఆ అమ్మాయి శిలాప్రతిమే అయిపోయింది.

ఒక్క నిముషం ఇద్దరూ సిగ్గుతో కృంగిపోతున్నట్టుగా భూమి బద్దలైపోతే బాగుండును అనుకుంటున్నట్టుగా నిలబడిపోయారు.

కళ్ళు బైర్లు కమ్మినట్టు అవగా, ఎలాగో పక్కకు తిరిగి సోఫాదగ్గరికి వచ్చాడతను! గుండెల్లో ఏదో బాధ! భరించలేనంత నొప్పి! క్షణంక్రితం అతను ఎంతో మోజుగా అద్దుకున్న పౌడరు సువాసనలు అంబుమొనలామారి, అతని హృదయాన్ని తూట్లుతూట్లుగా పొడవసాగినాయి. ఆ గదిలో ప్రతివస్తువూ,



గుడ్లగూబలా మారి వికృతంగా వెక్కిరిస్తోంది. ఈ రోజు మధురమైన రోజా? కాదు, కాదు! తనపట్ల భయంకరమైన కాళరాత్రి. జీవితంలో మరెన్నడూ తలెత్తలేనంత ఘోరమైన రాత్రి.

కుడిచేత్తో ముఖంమీద బలంగా రాసుకుని, ఎలాగో తనని తాను సంబాళించుకున్న అతను, శరీరంలో ఆవిరయిపోతున్న శక్తిని ఎలాగో కూడదీసుకుని, అతి ప్రయత్నంమీద తిరిగి చూశాడు. కానీ అప్పటికే గది ఖాళీగా వుంది. ప్రీతి అక్కడలేదు!

భవానీప్రసాద్ తడబడుతున్న అడుగులతో, ఫోన్ దగ్గరకి వచ్చాడు. రిసీవర్ తీసి కంపిస్తున్న కంఠంతో, 'హల్లో! రిసెప్షన్? ఐయామ్‌సిక్! ప్లీజ్ - సెండ్ సమ్ బడీ!' ఫోన్ పెట్టేస్తుండగానే అతని కళ్ళముందు చీకట్లుకమ్మినాయి. స్పృహ తప్పిపోయింది.

మూడు రోజుల అనంతరం -

భవానీప్రసాద్ కాలేజీ ప్రిన్సిపాల్ గదిలో, దెబ్బతిన్న బెబ్బులిలా గర్జిస్తున్నాడు.

"వేరీజ్ మై డాటర్? వేరీజ్ షి? లెట్ మినో?" అతని కేకలకి ఆ గది ప్రతిధ్వనిస్తుంది. ప్రిన్సిపాల్ సమాధానం చెప్పలేనట్టుగా నిస్సహాయంగా చూస్తోంది.

ప్రీతి మూడురోజుల క్రిందట సెకండ్ షో సినిమా చూసివస్తానని, హాస్టల్ నుంచి వెళ్ళిందట! మళ్ళీ తిరిగి రాలేదు. పిల్లల్ని అలా సినిమాకి వెళ్ళనివ్వటం హాస్టల్ రూల్స్‌కి విరుద్ధమే. కాని పిల్లలు వార్డెన్‌ను మంచి చేసుకునో, ఒక్కోసారి ఆవిడకి తెలియకుండా జాగ్రత్తపడో ఆ రూల్స్‌కి అప్పుడప్పుడూ గోవిందకొడుతూ వుంటారు. ఇదివరకు ఎంతోమంది ఎన్నోసార్లు వెళ్ళారు, వచ్చారు. కాని యిలాంటి ప్రమాదం ఎన్నడూ జరగలేదు.

భవానీప్రసాద్ ధనబలం, అధికారబలం పుష్కలంగా కలవాడు. ఎందుకైనా మంచిదని కాలేజీ అధికారులు, హాస్టల్ వార్డెన్‌ని వెంటనే ఉద్యోగంలోంచి తీసేసి, తమ కర్తవ్యం నెరవేర్చుకున్నారు. ఆ రాత్రి హోటల్లో బాగా సుస్తీపడిన భవానీప్రసాద్,

డాక్టర్ గట్టిగా హెచ్చరించడంతో రెండురోజులు పడకమీదనుంచి లేవలేకపోయాడు. మంచంమీద వుండే హాస్టల్‌కి కూతురుకోసం కబురుచేశాడు. కానీ ప్రీతి హాస్టల్లోలేదనీ, ఎవరో స్నేహితుల దగ్గరకు వెళ్ళిందనీ సమాధానం వచ్చింది. మంచంమీద పడుకుని ప్రీతికోసం వెతికించాడు. ప్రీతి వెళ్ళిందని అనుకున్న ఆ స్నేహితురాలు తన దగ్గరకు రాలేదని అనటంతో, కాలేజి ప్రిన్సిపాల్‌కి ఫోన్ చేశాడు.

ప్రీతి చనువుగా వుంటుందని తెలిసిన స్నేహితులందరి దగ్గరా వెతికారు. ఎక్కడాలేదు! ఎవరిని అడిగినా మాకు తెలియదు అన్నారు. మొదటిరోజు భవానీప్రసాద్‌కి అంతగా భయం కలగలేదు. కానీ రెండోరోజుకూడా ప్రీతి కన్పించకపోవటంతో అతని గుండెల్లో అవ్యక్తమైన భయం మొదలు అయింది. మూడోరోజు, నాలుగోరోజుకూడా గడిచిపోయినాయి. ప్రీతి జాడ తెలియనేలేదు. అతను ఆ మధ్యాహ్నం మెద్రాస్ భార్యకి ట్రంక్‌కాల్ చేశాడు.

భవానీప్రసాద్ భయాన్నీ, ఆందోళననీ సుజీ నిరక్ష్యంగా తీసిపారేసింది.

"నీకు ప్రతిదానికి ఖంగారే! ఎవరైనా ఫ్రెండ్స్ యింట్లో వుందేమో! సరిగ్గా కనుక్కో. అదేం చిన్నపిల్లకాదు తప్పిపోవటానికి."

"సుజీ! డోంటాక్ నాన్సెన్స్! ఫ్రెండ్స్ దగ్గరికి వెళితే మాత్రం మూడురోజులు హాస్టల్‌కిగాని, కాలేజీకిగాని తిరిగి రాకుండా వుంటుందా?" అసహనంతో ప్రజ్వరిల్లుతూ అన్నాడు.

"గిరిజ యింట్లో కనుక్కున్నావా? వాళ్ళతో కలిసి నాగార్జునసాగర్ వెళ్ళాలని అనుకుంటున్నానని వ్రాసింది."

"అడిగాను. గిరిజ తన దగ్గరికి రాలేదని అంటోంది. సుజీ! నాకు చాలా భయంగా వుంది. నువ్వు రేపు ఉదయం ఫ్లైట్‌కి బయలుదేరి రా!"

"ఓ మైగాడ్! రేపా! రేపెలా కుదురుతుంది? రేపు చావటానికికూడా నాకు తీరుబడిలేదే! ఆలిండియా ఉమన్స్ వెల్‌ఫేర్ కమిటీ మెంబర్స్‌తో కాన్ఫరెన్స్ వుంది."



"షటప్! దూ వాటైసే! రేపు బయలుదేరి రా! నేను ఎయిర్‌ఫోర్ట్‌లో మీటవుతాను. డోంటాక్ అనదర్ వర్డ్!" కొట్టినట్లుగా అన్న అతను అధికారికంగా ఆజ్ఞాపించి, ఫోన్ పెట్టేశాడు.

అవతల లైన్ దగ్గర సుజీ నిటారుగా అయింది! ఆవిడ ముఖం జేవు రించింది. కళ్ళు ఎర్రబడినాయి. వెంటనే వంటమనిషిని పిలిచి రేపు ఉదయం తను హైదరాబాద్ వెళుతున్నానని చెప్పింది.

ముందు కూతురిమాట ఎలావున్నా అతనిచేత, వెంటనే ఆ వాగుడికి క్షమాపణ చెప్పించాలని బయలుదేరిందావిడ.

సుజీ హైదరాబాద్ చేరుకున్న గంటన్నరకి, భార్యా భర్తలిద్దరూ హోటల్ రూమ్‌లో, నిన్న మధ్యాహ్నం ఫోన్ కాల్ గురించి పోట్లాడుకుంటుండగా, భవానీ ప్రసాద్‌కి బాగా తెలిసిన ఒక పోలీసు అధికారినుంచి, "నిన్న సాయంత్రం చార్‌మినార్ మీదనుంచి దూకి చనిపోయిన అమ్మాయిశవం ప్రీతిగా గుర్తించ బడిందనే" వార్త తెలిసింది.

"మైగాడ్!" భవానీప్రసాద్‌కి ఆ క్షణంలో పిచ్చెక్కినంత పనైంది.

"నో! నో!" సుజీ అరిచింది.

భవానీప్రసాద్ – సుజీ యిద్దరూ హాస్పిటల్‌కి వచ్చారు.

'నాకు బ్రతుకుమీద విరక్తి పుట్టింది. ఆత్మహత్య చేసుకుంటున్నాను. ఇందులో ఎవరికీ ఎలాంటి సంబంధం లేదు' అని వ్రాసిన చీటీ చీరెకు పిన్‌చేసి వుందని పోలీసు అధికారులు చెప్పారు.

"ఎందుకే? ఎందుకిలా చేశావు? నీకంత ఖర్మ ఏం వచ్చిందే!" సుజీ భోరుమంది.

పోస్ట్‌మార్టమ్‌లో, ప్రీతి గర్భవతి అని తెలియచేయగానే, భార్యాభర్తలిద్దరూ దిమ్మెరపోయారు!

రెండు రోజులు గడిచినాయి.

భవానీప్రసాద్ బాగా సుస్తీపడటంతో, తప్పనిసరిగా యింకోవారం ఆగా
వచ్చింది.

అతన్ని చూడటానికి స్నేహితులు, తెలిసినవాళ్లు, ఎంతోమంది వ
వెళుతున్నారు. వచ్చినవాళ్ళ దగ్గర సుజీ చెప్పుకుని ఏడుస్తోంది. "దానికి నే
తక్కువ చేశాను? అపురూపంగా పెంచాను. కోరినదల్లా యిచ్చాను! ఒక్కగానొక్క
దగ్గర లేకుండా ఎలా అనే మమకారంకూడా వుంచుకోకుండా, 'అమ్మా, గి
హైదరాబాదులో వుంది. నేనుకూడా అక్కడే చదువుకుంటాను' అంటే పంపించా
అందరి తల్లుల్లా మూర్ఖంగా కట్టడి చేయకుండా, కోరిన స్వేచ్ఛయిచ్చాను."

భవానీప్రసాద్ మంచంమీద పడుకున్నవాడల్లా లేవబోయాడు. "యూ! డెవి
నువ్వసలు మనిషివేనా? మట్టివి. ఒట్టి యంత్రానివి, కన్నబిడ్డకి వచ్చిన క
ఏమిటో కనుక్కోలేకపోయావు. మళ్ళీ పూరివాళ్ళని ఉద్ధరించే పె...ద్ద సో
వర్కర్‌వి!"

ఈ ఎత్తిపొడుపు వినగానే, సుజీ ఏడుపుమాట మరిచిపోయి గయ్యిన లేచి

"మాటలు తిన్నగా రానీ, నేను యంత్రాన్నా! ఒంటిమీద తెలివివుం
మాట్లాడుతున్నావా? సరే! నేను యంత్రాన్నే! కానీ నువ్వు చేసిన నిర్వాకం యేమి
నువ్వెందుకు కనుక్కోలేదు దానికి వచ్చిన కష్టం ఏమిటో? నువ్వు పడేపాటేమి
ఏం? పిల్లలంటే ఒక్క తల్లికేనా బాధ్యత? తండ్రికి లేదా?"

ఇద్దరిమధ్యా మాటలు ముదరబోతుంటే అక్కడున్న వాళ్ళు ఎలాగో
సర్దివేశారు.

"షి యీజ్ నాటె ఉమన్! షి యీజ్ ఎ డెవిల్!" ఆయాసపడుతూ అన్నాడత

"ఈయన యిట్లా నోరు పారేసుకోవడం నేనెన్నడూ ఎరగను. మ
చలించలేదుకదా!" సుజీ పక్కనున్న స్నేహితురాలితో రహస్యంగా, భయంగా అం



"మీరు విశ్రాంతి తీసుకోండి!" భార్యాభర్తలిద్దరికీ చెప్పి వచ్చినవాళ్ళు వెళ్ళిపోయారు.

కమల భర్తతో వచ్చింది. భవానీప్రసాద్ సుస్తీ తగ్గేవరకూ తమ యింట్లో వుండమని బలవంతం చేసింది. కానీ సుజీ ఒప్పుకోలేదు.

"తగ్గటానికి ఎన్ని రోజులు పడుతుందో ఏమిటో! మా కోసం అనేకమంది వస్తూ పోతూ వుంటారు. భోజనం, స్నానం విషయంలో మాకు కొన్ని నియమాలున్నాయి." అంటూ మర్యాదగానే తిరస్కరించింది.

భార్య నిశ్చయాన్ని కాదని ప్రవర్తించడం అతనికి ఎప్పుడూ అలవాటు లేదు.

సాయంత్రం కాబోతోంది!

భవానీప్రసాద్ నవనాడులూ కృంగిపోయినట్లుగా మంచంమీద పడుకుని వున్నాడు. సుజీ స్నానం చేస్తోంది.

ఇంతలో ఫోన్ మోగింది.

అతనే ఓపిక చేసుకుని లేచి తీశాడు.

"హలో!"

"హలో. భవానీప్రసాద్‌గారు కావాలండి."

"నేనే - మీరెవరు?"

"నేను - కుసుమని."

అతనికి వెంటనే ఆ వ్యక్తి ఎవరో గుర్తుకురాలేదు.

"నేను అంకుల్, ప్రీతి స్నేహితురాలిని. మెడ్రాస్‌లో నేను, ప్రీతి 8వ తరగతివరకూ చదివాం, నన్ను పిలకజెడ పిల్లా అనేవారు మీరు."

"ఆ!ఆ! గుర్తుకు వచ్చింది. ఏమిటమ్మా?" అతనిలోకి ప్రాణంలాంటిది వచ్చింది.

"అంకుల్, ప్రీతి చనిపోయేముందు నాకు ఉత్తరం వ్రాసింది. అది అందేసరి నేను ఊళ్ళోలేను. ఈ రోజే వచ్చాను. ఈ పూటే అది చూశాను. మీరు యిఽ వూళ్లోనే వున్నారని నాన్నగారు చెప్పారు. ప్రీతి యింత ఘోరం తలపెడుతుంది అనుకోలేదు. నేను వూళ్ళోలేను. ఉంటే ఎప్పటికీ యిలా జరిగేది కాదు."

కుసుమ మాటల్ని దుఃఖం మింగేసింది.

అతను మౌనంగా వింటున్నాడు! ప్రీతి చనిపోయే ముందు ఉత్తరం వ్రాసింద అతని నుదుటిమీద చిరుచెమటలు అలుముకున్నాయి. ఏముంది అందులో అడగటానికి అతనికి ధైర్యం చాలటంలేదు.

"అంకుల్!" కుసుమ ఏడుపు నిగ్రహించుకుంటూ అంది.

"చెప్పమ్మా!"

"ప్రీతి చనిపోవటానికి రెండు రోజులు ముందు అర్ధరాత్రి వేళ వంటరిగ హఠాత్తుగా, టాక్సీలో మా యింటికి వచ్చింది నేను ఎంత అడిగినా కారణ చెప్పలేదు. మనిషి చాలా బెదిరిపోయినట్టుగా వుంది."

"కారణం ఏమిటో చెప్పిందా!"

"అప్పుడెంత అడిగినా చెప్పలేదు."

"ఉత్తరంలో వ్రాసిందా?"

"వ్రాసింది."

అతను అఘాతంలోకి కృంగిపోతున్నట్టుగా నిలబడ్డాడు "అంకుల్! మీరు ఇక్కడికి వస్తారా ఆ వుత్తరం చూపిస్తాను లేకపోతే నేనే అక్కడికి రానా?"

"వద్దు, వద్దు, నేనే వస్తాను. అడ్రస్ చెప్పు." గబగబా అన్నాడతను. ఆ అమ్మాయి రామచంద్రాపురంలో ఓ క్వార్టర్ నెంబరు చెప్పింది. ఎట్లా రావాలో వివరాలుకూడా చెప్పింది.



"యిప్పుడే - కారు ఎంత త్వరగా తీసుకురాగలిగితే అంత త్వరగా వస్తాను. చూడు. ఒకవేళ ఏ కారణం చేతయినా నేను రావటం ఆలస్యం అయితే నువ్వు మళ్ళీ యిక్కడికి ఫోన్ చేయవద్దు. నేను చూసేవరకూ ఆ ఉత్తరం ఎవరికి చూపించవద్దు.

"అలాగే."

అతను పళ్ళ బిగువున లేచి బట్టలు మార్చుకున్నాడు. సుజీ, ఒక స్నేహితుడు ఫోన్ చేస్తే వెళుతున్నాను. యిప్పుడే వస్తాను. ఖంగారుపడకు" అని గబగబా రాసిన చీటీ డ్రస్సింగ్ టేబిల్ మీదపెట్టి తలుపు తెరుచుకుని యివతలకి వచ్చాడు.

దాదాపు గంటతర్వాత, భవానీప్రసాద్ కూర్చున్న టాక్సీ కుసుమ చెప్పిన దారివెంబడి, ఆ క్వార్టర్ నెంబరు వెతుక్కుంటూ వచ్చి ఆ యింటిముందు ఆగింది.

కారు ఆగిన శబ్దం అవగానే, కుసుమ వాకిట్లోకి తొంగిచూసింది. దాదాపు ప్రీతి వయసేవుంది. కుసుమని చూడగానే గుండెలు పిండినట్టయింది. కారు దిగి నడిచి వస్తూంటే, అతని అడుగులు తడబడి, శరీరం తూలడం చూసి చప్పున పరుగెత్తుకువచ్చి చెయ్యి అందించింది. అతను భయంగా, పిరికివాడిలా, ఆ అమ్మాయి ముఖంలోకి చూశాడు! లేదు! ఆ అమ్మాయి ముఖంలో అసహ్యంలాంటిది లేదు. అతని గుండెలమీదనుంచి తాత్కాలికంగా కాస్త భారం దిగినట్టయింది.

లోపలికి రాగానే, అతన్ని వాలుకుర్చీలో కూర్చోమని ఫాన్ వేసింది. పక్కగదిలోకి వెళ్ళి ఉత్తరం పట్టుకు వచ్చింది. అది అతనికి అందివ్వబోతూ, ఆగింది. కళ్ళలో గిర్రున నీళ్ళుతిరిగాయి.

"అంకుల్! మీరు నాకో వాగ్దానం చెయ్యాలి.""

"ఏమిటది?"

"ఈ ఉత్తరం చూసి ప్రీతిమీద ఆగ్రహపడనని మాట యివ్వండి."

"లేదమ్మా. అందులో ఏం వ్రాసి ఉన్నా అగ్రహపడే అర్హత నాకులేదు."

అతని కంఠం వణికింది. కుసుమ ఉత్తరం అతని చేతికి యిచ్చి అక్కడ నిలబడలేనట్టుగా వంటయింట్లోకి వెళ్ళిపోయింది.

భవానీప్రసాద్ ఒక్క నిముషం ఆ ఉత్తరంలో ఏమున్నా చదివి భరించే శక్తి తనకివ్వమని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టుగా కళ్ళు మూసుకున్నాడు. తర్వాత హృదయం కంపిస్తుండగా, ఉత్తరం తెరిచి చదవసాగాడు.

కుసుమా!

నీకు చెప్పకుండా, నువ్వు వూరినుంచి వచ్చేవరకూ వుండకుండా వెళ్ళిపోయానని కోపంగా వుందికదూ! నేను ఏమయ్యానో తెలిసిన తర్వాత నీ కోపం నిలవదని నాకు తెలుసు! ఆ రోజు అర్ధరాత్రి దేన్ని గురించి భయపడి పారిపోయివచ్చానో ఎంత ప్రయత్నించినా నీకు తెలియచేయలేకపోయాను. నేనే కాదు. ఏ ఆడపిల్లా అలాంటి సిగ్గుమాలిన విషయం నోరు తెరిచి చెప్పలేదేమో కుసుమా! సిగ్గుతో చచ్చిపోయాను!" అంటారే, సరిగ్గా అదే నాకు ఎదురైంది అంతకంటే నీకు యింకేం చెప్పలేను. జీవితం అంతం చేసుకోబోతున్న ఈ ఆఖరిక్షణంలో నాకు మా అమ్మా నాన్నల మీద అంతులేని కోపం వస్తోంది. వాళ్ళు నాకు సరైన శిక్షణ యివ్వలేదు. వాళ్ళ గారాబంతో, ఈ లోకం ఒక రోజా పువ్వుల తోట అనే భ్రమ నాలో కల్పించారు. ఇందులో మోసం, దుర్మార్గం అనే వాడియైన ముళ్ళు వుంటాయని, జీవితాలు వాటికి పట్టుకు చిరిగిపోకుండా ప్రతి వ్యక్తి జాగ్రత్తగా మెలకువగా ప్రవర్తించాలని నేర్పలేదు. చూచాయగానైనా తెలియచేయలేదు. అమ్మ నాకు ఖరీదైన బట్టలు, విలువైన నగలూ కొనియిచ్చి నా యిష్టం వచ్చిన స్నేహితులతో తిరిగే స్వేచ్ఛ యివ్వటంతో తన బాధ్యత తీరిపోయింది అనుకుంది.

నాన్న సరేసరి! ఆయనకి ఆ బిజినెస్ గొడవతో క్షణం తీరదు! డబ్బు సంపాదన మినహా యింకో విషయమే ఆయనకి తెలియదు. నేను వుండే హాస్టల్‌కి మా యింటికి పెద్దగా తేడా ఏమీ కన్పించేది కాదు నాకు.

కుసుమా! బిడ్డ చిన్నప్పుడు నిప్పుదగ్గరకి వెళ్ళబోతుంటే, అమ్మో! కాలుతుంది. అని వెనక్కు లాగుతుంది అమ్మ. స్వీట్లు యిష్టం అని ఎక్కువగా తింటుంటే, వద్దమ్మా! జబ్బు చేస్తుంది. అంటూ వారిస్తుంది. అట్లాగే పిల్లలు పెద్దయిన తర్వాత కూడా ముఖ్యంగా, తొలి యవ్వనంలో అడుగుపెట్టి, ఈ ప్రపంచం అంతా అందమైన రంగుల రమణీయ దృశ్యంగా భావించి భ్రమపడుతున్నపుడు వాళ్ళకి అండగా వుండాలి. అడుగు ప్రక్కకు వేస్తున్నారా అని జాగ్రత్తగా గమనించాలి అంత తీరుబడి వాళ్ళకి లేకపోతే ఒక ఆప్తమిత్రురాలిలా అన్నీ చెప్పెయ్యాలి! ఆడపిల్లలు యిదివరకు రోజుల్లోలాగ నాలుగుగోడల మధ్య అమ్మా, నాన్నల, అన్నదమ్ముల కంటి చూపులమధ్య వుండటం లేదు. ఈ కొత్తగా చదువులు కావాలనే ఆరాటం, ఈ బైట ప్రపంచంలో యీ ఫ్యాషన్లు, వ్యక్తిత్వంలో స్వేచ్ఛ కావాలనుకోవడం, ఆడామగా కలిసి తిరగడం, ఈ పుస్తకాలు, సినిమాలు, వాళ్ళని ఎంత తికమకపెడతాయో యీ పెద్దవాళ్ళకి అర్థంకాదు! సృష్టిలో ఇంత సహజమైన విషయాలు పిల్లలకి చెప్పటానికి ఎందుకు బిడియపడతారో అర్థంకాదు. ఏదయినా జరిగితే, మా పరువు పోయిందని, మా గౌరవం మంటకలిసిందని ఏడవటం ఒక్కటే తెలుసు.

నా విషయం చూడు. నాకు అమ్మా నాన్న గారాబం మాత్రమే తెలుసు. కానీ వాళ్ళదగ్గర మనసు విప్పి నా భయాందోళనలు చెప్పే చనువు చిన్నప్పటినుంచీ లేదు. అమ్మ ఎప్పుడూ స్వేచ్ఛ స్వేచ్ఛ అంటుంది. ఇప్పుడనిపిస్తోంది నాకు. ఆవిడకసలు స్వేచ్ఛ అంటే అర్థం తెలుసా అని? మగాడికి వుండే మొరటుతనం స్త్రీకి ఎలా వస్తుందో నాకు తెలియదు.

కుసుమా! నేను మెడ్రాస్‌లో ఇంటర్ చదువుతుండగా గిరిజ అనే అమ్మాయితో స్నేహం అయింది. గిరిజ కుటుంబంలో గొడవలు కారణంగా, ఇంటర్ మెడ్రాస్‌లో మేనమామ యింట్లో వుండి చదివింది. చాలా సోషల్‌గా వుంటుంది. అందరినీ యిట్టే స్నేహం చేసుకుంటుంది. పరీక్ష తప్పటంతో చదువు మానేసింది. మేమిద్దరం స్నేహితులు అయ్యాం. గిరిజ ప్రోద్బలంమీద, నేను అమ్మదగ్గర హఠంచేసి, ఈ వూళ్ళోవచ్చి బి.ఏ.లో చేరాను. ఆ అమ్మాయితో స్నేహం అదొక విషవలయం అని నాకు తెలియలేదు. గిరిజకు తండ్రిలేదు. వాళ్ళమ్మ ఉద్యోగరీత్యా ఎక్కువ టూర్స్ వెళుతూవుంటుంది. మొదట హాస్టల్ భోజనంతో విసుగెత్తిన నేను గిరిజ

బలవంతమీద అప్పుడప్పుడూ శెలవులు వచ్చినప్పుడు వాళ్ళయింట్లో భోజ
చేయటానికి వెళ్ళేదాన్ని. గిరిజకి ఒక అన్నయ్య వున్నాడు. తల్లి వూళ్ళో లేకపో
యింట్లో పెత్తనం అంతా గిరిజది - వాళ్ళ అన్నయ్యది! యిద్దరికి ఫ్రెండ్స్
తక్కువలేదు. ఎప్పుడూ ఏదో ఒక పార్టీ పేరుతో పదిమందిని పోగుచేస్తూ వుండేవా
మానసికంగా వంటరితనంతో బాధపడుతున్న నాకు అట్లా పదిమంది
గడుపుతుంటే హాయిగా వుండేది.

శెలవులకి అమ్మదగ్గరికి వెళితే, ఆ యింట్లో నిశ్శబ్దం, క్రమశిక్షణ చ
ఎప్పుడెప్పుడు హైదరాబాద్ వెళ్ళిపోతానా అని విలవిలలాడేదాన్ని. అమ్మ ఎప్పుడ
ఆఫీసు గొడవలతో బిజీగా వుంటుంది. నాతో కబుర్లు చెబుతూ కూర్చునే తీరుబ
ఆవిడకి ఎప్పుడూ వుండదు.

గిరిజ అమ్మకూడా అంతే. అందువల్లనేమో, గిరిజా, నేనూ స్నేహితుల
అయ్యాం. మేం కూర్చున్నప్పుడల్లా మా అమ్మలగురించే కసిగా చెప్పుకునేవాళ్ళ
రాను, రాను నాకు గిరిజ యింట్లో చనువు ఎక్కువైంది. శని ఆదివారాలే గాకుం
అప్పుడప్పుడూ కాలేజి ఎగ్గొట్టి కూడా వచ్చి గిరిజ దగ్గరవుండేదాన్ని.

వాళ్ళమ్మ వూరులో లేనప్పుడు, గిరిజ నన్ను వాళ్ళ ఇంట్లోనే పడుకోమ
బలవంతం చేసేది! తీరా నేను వున్న తర్వాత, తను ఏ బాయ్ ఫ్రెండ్‌తోనో సెక
షో సినిమాకి వెళ్ళిపోయేది. వాళ్ళన్నయ్య గిరిజని ఏమీ అనకపోవటం చ
నాకు ఆశ్చర్యం వేసేది. తర్వాత తర్వాత తెలుసుకున్నాను వాళ్ళిద్దరూ తోడుదొంగ
అని. తల్లికి తెలియకుండా వుండేందుకు ఒకరి రహస్యం ఒకరు కాపాడుకునేవా

గిరిజ అన్నయ్య అంటే నాకు మొహమాటం పోయి చనువు ఏర్పడింది
వాళ్ళ యింట్లోనే నేను మొదటిసారిగా డ్రింక్ రుచిచూశాను. ఒక రోజున నా
తలనొప్పిగా వుందంటే అతను ఒక టాబ్లెట్ యిచ్చాడు. అది వేసుకున్న తర్వా
నేను పొందిన అనుభూతి అనూహ్యం. గాలిలో తేలిపోతున్నట్టుగా, శరీరం అం
మత్తు మత్తుగా అనిపించింది. ఆ మత్తులో గిరిజ అన్నయ్య చనువు ప్రదర్శిస్తుం
గట్టిగా తిరస్కరించలేకపోయాను.



నాకు ఆ మత్తు అంటే యిష్టం ఏర్పడింది. ఆ అనుభవం పదేపదే కావాలని కోరుకున్నాను.

నాకు నెల తప్పింది. ఈ సంగతి తెలుసుకోగానే హడలిపోయాను. నాకు భయం వేసింది. అమ్మా, నాన్నలకి ఏం జవాబు చెప్పను? అనిపించింది. శెలవులు దగ్గరకు వచ్చేస్తున్నాయి. శెలవులు వస్తే అమ్మ నన్ను ఒక్క క్షణం కూడా యిక్కడ వుండనివ్వదు. గిరిజతో చెప్పాను. గిరిజ ఏం భయంలేదని అంతా తను చక్కదిద్దుతానని ధైర్యం చెప్పింది. ఏదో మందుతెచ్చి మింగించింది. కానీ లాభం లేకపోయింది. లేడీడాక్టర్ దగ్గరకు తీసుకువెళ్ళింది. ఆవిడ నన్ను పరీక్షచేసి యీ ఆపదనుండి తప్పిస్తానంది. 600 రూ. ఫీజు అడుగుతోందని గిరిజ నాకు చెప్పింది. నాకు కళ్ళు తిరిగినంత పనైంది.

ఆరువందలు! ఎక్కడినుండి తీసుకురాను? అప్పటికే గిరిజ పుణ్యమా అని స్నేహితులు, పార్టీలు, పిక్నిక్‌లు అంటూ నా ఖర్చులు బాగా పెరిగిపోయినాయి. అమ్మకి ఎక్కువ డబ్బులు పంపడంకోసం ఏవేవో సాకులు రాసే దాన్ని. చేతివాచీ అమ్మేసి పోయిందని, కాలేజీలో చందాలు అడుగుతున్నారని, స్నేహితురాలు ఆపదలోవుంది సాయం చేయాలని ఇలా దొరికిన సాకులన్నీ అమ్మకి డబ్బుకోసం వ్రాస్తుంటే మొదట మొదట వెంటనే పంపినా, తర్వాత - తర్వాత సవాలక్ష ఆరాలు అడగటం ప్రారంభించింది. చివరకు కాలేజి ఫీజు, హాస్టల్ ఫీజు మినహా ఎక్కువ పంపడం బాగా తగ్గించేసింది. ఈ పరిస్థితిలో 600 రూ. కావాలని ఏసాకు చూపించినా అమ్మ పంపదని, నమ్మదని నాకు తెలుసు.

మెళ్లో గొలుసు, ఉంగరం తాకట్టుపెడితే గిరిజ ద్వారా, మార్వాడి 300 రూ. ఇచ్చాడు. స్నేహితులకి యింతవరకూ అప్పు యివ్వడమే తప్ప తీసుకోవటం తెలియదు. అక్కడికి సిగ్గువిడిచి అడిగాను. అందరిదగ్గరా పోగుచేసింది. నిండా వందరూపాయలు కూడా కాలేదు. యింకో రెండువందలు కావాలి!

రోజులు జరుగుతుంటే, నాకు భయంతో రాత్రిళ్ళు నిద్రపట్టడం మానేసింది. నేను ఖంగారుపడటం చూసి, గిరిజ ఒకనాడు, నేను తిట్టనంటే ఒక ఉపాయం

చెబుతానంది. నేను చెప్పమన్నాను తనకు తెలిసిన ఒక అతను వున్నాడట! అతని ఆడపిల్లలను రహస్యంగా, హోటల్స్‌కు సప్లయి చేయడం వృత్తిట! "ఒక్కరాత్రి 100 రూ. యిస్తారు. ఈ బాధంతా పడేదానికంటే-" గిరిజ మాట పూర్తికానేలేదు నేను లేచి గిరిజమీద కలబడ్డాను. "నేనెవరను కుంటున్నావ్?" అంటూ అరిచాను గిరిజ నా చేతులు వదిలించుకుని నా వైపు నిరసనగా చూసింది. "సరే! నీ యిష్ట నీ దోవ నువ్వు చూసుకో!" అంది.

చాలా కోపంతో, అవమానంతో వుడికిపోతూ హాస్టల్‌కి తిరిగివచ్చాను. నా చెప్పలేనంత ఏడుపు ముంచుకు వచ్చింది. గిరిజ అసలు స్వరూపం నా కర్థమైంది నా చీరెలు తన చీరెలుగా కట్టుకునేది. నా డబ్బు తన స్వంత డబ్బులా ఖర చేసేది. నా అమాయకత్వం ఆధారం చేసుకుని నన్నొక బొమ్మలాచేసి ఆడించింది నాకు ఆపదవస్తే నీ దోవ నువ్వు చూసుకో అని వదిలేసింది. నా కిప్పుడు అర్థమైంది గిరిజ కుటుంబానికి వాళ్ళమ్మ తెచ్చే జీతం బొటాబొటీగా సరిపోయేదయినా వాళ్ళింట్లో అంత ఖరీదయిన సామాను ఎలా వుందో, గిరిజ ధనికురాలిలా ఎల ప్రవర్తించగలుగుతుందో యిప్పుడు తెలిసింది. నాలాంటి వాళ్ళని ఆత్మీయత పేరుతో దగ్గరికితీసి స్నేహం అనే వుచ్చు బిగించి, బొమ్మల్లా ఆడిస్తారు. నాకు తెలిసీ తెలియకో ఈ విషవలయంలో చిక్కుకున్నాను. ఎలాగైనా దీనిలోనుంచి బైటపడాలి జన్మలో ఆ గిరిజ పాడుముఖం యింక చూడను. అమ్మా-నాన్నల పరువుకోసం అయినా, నేను ఈ విషయంలో గుంభనగా బైటపడాలి అనుకున్నాను.

ఈ వేదనతో కృంగిపోతున్న నాకు చాలాసార్లు నీ దగ్గర మనసు విప్పి చెప్పేయాలని ఎంతగానో అనిపించింది. రెండుసార్లు వచ్చాను. కానీ ధైర్యం చాలలేదు. నువ్వు అమ్మావాళ్ళకి తెలియచెప్పేస్తావేమోనని భయంవేసింది. ఈ రహస్యం నాకు, గిరిజకితప్ప యింకెవ్వరికి తెలియకూడదనుకున్నాను.

సెలవులు దగ్గరికి వస్తున్నాయని, కేలెండర్ రోజూ హెచ్చరిస్తోంది. నా కేటూ పాలుపోలేదు. ఒక తప్పులోనుంచి బైటపడాలనే తాపత్రయంలో రెండో తప్పు చేయటానికి తెగించాను. మొదటి తప్పు తెలియక అమాయకంగానే చేసాను. ఈ తప్పు తెలిసే చేయాల్సి వచ్చింది.



ఆ సాయంత్రం గిరిజ యింటికి వెళ్ళాను. తొందరపడి మాటలు అన్నందుకు క్షమాపణ కోరాను. హోటల్‌కి వెళ్ళటానికి నా అంగీకారం తెలిపాను. గిరిజ కినుకగా, "ఈ పని అప్పుడే చేస్తే ఈపాటికి అంతా సవ్యంగా అయిపోయేదిగా!" అంది.

గిరిజ, నేనూ కలిసి ఆ హోటల్‌కి టీ తాగడానికి వెళ్ళాం. హోటల్ మేనేజరు మా దగ్గరకు వచ్చాడు. గిరిజని చాలా చనువుగా పలకరించాడు. గిరిజ అతనికి నన్ను పరిచయం చేసింది. మేము టీ తాగిన బిల్‌కి నేను డబ్బులు చెల్లించబోతూంటే, అతను తీసుకోలేదు. "యు ఆర్ అవర్ గెస్ట్" అన్నాడు.

టాక్సీ పిలిచి మమ్మల్ని అందులో కూర్చోపెట్టి, డ్రైవర్‌తో యింటిదగ్గర దింపి రమ్మనమని చెప్పాడు. గిరిజ నన్ను హాస్టల్ దగ్గర దింపుతూ, "అవకాశం రాగానే, తను హాస్టల్‌కి సెకండ్ షో సినిమాకి రమ్మని కోరుతూ ఫోన్ చేస్తానని అర్థం చేసుకోమని చెప్పింది. నేను సరేనన్నాను.

రెండురోజుల తర్వాత గిరిజ ఫోన్ చేసింది. నేను ఎవరికీ తెలియకుండా, నా రూమ్‌మేట్‌కి మాత్రం చెప్పి బైటకి జారుకున్నాను. వీధిచివర ఆ రోజున మమ్మల్ని దింపిన టాక్సీ ఎదురుచూస్తోంది. నేను గబగబా వచ్చి దాంట్లో ఎక్కాను.

నేను ఎక్కిన టాక్సీ హోటల్ పెరటి వైపువచ్చి ఆగింది. అక్కడ మేనేజరు ఎదురుచూస్తున్నాడు టాక్సీ ఆగగానే వచ్చి తలుపు తెరిచాడు. నావంక ఆప్తమిత్రుడిలా చూస్తూ "గుడ్ యీవినింగ్" అన్నాడు.

నా ముఖంలో ఖంగారు గమనించాడు కాబోలు "ఆయన చాలా పెద్దమనిషి. ఏం భయంలేదు" అన్నాడు. నేను గబగబా తల వూపాను.

నా శరీరం అంతా గడ్డకట్టుకుని పోతున్నట్టుగా వుంది. మేనేజర్ చెప్పిన విధంగా లిఫ్ట్‌లో పైకి వెళ్ళి, ఆ నంబరు గది తలుపుమీద వేళ్ళతో తట్టాను. తలుపులు తెరుచుకున్నాయి! నేను లోపలికి వెళ్ళాను. కానీ – అక్కడున్న వ్యక్తి ఎవరనుకున్నావు? వద్దు కుసుమా! వద్దు. ఆ వివరాలన్నీ నీకు చెప్పలేను! ఆ వ్యక్తి నన్ను చూసి నిర్ఘాంతపోయాడు! నేను కూడా కొయ్యబారిపోయాను! నేను చేసిన తప్పు నాలోనే

శిథిలం అయిపోవాలని నేనుపడిన తాపత్రయం, చేసిన ప్రయత్నం అంతా వ్య
అయిపోయినాయి. నా రహస్యం బట్టబయలు అయింది. ఆ క్షణంలోనే, నే
సిగ్గుతో చచ్చిపోయాను! నా యీ రహస్యం బైటపడి నా తల్లిదండ్రులకి తెలిసి
తర్వాత నేను బ్రతకలేను కుసుమా! నావల్ల కావటంలేదు. ఆ క్షణంలో ఎక్కడికెళ్ళా
ఏం చెయ్యాలో తోచక వెర్రిదానిలా అయిపోయిన నేను, నాకు తెలియకుండానే
దగ్గరికి పారిపోయివచ్చాను. రెండురోజులు ఆగితే విషయం ఏమిటో నేనే చెబుతా
అనే ధీమాతో వున్న నువ్వు నన్ను అట్టే బలవంతపెట్టలేదు.

నా అదృష్టంకొద్దీ, మీ వదినకి సుస్తీగా వుందని నిన్ను తీసుకువెళ్ళటాని
మీ అన్నయ్య వచ్చాడు. నువ్వు వరంగల్లు వెళ్ళావు. నీతో నోరువిప్పి చెప్పలేని
మూగ వేదనని, యీ కాగితంమీద పెడుతున్నాను. కుసుమా! నా మనసు యిప్పు
చాలా హాయిగావుంది. భయంలేదు! ఆందోళనలేదు! సిగ్గుపడాల్సిన అవసరంగా
తలవంచాల్సిన పనిగాని, సంజాయిషి చెప్పుకోవాల్సిన భయంగాని లేదు. కుసు
నా యీ చిన్న జీవితంలో కలిగిన అనుభవంగా నిన్ను హెచ్చరిస్తున్నాను. నీ
పిల్లలు పుట్టి, పెద్దయితే, వాళ్ళకి ఆత్మీయతతో నీ దగ్గర చనువు యివ్వు. వాళ్ళ
స్నేహితులతో కలవనీ! కానీ ఆ స్నేహితులు ఎలాంటి వాళ్ళో మాత్రం గమనిం
వుందు పిల్లలకి స్వేచ్ఛ యివ్వు. కాని ఆ స్వేచ్ఛ వాళ్ళ కష్ట సుఖాలు – యిష్టాయిష్టా
నిస్సంకోచంగా చెప్పేందుకువయోగపడాలే తప్ప వెర్రిమొర్రి వేషా
వేయనీయకూడదు. జీవితంలో ఫాషన్స్‌కంటే, గ్లామర్‌కంటే నిరాడంబర
నిర్మలత్వం ముఖ్యమని అర్థం చేసుకోవాలని చెప్పు. నాకు మళ్ళీ జన్మ అనే
వుంటే, నీకు కూతురుగా పుట్టాలని వుంది కుసుమా! నేను ఈ జీవితంలో చేస్తు
ఆఖరి పనేమిటో తెలుసా? నీకీ ఉత్తరం పోస్ట్ చేయటం.

నన్ను అసహ్యించుకోవనే గాఢమైన నమ్మకంతో.

ప్రీతి

కళ్ళలో నీళ్ళు గట్టిగా తుడుచుకున్నకొద్దీ, మళ్ళీ మళ్ళీ వూరడంతో అక్షరాలు అలుక్కుపోయినట్టు అవగా, అతి కష్టంమీద భవానీప్రసాద్ ఉత్తరం చదవటం పూర్తి చేశాడు.

కుసుమ కాఫీ తెచ్చియిచ్చింది. బాగా ఏడ్చినట్టుగా కళ్ళు ఎర్రబడి వున్నాయి.

జీరపోయిన గొంతుతో అంది, "ఆ రాత్రి ప్రీతి వెళ్ళిన, ఆ వ్యక్తి ఎవరో మీకు బాగా తెలిసినవాడై వుండాలి! అతను మీకు చెబుతాడని, ఈ రహస్యం దాగదని భయపడి వుంటుంది. అందుకే ప్రీతి సిగ్గుతో మీ ముందుకు రాలేకపోయి వుంటుంది అంకుల్! ప్రీతిని మీరు అసహ్యించుకోవటంలేదుగా!"

"లేదమ్మా! లేదు లేదు. చెప్పానుగా, ఆ అర్హత నాకులేదు. ప్రీతిని కన్నామేగాని, సుజీ, నేనూ తల్లిదండ్రులుగా మా బాధ్యత నెరవేర్చలేదు. అందుకు నేను నిజంగా సిగ్గుపడుతున్నాను." కుసుమ తృప్తికోసం ఎలాగో రెండు గుక్కలు తాగి, అతను లేచాడు. కుసుమ అతన్ని టాక్సీ వరకూ వచ్చి సాగనంపింది.

భవానీప్రసాద్ నిస్త్రాణంగా, టాక్సీ వెనక్కువాలి కూర్చున్నాడు. టాక్సీ కదిలింది. అతని కళ్ళలో నీళ్ళు నిండుకోసాగినాయి. "ప్రీతి! ప్రీతి! సిగ్గుపడాల్సింది నేనమ్మా! డబ్బే జీవితం అనుకున్నాను. డబ్బు మినహా ప్రపంచంలో మనిషికి యింకేమీ అవసరం లేదనుకున్నాను. అందుకే నాకు మంచిపాఠం నేర్పావు. నేను పిరికివాడిని! నీమాత్రం ధైర్యం కూడా నాకు లేదు." రెండు చేతుల్లో ముఖం దాచుకుని హిస్టీరియా వచ్చినట్టు వెక్కి వెక్కి ఏడవసాగాడు.

టాక్సీ డ్రైవర్‌కి భయంవేసింది! ఎంత త్వరగా ఈయన్ని హోటల్ దగ్గర దించితే అంతమంచిది అనుకున్నాడు.

టాక్సీ వేగం రెట్టింపు అవగా, రయ్‌న హైదరాబాదు వైపుకు దూసుకుపోసాగింది.

✦ ✦ ✦

# అసమర్థు

గోపాలం బస్సుదిగాడు.

మెయిన్ రోడ్డుమీద నాలుగు ఫర్లాంగులు నడిచి ఓ సందులోకి తిరిగా

ఆ సందులో అడుగుపెట్టగానే దూరంగా కన్పిస్తున్న కొబ్బరి చెట్లున్న
యిల్లు చూడగానే అతని గుండెలు వుండ చుట్టుకున్నట్టు అయినాయి.

దీపావళి పండుగకోసం, కొత్తఅల్లుడి రాకకోసం వేచిచూస్తూ, తె
సున్నంతో, రంగులతో ముస్తాబైన ఆ యిల్లు తనకోసం ఎదురుచూడటం లే
అతనికి తెలుసు.

ఈ ప్రపంచంలో అన్నింటికంటే అతను ద్వేషించేది ఆ యిల్లు ఒక్కటే!
ఆ యింట్లోకే అడుగుపెట్టక తప్పడం లేదు.

ఆ సందు మొగదలకి తిరగగానే గోపాలం అంతరాత్మని పీక పిసికి న
చేయసాగాడు.

ఈ ప్రపంచంలో తాత ముత్తాతలు సంపాయించి పడేసిన సంపద
లేకుండా పుట్టడం మహాపాపం!

దానికితోడు, ఎలాగైనా సరే, ఉచితానుచితాలు విస్మరించి, నీతి నిజా
మంటగలిపి అయినాసరే ఏదో రకంగా డబ్బు సంపాయించగలిగే తెలివితే
లేకపోవటం యింకా శాపం!



గోపాలానికి యీ ప్రపంచంలో చాలామందిమీద కోపం వుంది!

అందులో మొట్టమొదటివాడు వేమన!

అతను వ్రాసిన నీతిసూత్రాల నిజాలు చూడాలంటే చచ్చేటంత భయం, మధ్యతరగతి కుటుంబాలకి, గొర్రెతోక జీవితాలకి గోపాలం బ్రతుకు చక్కటి ఉదాహరణ! అతనికి వుద్యోగంలేదు. భార్య, యిద్దరు పిల్లలు వున్నారు. చదువు అనేది వుంది. అది పుస్తకాలు చదువుకోటానికి, అప్పుడప్పుడు లోకాన్ని విమర్శించటానికి తప్ప ఇంకెందుకూ పనికిరాదు. అతనిలో అభిమానం, రోషం చాలా వున్నాయి. అవి అప్పుడప్పుడు అతన్ని యిబ్బందుల్లో యిరికించటానికి మినహా యింకెందుకూ పనికి రావు. తనకి అవి ఏమాత్రం పనికిరావు అని తెలిసికూడా గోపాలం వాటిని వదులుకోలేదు.

కొబ్బరిచెట్లతో అందంగా వున్న డాబాయిల్లు దగ్గర పడుతున్నకొద్దీ గోపాలం గుండెలు రెపరెపలాడసాగాయి.

ఒకసారి మాసిన తన బట్టలవైపు, చేతిలోవున్న చిరుగుపట్టిన చారల సంచీవైపు చూసుకున్నాడు.

తాను ఆ యింట్లో అడుగు పెడితే కలిమి నాట్యం చేస్తున్న చోట, లేమి వెళ్ళి బిక్క ముఖం వేసుకుని నిలబడినట్టుగా వుంటుంది.

గోపాలంలాంటి మనుషులు పిలవకుండా ఎవరింటికి వెళ్ళరు!

అందులో అత్తవారింటికి పండగపూట అయితే అసలే వెళ్ళరు!

కానీ తప్పదు! గోపాలం గుండెలని చీల్చుకుంటూ నిట్టూర్పు వచ్చింది.

తనలాంటి దౌర్భాగ్యుల ఎన్నివేలమంది నిట్టూర్పులు యీ గాలిలో మిళితమై వున్నాయో!

ఆరునెలల క్రితం మామగారితో ఘర్షణపడి, ఆవేశంగా ఎర్రబడిన ముఖంతో యీ యింట్లోంచి గాలి దుమారంలా బైటకు వెళ్ళిపోయాడతను.

ఆ రోజున వెళ్ళినవాడు, వెళ్ళినట్టే యిట్లా మళ్ళీ తిరిగి రావాల్సివస్తుంద జోస్యం తెలియలేదు. తెలిసినట్టయితే అంత దూకుడుగా వెళ్ళేవాడుకాదు. ఒక వెళ్ళినా అమాయకురాలయిన శాంతకి అలాంటి వెధవ వాగ్దానాలు చేసేవా కాదు.

ఆ రోజు కళ్ళనీళ్ళతో, భయంతో రెపరెపలాడుతున్న చూపులతో తన దగ్గర వచ్చిన శాంతతో వుద్యోగం సంపాదించుకొని నెలరోజుల్లో తిరిగి వస్తానని, ఆ యింటి నుంచి శాశ్వతంగా తీసుకెళ్ళిపోతానని ఆవేశంతో ఏదో ఏదో అనేశా

నెల రెండు నెలలుగా మారింది. మూడు నెలలు అయినాయి! ఆర్నె గిర్రున తిరిగి వచ్చాయి. ఉద్యోగం అనేది గోపాలానికి ఎండమావిలా మిగిలిపోయింది.

వుద్యోగం లేకపోతే పోయింది. ఒక్కసారి వచ్చి కళ్ళకి కనిపించ ప్రాధేయపడుతూ శాంత ఉత్తరాలు వ్రాసింది. గోపాలం ఆ వుత్తరాల్లో బాధ అ చేసుకున్నా లక్ష్యపెట్టలేదు. ఉద్యోగం లేకుండా యింటికి వెళితే యింకా అల అయిపోతానేమోనని భయంతో దూరంగానే వుండిపోయాడు.

శాంత వుత్తరాలు వ్రాయడం మానేసింది.

తనలోవున్న అభిమానాన్ని, రోషాన్ని చంపటానికి, శాంతకో మన్నించటానికి యింకో రెండునెలలు పట్టింది. తన పిల్లలకోసం భార్యకో అతను తప్పనిసరిగా మళ్ళీ యీ ఇంటికి రావాల్సివచ్చింది. కాళ్ళు అయిష్టం ఆ యింటిని సమీపిస్తున్నకొద్దీ గోపాలం గుండెలు మోయలేని భారం మోస్తున్న అయినాయి. మాసిన బట్టలతో, చేతిసంచితో, సగం చచ్చి ఆ యింటి ఆవరణ అడుగుపెట్టాడు గోపాలం.

వాకిట్లో ముందుగా బావమరిది ఎదురయ్యాడు. వాడికి పట్టుమని ఏళ్ళయినా లేవు. అయినా అప్పటికే అన్ని సంగతులూ తెలుసు. గోపాలం యి వున్నపుడు వాడికి లెక్కలు చెబుతూ వుండేవాడు.



"అరె! పెద్దబావ వచ్చాడు! అమ్మా బావవచ్చాడే! అక్కా బావవచ్చాడు! రాధా! మీ నాన్న వచ్చాడు!"

యింట్లోకి తూనీగలా పరుగెత్తిన వాడికంఠం కంచుగంటల మోగటం గోపాలానికి వినిపిస్తూనే వుంది.

శాంత లోపల మినపప్పు రుబ్బుతున్నట్లుంది!

ఆ చేత్తోటే బయటకి పరుగెత్తుకు వచ్చింది!

గోపాలం ఇంతసేపటినుంచి పడుతున్న బాధ, అవమానం అన్నీ గుండెలమీదనుంచి దిగిపోయినాయి.

శాంత కళ్ళల్లో పట్టరాని ఆనందం చూడగానే అతనికి చాలా హాయిగా, అమృతం తిన్నంత మధురంగా అనిపించింది. ఆ ఒక్క క్షణంలో తన బాధలు, తన సర్వస్వం మరచిపోయాడు.

గోపాలం, శాంత ఇరువురూ చూపులతోనే ఒకరిని ఒకరు హత్తుకు పోయారు.

"లోపలకు రండి." కిందకి మెట్లు దిగివస్తూ అంది శాంత.

గోపాలం అపరాధిలా చూశాడు!

శాంతకళ్ళు రెపరెపలాడినాయి. వాటిల్లో క్షమాపణ యిట్టే చదివేయ గలిగాడు అతను.

"రండి, లోపలకి" అంది బ్రతిమాలాడుతున్నట్లుగా.

తడబడుతున్న గొంతుతో అన్నాడు.

"నేను, నేను వెళ్ళిపోవాలి శాంతా! ఒక్కసారి చూసి వెళదామని వచ్చాను. పిల్లలేరి?" అంతలోకే రాధ పరుగెత్తుకు వచ్చింది.

"నాన్నా!"

గోపాలం ఒక్కసారి రాధని పైకి ఎత్తుకుని, గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు.

"నాన్నా! నువ్వు వస్తావని నాకు తెలుసు!" గర్వంగా సంతోషంగా అంది

"తెలుసా ఎలా?" కళ్ళు పెద్దవిచేసి ఆశ్చర్యంగా అడిగాడు.

"అమ్మ నాకు చెబుతోందిగా! రోజూ చెబుతుంది. నీకు రైలుకి టిక్కెట్లు దొరకగానే వచ్చేస్తావుట! ఈ రోజు దొరికేలా చేయమని నేను దేవుడికి దండం పెట్టాను."

గోపాలం కూతురిని యింకా యింకా గట్టిగా హత్తుకున్నాడు.

తనకి యీ బ్రతుకుమీద యింకా ఎక్కడో కాస్త రుచి, మమకారం ఎ... ఎందుకు పీడిస్తున్నాయో అతనికి యిప్పుడు అర్థమైంది! దానికి జీవం పోస్తున్న యీ లేతచేతులు, యీ లేతపెదవులే!

"తమ్ముడు ఏడమ్మా!" కొడుకు గుర్తుకువచ్చి అడిగాడు.

"జ్వరం వస్తోంది నాన్నా!" అంది రాధ.

శాంత కళ్ళలో గిర్రున నీళ్ళుతిరిగాయి.

అక్కడనుంచి గబగబా వంట యింటివైపు వచ్చింది. జీడిపప్పు వేయిస్తున్న తల్లితో "అమ్మా! ఆయన వచ్చారమ్మా! వాకిట్లో నుంచే వెళ్ళిపోతానంటున్నారు. నువ్వు వచ్చి ఒక్కసారి 'లోపలికి రండి' అని పిలువమ్మా! నువ్వు పిలిస్తే నీమాట కాదనలేరు" అంది శాంత గబగబా.

అంటూనే వీధి వాకిట్లోకి తొంగిచూసింది.

ఈ కాస్తలో అతను మళ్ళీ వెళ్ళిపోతాడేమోనని భయం!

శాంత తల్లి మంగమ్మగారు కీళ్ళవాతం వున్న మనిషి. కూర్చుంటే ఓ పట్టాన లేవలేదు.

ఎలాగో అతిప్రయత్నం మీద లేచి బైటికి వచ్చింది.

ఆవిడకి గోపాలాన్ని చూస్తే ఎప్పుడూ కాస్త అభిమానమే!

ఆవిడ మనసులో తనపట్ల గౌరవం, అభిమానం వున్నాయని గోపాలానికి తెలియదు.



"అదేమిటి బాబూ! అక్కడే నిలబడ్డావేం! లోపలికి రా!" అంది.

"ఫర్వాలేదు లెండి!" మొహమాటంగా అన్నాడు.

"శాంతా! ఆయనకి కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళుయివ్వు" అని కేకపెట్టిందావిడ.

శాంత నీళ్ళకోసం లోపలికి పరుగెత్తింది.

గోపాలం కూతురిని యింకా ఎత్తుకునే వున్నాడు.

ఇంతలో వీధి వాకిట్లో టాక్సీవచ్చి ఆగింది.

గోపాలం తిరిగి చూశాడు.

టాక్సీలోంచి అతని మరదలు పద్మ. భర్త వామనరావూ దిగారు. వెంట మామగారు కూడా వున్నారు. ఆయన స్వయంగా వెళ్ళి వాళ్ళని తీసుకు వచ్చినట్టున్నాడు.

వస్తూనే ఆయన కేకలు పెట్టాడు.

"ఎవరే అక్కడ! చప్పున కాళ్ళు కడుక్కోటానికి నీళ్లు తీసుకురండి."

తండ్రి, చెల్లెలు, మరిది అనుకోకుండా హఠాత్తుగా రావడంతో క్షణంపాటు తొట్రుపడిన శాంత భర్తకని తెచ్చిన నీళ్ళనే వాళ్ళకి అందిచ్చేసింది.

గోపాలం కూతురుని ఎత్తుకుని ఓ పక్కగా, వాళ్ళని చూడనట్టే నిలబడ్డాడు.

పద్మ కారులోనుంచి దిగగానే యింట్లోకి పరుగెత్తింది. వామనరావు అతన్ని చూశాడో లేదో, చూసి అతను పలకరించినపుడు నేనెందుకు పలకరించాలి అనుకున్నాడో మెదలకుండా చూడనట్టే వెళ్ళిపోయాడు.

మామగారు మాత్రం ఆగి పలకరించారు.

"ఎవరు! గోపాలమా? ఓహో!" "ఏమోయ్! ఏమిటా అవతారం? అలా వున్నావేం?"

ఆయన సమధానం కోసం చూడకుండానే లోపలికి వెళ్ళిపోయాడు.

గోపాలానికి తక్షణమే వెళ్ళిపోవాలనిపించింది.

కానీ ఎలాగో తమాయించుకున్నాడు.

"బాబుకి బాగా జ్వరం వుంది" అంది శాత.

"లోపలికి పద శాంతా! నేను యీ యింటికి పిలవకుండా వచ్చిన అతి నాకు మర్యాద లేమిటీ? పద బాబుని చూస్తాను" అన్నాడు.

శాంత కళ్ళల్లో భయం, అనుమానం తొలగిపోయి ఆనందం మెరిసిం

తండ్రి పలకరించకపోతే అంతెత్తున ఎగిరిపడి అటునుంచి అటే వెళ్ళి డేమోనని భయపడింది శాంత.

గోపాలం అలాంటివేవీ చేయలేదు, లోపలికి వచ్చాడు.

కొడుకు పడకున్న గదిలోకి వెళ్ళాలంటే సింహద్వారం నుంచి వీళ్ళం ముందూ లోపలికి వెళ్ళాల్సిన అవసరంలేదు. పక్క సందులోనుంచి ఆ గది లో గుమ్మం వుంది. గోపాలం ఆ సందులోనుంచే గదిలోకి వెళ్ళాడు.

"మీ కోసం ఒకటే కలవరింత!" బాబు పడుకున్న మంచం దగ్గరగా వెళ అంది శాంత.

గోపాలం రెండంగల్లో నడిచినట్టు చప్పున మంచం దగ్గరకి వెళ్ళాడు. బా తల పక్కకు పెట్టి మాగన్నుగా పడుకుని వున్నాడు.

"నిన్నంతా అరుగో నాన్న వచ్చారు. అంటే రెండు మూడుసార్లు కళ్ళు తెరిచా మీరు పిలవండి" అంది శాంత.

జ్వరంతో వడిలిపోయినట్టున్న పిల్లాడిని చూడగానే గోపాలం గొంతు ఏదో అడ్డుపడ్డట్టయింది.

దుప్పటి తీసి ఒళ్ళు తాకి చూశాడు. జ్వరంతో ఒళ్ళు కాలిపోతోంది.

"ఎన్నాళ్ళనుంచి జ్వరం?" అన్నాడు శాంతవైపు తిరుగుతూ.



"వారం రోజుల నుంచి! మరీ రెండు మూడురోజుల నుంచి మూసిన కన్ను తెరవడం లేదు."

"మందు?"

"యిప్పిస్తున్నాం. డాక్టర్ మీ మీద బెంగ అంటున్నాడు. ఇంకో రెండు రోజులు మీరు రాకపోతే వీడు మనకు దక్కేవాడు కాదు" శాంతకి కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి.

గోపాలం మంచంమీద కూర్చుని కొడుకుని చేతుల్లోకి తీసుకున్నాడు.

ఈ ప్రపంచంలో వున్న ప్రేమంతా పోసి రంగరిస్తున్నట్టు పేరుపెట్టి పిలిచాడు.

బాబు కళ్ళు కొద్దిగా తెరిపినబడి మళ్ళీ మూసుకుపోయాయి.

గోపాలం రెండోసారి పిల్చాడు. బాబు యీసారి కళ్ళు తెరిచాడు. ఎర్రబడి పీక్కుపోయి మళ్ళీ మూసుకు పోవటానికి సిద్ధంగావున్న ఆ కళ్ళు క్షణంసేపు గోపాలం ముఖం మీద నిల్చాయి.

"బాబూ! నీ కోసం బొమ్మలు తెచ్చాను. చూస్తావా?" అన్నాడు గోపాలం.

బాబు తలవూపాడు.

గోపాలం శాంతని సంచి దగ్గరకి తీసుకురమ్మనాడు.

అందులోనుంచి, యిదిగో అంటూ అపురూపమైనదేదో తీస్తున్నట్టు చెబుతూ కాస్త పెద్దదిగా తెరచాపతోవున్న పడవతీసాడు.

జ్వరంతో అరిపోయినట్టున్న బాబు పెదవులమీద చిన్న చిరునవ్వు చిందించింది.

దాన్ని చేత్తో పట్టుకున్నాడు.

"చెప్పు బాగుందా!" గోపాలం అడిగాడు.

బాబు బాగుంది అన్నట్టు తలవూపాడు.

రాధ కూడా దగ్గరకి వచ్చింది.

బాబు తలఎత్తి తండ్రి ఛాతీ దగ్గరగా వచ్చాడు.

గోపాలం కొడుకుని గుండెలకి మృదువుగా అదుముకున్నాడు.

కొడుకు లేతచేతులు విడదీయలేని బంధాల్లా తండ్రి మెడచుట్టు పడ్డా

గోపాలం ఆప్యాయంగా వాడి వీపు నిమిరాడు.

ఎంత అసమర్థుడు తను! వాడి జీవితావసరాలకి కావల్సినవి సమ లేకపోగా, వాళ్ళు ఎక్కడో అక్కడ యింత తిని నిశ్చింతగా పెరగకుండా యి పిల్లల్ని అసలు అంతగా తనదగ్గర అలవాటుచేసుకోవడం తనదే తప్పేమో. తన వాళ్ళకు యిలా ముత్యాల్లాంటి పిల్లలుపుట్టడం కూడా ఒక దురదృష్టమేనే

"నేనిప్పుడే వస్తాను" అంటూ శాంత లోపలకు వెళ్ళింది.

రాధ తండ్రి పక్కనే కూర్చుని ఏవేవో చెప్తోంది. అది చిన్నప్పటిను అంతే. వాగుడుపిట్ట! ఎక్కడేవి జరిగినా క్షుణ్ణంగా జ్ఞాపకం పెట్టుకుని వచ్చి త చెబితేగాని నిద్రపట్టదు.

కొడుకుని ఒళ్ళో పెట్టుకుని కూర్చున్న గోపాలం గదంతా కలియచూ గదిలో యిదివరకు తనువుండగా లేని సామాన్లు చాలా కన్పిస్తున్నాయి. ఓ బియ్యంబస్తా, దానిమీద విస్తళ్ళకట్టా ఉన్నాయి. యింకో పక్కన చింతపండు యింకేదోసంచీ ఉన్నాయి. పరధ్యాసగా గదిని కలియచూస్తున్న గోపాలం కూ జబ్బుమీదపడి వూపి మరీ చెప్పటంతో యాంత్రికంగా రాధవైపు తిరిగాడు.

"నాన్నా! మరే! నువ్వు లేనప్పుడు అమ్మ ఎంత ఏడుస్తుందని! ఎప్పు ఏడుపే నాన్నా! ఒకసారి 'ఎందుకు ఏడుస్తున్నావు' అని నేనంటే నన్ను కొట్టి వూరికే నన్ను, తమ్ముణ్ణి కొడుతుంది నాన్నా. ఒకసారి నేను 'నాన్ననిరానీ తన్నించకపోతేచూడు' అని చెదిరిస్తే అప్పుడేమో నవ్వింది. ఎందుకు నాన్నా ఎప్పుడూ ఏడుస్తుంది?" అమాయకంగా అడుగుతోంది రాధ.

గోపాలం కూతురి తలపట్టి దగ్గరకు లాక్కున్నాడు. ఈ చిన్నపిల్లలకి ఆసక్తి! ప్రతి చిన్న విషయం వివరంగా తెలుసుకోవాలని ఆరాటపడ్తారు.



శాంత తిరిగి వచ్చింది.

"నీళ్ళు వేడిగా వున్నాయి, స్నానం చేస్తారా?" అంది.

"వద్దు."

శాంత దగ్గరకొచ్చి కొడుకు ఒళ్ళుపట్టి చూసింది.

బాబు నిద్రపోవడంతో గోపాలం మంచంమీద పడుకోబెట్టాడు.

"అయ్యో నా మతిమరుపు మండిపోను, వుండండి కాఫీ గ్లాసులోపోసి మర్చిపోయి వచ్చాను." శాంత గబగబా లోపలికి వెళ్ళింది.

"శాంతా!" గోపాలం వారిస్తున్నట్టు పిల్చాడు. కానీ శాంత వినిపించుకోలేదు, వెళ్ళిపోయింది.

"నాకిప్పుడేం వద్దని మీ అమ్మకి చెప్పిరామ్మా!" కూతురిని పంపాడు. రాధ మంచంమీద నుంచి క్రిందకి వురికి తూనీగలా లోపలికి పరిగెత్తింది. రాధ చెప్పిందో లేదో కానీ శాంత కాఫీగ్లాసుతో భర్త దగ్గరికి వచ్చింది.

"నాకిప్పుడేం వద్దు శాంతా" అయిష్టంగా అన్నాడు.

"తీసుకోండి!" ప్రాధేయతగా చూస్తూ గోపాలానికి అందించింది.

గోపాలం చేయిపట్టి ఆపేశాడు.

"శాంతా! నేను నిన్ను - పిల్లల్ని చూడటానికి వచ్చాను. నన్ను బాధపెట్టకు."

శాంత ముఖం చిన్నబోయింది.

"ఒక కప్పు కాఫీకేమైందండీ!"

"ఏమీకాదు శాంతా! ఎందులోనూ అసలు ఏమీ కాదు. అంతా మనం అనుకోవడంలో వుంది. ఒక్క నిముషం నువ్విలా కూర్చుంటే నేను నీతో కొద్దిసేపు మాట్లాడి వెళ్ళిపోతాను."

"వెళ్ళిపోతారా? యిప్పుడే?" విస్మయంగా చూసింది శాంత.

"వెళ్ళిపోవాలి శాంతా! నేనిక్కడ వుండటానికి రాలేదు."

"వెళ్ళిపోతారా? బాబుని యీ స్థితిలో చూసి! వాడికి తగ్గకము వెళ్ళిపోతారా?"

గోపాలం నిస్సహాయంగా చూడసాగాడు.

ఇంతలో లోపలనుండి 'అమ్మాయి శాంతా' అన్న తల్లి పిలుపు వినిపించి శాంత లోపలికి వెళ్ళిపోబోతూ, "నేను తిరిగి వచ్చేసరికి వెళ్ళి పోరుకదా మీరు అంది.

గోపాలం వెళ్ళనన్నట్టు తలూపాడు.

శాంత లోపలికెళ్ళింది.

దాదాపు అరగంట తర్వాత కూడ శాంత రాలేదు. కానీ బావమరిది చెప్పా

వాడు గదిలోకి సాంతం అడుగుపెట్టకుండానే గుమ్మంలోనుంచే శా చూస్తూ "బావా! భోజనం వడ్డించారు. రమ్మంటున్నారు" అన్నాడు.

"ఇప్పుడు తిననన్నానని చెప్పు" అన్నాడు గోపాలం. వాడు వెళ్ళిపోయా

తర్వాత అతనికోసం ఎవరూ రాలేదు.

దాదాపు గంట తర్వాత శాంత వచ్చింది. పని గబగబా చేసినట్లు ముఖం అలసట కన్పిస్తోంది.

"రండి, లేవండి." "స్నానంచేసి భోజనం చేద్దురుగాని."

"శాంతా! నాకు ఆకలిలేదు. అనవసరంగా నన్ను బాధపెట్టి ను బాధపడద్దు."

"పండుగపూట భోజనం మానేస్తే అమ్మా, నాన్నగారు వూరుకుంటా రటం

"నేను తిని వచ్చానని చెప్పు."

శాంత నిస్సహాయంగా చూసింది.

"మీరు తినకుండా నేను తినగలనా? సరేపోన్లేండి మీకంత బాధ అయి అడగను. నేనూ మానేస్తాను."



"శాంతా!" గోపాలం యిబ్బందిలో పడ్డట్టు చూశాడు.

శాంత ఆ యింట్లో ఉదయం నుండి సాయంత్రం వరకు వంచిన నడుం ఎత్తకుండా పనిచేస్తుందని గోపాలానికి తెలుసు.

శాంతకి ఆకలి ఎక్కువ అని, ఒక్కక్షణం కూడా తాళలేదని కూడా తెలుసు. శాంతకోసం తన అభిమానం చంపుకోవడమా? లేక తన అభిమానంకోసం శాంతని హింసించడమా! అసలు యిక్కడికి రావటమే తను సగం చచ్చిపోయి వచ్చాడు. ఈ రావటానికికూడా వెనుకా ముందూ ఆడినా అందులో శాంతకోసం, పిల్లలకోసం తప్పనిసరిగా వచ్చాననే ఓదార్పువుంది. కాని అలాగే చెప్పుకుని భోజనం చేయడంలో ఆ ఓదార్పు వుంటుందా? వుండదు! అది కేవలం ఆత్మ వంచన అవుతుంది.

శాంత ఆ సంభాషణ ముగియకుండానే యింతలో చప్పున ఏదో గుర్తుకు వచ్చినదానిలా బైటకి వెళ్ళింది.

అవతలనుండి మామగారు వస్తున్నాడు కాబోలు గది బైట మాటలు విన్పించాయి.

"ఏమమ్మా? ఏం? మీ ఆయన భోజనం చేయడా?" అంటున్నాడాయన.

"ఎందుకు చేయరు నాన్నా! బడలికగా వుందిట! తర్వాత చేస్తానన్నారు."

"ఎందుకో అంతబడలిక! ఉద్యోగం దొరికిందిటా?" ఆ కంఠంలో విరుపు, హేళన గోపాలం గుండెలకి సూటిగా వచ్చి తాకాయి.

"దొరికిందట నాన్నా! నన్ను - పిల్లల్ని తీసుకెళ్ళటానికి వచ్చారు!"

శాంత స్వరం నిస్సంకోచంగా, దృఢంగా పలికింది.

గోపాలం పులిక్కిపడ్డాడు.

"ఏం వుద్యోగం! నాలుగురోజులు వుండేదేనా?"

"తెలియదు."

"సరే, నేను పనుండి అలా బైటకి వెళ్తున్నాను. భోజనం చేయమను అ పండుగపూట యింట్లో అల్లుడిని పస్తుండబెట్టిన కర్కోటకుడు అని ఎవ అనుకోగలరు మళ్ళీ."

ఆయన వెళ్ళిపోయిన ధ్వని వినిపించింది.

గోపాలం చెంపల్లోకి ఎరుపు పాకివచ్చింది.

మంచంమీద నుంచి లేచివెళ్ళి ఆయనకి సమాధానం చెప్పా పెనుగులాడుతున్న శరీరాన్ని అదిమిపెట్టినట్టు అతని చేతులు మంచంమీద ప బిగించి పట్టుకున్నాయి. కొంతమందికి కొంతమందిని చూసినా, వారి కంఠ విన్నా నత్తగుల్లలో పురుగుల్లా ముడుచుకుపోతారు. గోపాలానికి మామగా చూసినా, ఆయన మాటవిన్నా అలాగే అవుతుంది ఎప్పుడూ. ఆయన స్వభా అంత! నోరు తెరిస్తే ఎదుటివారిని హీనపరిచేట్టో, నిరసన తెలిపేట్టో వాక్యాల రాలవల్సిందే! అందరి దగ్గర అంతే! అందులో వుద్యోగంలేని అల్లుడంటే జోరుగా వస్తాయి మాటలు, పెళ్ళయి ఐదారేళ్ళు కావస్తున్నా పట్టుమని పదిర తెచ్చుకోగల వుద్యోగం, నిలకడగా ఎక్కడా చేయలేని పెద్దల్లుడంటే ఆయనకి వి అది కేవలం గోపాలం అసమర్థత అని ఆయన అభిప్రాయం! ఈ ప్రపంచ మనిషి నిజంగా తన కాళ్ళ మీద తను నిలబడాలనే పట్టుదలే వుండాలి సవాలక్ష మార్గాలున్నాయి అనుకుంటారాయన. కూతురుని, పిల్లల్ని త చూడడంతో గోపాలం బద్ధకం, సోమరితనం యింకా ఎక్కువైపోతోందని, వీళ్ళు జీవితాంతం తన మెడలో గుదిబండలా వుంటారని ఆయన భయం. ఆ కుటుంబస్థితి అంతంత మాత్రం. అందులో యీ మధ్యనే యిల్లు కట్టుకున్నా దానిమీద తీర్చవలసిన అప్పు చాలావుంది. చిన్నతనంలోనే మేనరికం సిద్ధ వుందని ఆయనకి పెళ్ళి చేసేశారు. వెంటవెంటనే పిల్లలు పుట్టారు. నలుగురిలో ఒక మగపిల్లాడు పోయి, ఒక పిల్లాడు యిద్దరూ ఆడపిల్లలే మిగిల ఆయనకి నడివయసు దాటిపోతోంది. ఇప్పటివరకూ ఒంట్లో శక్తినంతా పిల్లలకోసమే ఖర్చుచేసిన ఆయనకి యిక సాధ్యమైనంతవరకూ యిది త కాస్త స్వసుఖం చూసుకోవాలనే ఆరాటం మొదలైంది. అందుకే వుద్యోగం



పెద్దల్లుడంటే ఆయనకి సానుభూతి లేదు. గోపాలం అంటే ఆయనకి చిరాకు కలగటానికి యింకో కారణంకూడా వుంది. ఆయన వాళ్ళతో వీళ్ళతో చెప్పి ఎంతో శ్రమపడి యిప్పించిన వుద్యోగం గోపాలం నిలుపు కోలేకపోయాడు. ఏదో విషయంలో మేనేజరు తొందరపడి మాట్లాడాడని, అతన్ని కొట్టి, ఆ వుద్యోగంలో నుంచి తీసివేయబడి యింటికి వచ్చాడు. కూడు గుడ్డకి అడ్డువచ్చే ఆత్మాభిమానాలు చూస్తే ఆయనకి మహామంట. తన కూతురిని యింట్లోంచి పంపేస్తేగానీ అల్లుడికి బాధ్యత తెలిసిరాదని ఆయన నమ్మకం.

ఈ అభిప్రాయం తరచూ మాటల సందర్భంలో శాంత ముందు బైటపెడ్తూనే వున్నాడు. శాంతకి యిటు తండ్రి స్వభావం. ధోరణీ తెలుసు. అటు భర్త యిబ్బందీ తెలుసు. మధ్యలో ఎవరిని యెటూ అనలేక నలిగిపోయేది.

శాంత దృష్టిలో తండ్రి పద్ధతి, ఆయన అభిప్రాయం సమంజసమైనదే. ఎప్పుడూ బ్రతికినంతకాలం ఈ పిల్లలకోసమే తాపత్రయమైతే వాళ్ళు మాత్రం సుఖపడేది ఎప్పుడు? ఆడపిల్లకి పెళ్ళిచేసిన తర్వాత అంతటితో ఆ సమస్య తీరిపోవాలి. వాళ్ళ జీవితాలు వాళ్ళు మలచుకొని, వాళ్ళ కష్టనిష్ఠూరాలు వాళ్ళు భరించాలి. పెళ్ళి కాకముందు ఒక్కతే బరువు అనుకుంటే పెళ్ళయ్యింతర్వాత పిల్లలతో పుట్టింటికి చేరితే యింకా భారం కాదా వాళ్ళకి!

తండ్రి వెళ్ళిపోయిన తర్వాత అరగంటకి శాంత గోపాలం వున్న గదిలోకి వచ్చింది.

శాంత వచ్చేసరికి గోపాలం కటకటాలమధ్య పులిలా అటూయిటూ పచార్లు చేస్తున్నాడు.

శాంత గదిలో అడుగు పెట్టీ పెట్టగానే కోపంగా అడిగాడు.

"శాంతా! ఎందుకిలా చెప్పావు?"

అతని తీవ్రతకి శాంత క్షణంసేపు విస్తుపోయింది.

"ఏమని చెప్పాను." అంది విస్మయంగా.

"నాకు వుద్యోగం దొరికిందని. ఎందుకలా అబద్ధం ఆడావు?"

"అదా! తప్పేముందండి! ఈ ప్రపంచంలో ఎంతమంది అయినదా
కానిదానికి అబద్ధాలు ఆడ్తారు. భర్త గౌరవం కాపాడటానికి అబద్ధం ఆడడం నే
కాదు. దానివల్ల ఎవరికీ ఏ నష్టమూ లేదు."

"ఎవరికీ లేకపోవచ్చు. కానీ నీకు చాలా వుంది."

"నాకా!"

"అవును. నాకు ఉద్యోగం దొరికిందంటే నిన్ను తీసుకెళ్ళద్దూ? ని
తీసుకెళ్ళకుండా నేను వెళ్ళినపుడైనా యిది అబద్ధం అని వాళ్ళకి తెలియదూ?"

శాంత ముఖం ఒక్కక్షణం పాలిపోయినట్టయింది.

"అవును, నేనూ మీతో వస్తున్నాను. అదెలాగూ జరిగేదే?"

"శాంతా?"

"పెళ్ళయింత తర్వాత ఆడదానిస్థానం భర్త దగ్గరేనండీ! కనీసం నేను అ
అనుకుంటున్నాను."

"నాతో వస్తావా? వస్తే - నువ్వూ పిల్లలూ ఏం తింటారు?"

"యిప్పుడేం తింటున్నాం?"

"అదేమిటి? –"

"ఈ యింట్లో దేనికీ లోటులేని మాట వాస్తవమే! కానీ - నేను కడుపుని
తింటున్నానని, కంటినిండా నిద్రపోతున్నాననే మీరు అనుకుంటున్నారా?"

"నాకు తెలుసు శాంతా! ఆ మాత్రం గ్రహింపులేని మూర్ఖుడిని అంటా
నిన్ను నాతో తీసుకెళ్ళటం అంటే నాకిష్టంలేదా? కానీ ఆ అవస్థలు పడలేవు శాంతా"

"యీ సుఖం కంటే, ఆ అవస్థలే నాకు ఆనందం."

శాంత చేతులు ముందుకు చాచింది. "నిలవ నీడలేని నేను మిమ్మల్ని తీసుకె
ఎక్కడ వుంచను - అని మీరు బాధపడవద్దు. యివిగో! ప్రస్తుతానికి యీ గాజు



గొలుసూ వున్నాయి. యివి అమ్మితే కొంతవస్తుంది. దాంతో చిన్నగది చూడండి. మనకి యింకేఆధారం అయినా దొరికే వరకూ యింటి అద్దె మాత్రం కట్టేదాం. మీకు ఎక్కడా ఏదీ దొరక్కపోతే నా చేతిలో పని వుండనే వుంది."

గోపాలం ఏమిటన్నట్టు చూశాడు.

"మనకి ఆధారం దొరకేవరకూ నేనెక్కడైనా వంట చేస్తాను!"

"శాంతా!" వెన్నుపోటు తిన్న మనిషిలా చూశాడు గోపాలం.

"తప్పేమిటండి! ఈ రోజుల్లో ఎందరు ఆడపిల్లలు, కుటుంబ జీవనోపాధికి ఎన్ని రకాలుగా కష్టపడటం లేదు? ఎంతమంది తండ్రులు, అన్నలు ఆడపిల్లల జీతాలమీద ఆధారపడటంలేదు. మీరేమైనా బద్ధకస్తులా? పని చేయటానికి యిష్టపడని సోమరిపోతులా? భార్యాభర్తలంటే ఏమిటి? ఒకరికి ఒకరు తోడూ–నీడా అనేగా! భర్తకి భార్య చేదోడుగా నిలబడడం నేరం అని ఎవరూ అనరే. యిక్కడ మాత్రం నేను వూరికే కూర్చుంటున్నానా? యింటి పనంతా చేయడంలేదూ? యిదే పని యింకెక్కడైనా చేస్తే మనకి హాయిగా గడుస్తుంది! ఒకళ్ళమీద ఆధారపడుతున్నాం అనే బాధ వుండనే వుండదు."

గోపాలం ముఖం కప్పుకొని వెళ్ళి మంచం మీద కూర్చున్నాడు. అతని అంతర్యం చిత్రంగా శాంతవైపు తిరిగి అతనితో దెబ్బలాడుతోంది. శాంత చెప్పింది ఎంతో నిజం! భర్త దగ్గరగా వుండాలనే శాంత కోరిక సహజం! తను కాస్త అభిమానం వదులుకోవాలి.

శాంత గోపాలం దగ్గరగా వచ్చింది.

అతని మనసు అద్దంలో స్పష్టంగా చూసినట్టే అనిపించింది.

"నలుగురూ నవ్వుతారని మీ భయమా? అదేనా మీ సంకోచం?"

గోపాలం తుళ్ళిపడ్డట్టుగా చూశాడు.

"కానివ్వండి. నవ్వనీండి! లోకులకోసం పిల్లల్ని హింసించుకుంటారా మీరు? వాళ్ళు మీకోసం ఎంత తపిస్తున్నారో నిజంగా అర్థం చేసుకుంటే మీరానవ్వుని లక్ష్యపెట్టరు."

గోపాలం తల వంచుకొన్నాడు.

ఆడవాళ్ళు! చిత్రంగా ఎంత ఎదిగిపోతారు? అందులో కష్టాల్లో మరీ! శాం భర్త చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ అంది.

"యిలా మాట్లాడుతున్నానని నామీద కోపమా!"

గోపాలం తలెత్తాడు!

"అవును శాంతా కోపంగా వుంది. కాస్తా కూస్తాకాదు. చాలా!" అత కంఠంలో కోపం కంటే నిష్ఠూరమే ధ్వనించి శాంత కళ్ళు రెపరెపలాడినాయి.

కళ్ళలో గిర్రున తిరుగుతున్న నీళ్ళు పెదవి బిగపట్టి అణుచుకుంది. అయిన కళ్ళలో తడి వూరుతూనే వుంది.

గోపాలం శాంత చేతులు పట్టుకుని గుండెలకి నొక్కుకున్నాడు.

"ఎందుకో తెలుసా? నీలాంటి మంచి మనిషికి భర్తగా అయి నేను యిం అసమర్థుణ్ణి అవుతున్నా."

శాంత చెయ్యి విడిపించుకొని చప్పున గోపాలం నోరు మూసేసింది నిష్ఠూరంగా చూస్తూ అంది.

"ఏమిటండీ ఆ మాటలు? నాలుగురోజులు వుద్యోగం దొరక్కపోతే ఎందుకు పనికిరానట్టేనా! అసలు ఈ రోజుల్లో ఎవరికి వుద్యోగాలు దొరుకు తున్నాయ్ చెప్పండి. మన పక్కింటి తులసమ్మగారు తెలుసుగామీకు. ఆవిడ పెద్దకూతురికి పదివేలు పోసి ఇంజనీరింగ్ పాసయిన అల్లుడిని తెచ్చారు. అతనికి ఉద్యోగం లేదట! పోనీ వూరికే వుంటాడా, భార్యని పుట్టింటి నుండి డబ్బు తెమ్మని ఒక్క వేధిస్తాట్ట! వుద్యోగం లేకపోతేనేం! దర్జాగా ఉండటంలేదూ. ఆవిడ మొన్న అమ్మదగ్గరికి వచ్చి ఒకటే గొడవ! ఒకరి కష్టంమీద సుఖాలు, దర్జా అనుభవించేకంటే యీ దరిద్రం ఎంత హాయి చెప్పండి. అవునా కాదా?"

గోపాలం భార్య చెయ్యిపట్టి దగ్గరకు లాక్కున్నాడు. స్త్రీ శక్తిలోని గొప్పతనం యిదే! ఎలాంటి అసమర్థులు, భీరువుల్లోనైనా సరే, సమర్థత, ధైర్యం నూరిపోస్తారు



దాంతో మామూలు మనిషికి కూడా ఎక్కడలేని శక్తి వస్తుంది. అసాధ్యాలను సాధ్యం చేసుకోగలమనే నమ్మకం కలుగుతుంది. ఈ మహాసృష్టిలో మగవాడికి తోడుగా, స్త్రీని ప్రసాదించిన భగవంతుడికి జోహార్లు అర్పించాలి!

శాంత అన్నది నిజమే! కలో గంజో తాగి ఒకచోట వుండాలి. కష్టమో నిష్ఠూరమో కలిసి అనుభవించాలి.

పిరికితనంతో వెనక్కి తగ్గినకొద్దీ అసమర్థత క్రూర మృగంలా మీదమీదకి వస్తుంది. సాధ్యమైనంతవరకూ పళ్ళ బిగువున అయినా సరే దాన్ని ఎదుర్కోవాలి! కనీసం పెనుగులాటయినా జరిపితే జయాపజయాలు తర్వాత. జీవితం అంటే పిరికితనంతో, ఎప్పుడూ భయసందేహాలతో వెన్నిచ్చి పారిపోయే మనిషి ఏదీ సాధించలేడు.

గోపాలం బాబుకు జ్వరం తగ్గగానే భార్యని-పిల్లల్ని తనవెంట తీసుకువెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు.

భార్యని పిల్లల్ని తీసుకుని మామగారి యింట్లోంచి బైటకి వస్తున్న గోపాలానికి రాత్రిగా యీతరానివాడు నడిసముద్రంవైపు నడిచివెళ్తున్నట్టుగా అనిపించింది. ఒక్క నిముషం శాంతపట్టిన మంకుపట్టుకి చికాకు కలిగింది. కష్టమో, నిష్ఠూరమో హాయిగా ఒక నీడన వుండేదానికి యిలా కోరి కష్టాలని కౌగిలించుకుంటానడం అతనికి చిరాకు కలిగింది. శాంతకి తనమీద భరోసా! ఆ భరోసా నిలుపుకోటానికి తాను యాతన పడాలి.

గోపాలం భార్యని పిల్లల్ని వెంటపెట్టుకుని, సరాసరి స్నేహితుడు సూర్యం యింటికివచ్చాడు. సూర్యం భార్య వూళ్ళోలేదు. పుట్టింటికి వెళ్ళింది. ప్రస్తుతానికి ఈ యింట్లో తలదాచుకుంటే తర్వాత సంగతి చూసుకోవచ్చు.

సూర్యం స్థితిగతులు కూడా అంతంత మాత్రమే! చాలీ చాలని జీతం! భార్య పురిటికి వెళ్ళింది. ఆ ఖర్చుకొంత! గోపాలం వచ్చి నాలుగురోజులు మీ యింట్లో వుంటానంటే అతను బాధపడలేదు, పైనుంచి సంతోషించాడు కూడా! మూడు నెలలవరకూ భార్యరాదని, యీ మూడునెలలూ నిక్షేపంగా యిల్లు వాడుకోవచ్చని

చెప్పాడు. తను నెలకి 20 రోజులు క్యాంప్‌లో వుంటానని, వూళ్ళోవున్న వా
రోజులు ముందు గది కాస్త పడుకోటానికి యిస్తే చాలన్నాడు. గోపాలం సూర్య
అతిథ్యానికి, అతను చూపుతున్న ఆదరణకి ఉబ్బితబ్బి బ్బులయ్యాడు.

రెండు గదులు. చిన్న వంటయిల్లు వున్న ఆ భాగానికి అద్దె 40 రూ
మూడు నెలలూ యిల్లంతా వాడుకుని ఆ అద్దె కట్టుకోమన్నాడు సూర్యం. అద్దె
రూ. అనగానే గోపాలం మనసు తాటిపండు పడిన నక్కలా మూలిగింది.

సూర్యం గంటలో తన సామానంతా చకచకా రెండు పెద్ద చెక్క పెట్టె
సర్దేసి ఖాళీ యిల్లు గోపాలానికి అప్పగించాడు. శాంత కోరికమీద ఒక స్టవ్,
బకెట్ మాత్రం యివతల వదిలాడు.

సూర్యం వెళ్ళిపోయిన తర్వాత శాంత యిల్లంతా కలియచూసి
"హాయిగావుంది వంటయింట్లో కుళాయి వుంది కూడా" అంది సంతృప్తిగా.

"అద్దె బాగాలేదూ 40రూ!" గోపాలం గొంతులో వెటకారం ధ్వనించి

సూర్యం తనకి ఆశ్రయం యిచ్చినట్టే యిచ్చి యింటి అద్దె బాధ వదిలించు
పోయాడు.

బ్రతకనేర్చిన మనుషులు!

సూర్యం చేసింది సబబే అయినా ఆ యింట్లో ఆయాచితంగా తను వుండ
అసంభవమే అయినా గోపాలానికి ఎందుకో కోపంగా వుంది. తను దగాపడ్డా
బాధ!

గోపాలం అద్దె బాగాలేదా అనగానే శాంత తృప్తిపడ్డట్టు అతనివైపు తిరిగి
వెంటనే ఏదో గుర్తుకువచ్చిన దానిలా మెళ్ళో గొలుసు తీసి అతని చేతిలో పెట్టి

గోపాలం క్షణంసేపు దానివైపు చూస్తూ నిల్చున్నాడు.

"ఆలస్యం చేయకండి చప్పున వెళ్ళిరండి. పిల్లలు మళ్ళీ నిద్రపోగలరు"

గోపాలం రాయిలా అలాగే పదినిముషాలు నిల్చున్నాడు.

శాంత మరోసారి హెచ్చరించటంతో అయిష్టంగా లేచి వెళ్ళాడు.



అతని కళ్ళముందు చిన్నప్పుడు ఒకసారి బంధువుల్లో ఒకాయన భార్య గొలుసు తాకట్టు పెట్టినందుకు, పుట్టింటివైపు వారు చేసిన అల్లరి గుర్తుకు వచ్చింది.

రేపు శాంతకూడా మాటి మాటికి తనని దెప్పదు కదా! ఊహు! శాంత అలాంటిది కాదు!

దాదాపు రెండు గంటల తర్వాత చేతి సంచిలో బియ్యం, కూరలు మొదలైన వాటితో తిరిగి వచ్చాడు.

అతను వచ్చేసరికి శాంత ట్రంక్‌పెట్టి తెరిచి అందులో సామానుతీసి అల్మారాలో సర్దుతోంది.

శాంత వచ్చేటప్పుడు పాతది ట్రంక్‌పెట్టి ఒకటి తెస్తుంటే గోపాలం వద్దని వారించాడు.

"ఇందులోనివన్నీ నావేలెండి" అంది.

గోపాలం ట్రంక్ పెట్టెలోంచి తీస్తున్న వస్తువులు చూశాడు.

ఒక కుంకుమ భరిణి! రెండు స్టీలు గ్లాసులు, రెండు గిన్నెలు, ఏవో పుస్తకాలు, బట్టలు వున్నాయి.

అతను మనస్ఫూర్తిగా కోరుకోకపోయినా, శాంత తల్లి, కూతురికి కాస్త వున్న సామాను తప్పకుండా యిచ్చి పంపుతుందని ఆశించాడు. కానీ ఆవిడ యివ్వలేదో, శాంత తిరస్కరించిందో తెలియదు. శాంత వెంట సామానేం రాలేదు. ఈ రెండు స్టీలుగ్లాసులతో, ఒక్కస్టవ్‌తో సంసారం గడపడం ఎలాగో గోపాలానికి తెలియలేదు.

శాంత చిన్నగిన్నెతో అన్నం వండింది.

గోపాలం హోటల్‌కి వెళ్ళి కొంచెం కూరలూ, సాంబారూ, పెరుగూ తెచ్చాడు.

పిల్లలు సాంబారు, పెరుగుతో పూర్తి చేసుకోని లేచారు.

శాంత గిన్నెతో మళ్ళీ బియ్యం స్టవ్‌మీద పడేసింది.

ఆ గిన్నె అన్నం చూస్తే చిన్నపిల్లలు అన్నాలాట ఆడినట్టుగా వుంది.

పిల్లలు నిద్రపోయారు.

నిద్రపోయేముందు కూతురు "మనం మనింటికి ఎప్పుడు వెళతాము అని అడుగుతోంది.

"ఇదే మన యిల్లు మనం యిక్కడే వుంటాం" అంది శాంత.

"అమ్మమ్మా, తాతయ్య దగ్గరికి మనం యిక వెళ్ళమా?"

"వాళ్ళే మనల్ని చూడటానికి యిక్కడకు వస్తారు." శాంత ఏం అనునయంగా అంటోంది.

"మనం వెళ్ళినచోట బాగా లేకపోతే వచ్చేయమని అమ్మమ్మ నా చెప్పిందమ్మా!"

"సరేపడుకో" గోపాలం కూతురిని కసిరాడు.

భోజనాలయి పడుకోబోయేటప్పుడు జేబులో మనీపర్సు తీసి శాంత చే పెట్టాడు గోపాలం.

శాంత లెక్క పెట్టింది.

ఆశ్చర్యంగా తలెత్తుతూ "ఎంతకి అమ్మారు?" అంది.

"మూడువందల యాభై."

"అయ్యో, 500కి తక్కువ రాదనుకున్నాను. మిమ్మల్ని వాడెవడో మోస చేసాడండీ!"

గోపాలం తృళ్ళిపడ్డట్టుగ చూశాడు.

శాంత చిన్నబోయిన ముఖంతో అంది. "కొత్తవాళ్ళం వెళితే వాళ్ళు వ తక్కువకి అడుగుతారు. మీరెవరైనా తెలిసిన వాళ్ళని వెంట తీసుకు వెళ్ళాల్సింది

గోపాలంకి గొలుసు అమ్మినప్పటినుండి తను దగాపడ్డాననే శంక పీడిస్తూ వుంది. ఆ శంకని శాంత ధృవపరిచింది. వెళ్ళేటప్పుడు మాటవరసకైనా శాంత సుమారుగా ఎంతకి అమ్మవచ్చు అని అడగలేదు తను, అడిగినా బాగుండే

అడిగి తెలుసుకెళితే యీ మొద్దావతారానికి యీమాత్రం కూడా తెలియదనుకుంటే! తను మోసపోయి, నష్టపోయానన్న విషయం గోపాలానికి కష్టం వేసింది. కోపం కూడా తెప్పించింది.

గొలుసు అమ్మగా వచ్చిన డబ్బుతో ముందు రెండు నెలలకి సరిపడే అద్దె చెల్లించేశారు. మిగతా డబ్బుతో యింట్లో సంసారానికి కావాల్సిన అత్యంత ముఖ్యమైన సామానుకొన్నారు. ఇవి పోను చేతిలో మిగిలింది చాలా తక్కువ. ఆ చిల్లర నోటు చూస్తే గోపాలానికి గుండెల్లో రైళ్ళు పరుగెత్తినవి. ఇదివరకయితే తను ఒక్కడు. తిన్నా తినకపోయినా ఎవరికీ తెలిసేది కాదు. ఇప్పుడు శాంత, పిల్లలు. వాళ్ళు పస్తులుంటే చూసి తను భరించగలడా! ఆ స్థితి రాకూడదని దేవుడిని రోజూ ప్రార్థించేవాడు గోపాలం.

ఆ యింట్లో ప్రవేశించిన తర్వాత వారం పదిరోజులు ఆనందంగానే గడిచిపోయినాయి. ఉన్నంతలో వేళకి యింత తినేవాళ్ళు. గోపాలం భార్యని, పిల్లల్ని సాయంత్రంవేళ పార్కుకి తీసుకువెళ్ళేవాడు. శాంత, గోపాలం పచ్చగడ్డిలో కూర్చునేవారు. దూరంగా చాలామంది పిల్లలు రకరకాల ఆటలు ఆడుతూంటే పిల్లల్ని అక్కడకు వెళ్ళి ఆడుకోమని ప్రోత్సహించేవారు.

రాధ వెళ్ళి వాళ్ళతో కలిసి ఆడేది. బాబు మాత్రం నోట్లో వేలు పెట్టుకొని ఓ పక్కగా నిలబడిపోయేవాడు. శాంతలో వున్న చురుకుదనం రాధకి వచ్చింది. తనలోవున్న సంకోచం, బెరుకుతనం బాబు అక్షరాలా పుణికి పుచ్చుకున్నట్టు కన్పించేవాడు.

పార్కుకి కొంతమంది పిల్లలు కార్లలో వచ్చేవాళ్ళు వాళ్ళవెంట ఆయాలు వుండేవాళ్ళు, ఆ పిల్లలుకూడా యాపిల్ పండ్లలా మిసమిసలాడుతూ ఆరోగ్యంగా వుండే వాళ్ళు. గోపాలం అప్రయత్నంగానే తన పిల్లలవైపు చూసుకునేవాడు. దూరంగా అమాయకంగా నిలబడిన తన పిల్లల్ని చూస్తే గోపాలానికి గుండెలనిండా చిక్కటి చీకటి పేరుకుంటున్నట్టుగా అనిపించేది. తనకి మనిషిగా కనీస అవసరాలు కూడా తీర్చలేని ఈ చదువుమీద, ఎలాంటి రక్షణా కల్పించలేని ఈ సంఘం

వ్యవస్థమీద, మామూలు మనిషి జీవితాల్లో మార్పులే తేలేని యీ ప్రభుత్వ ఆఖరికి తనని పుట్టించి అప్రయోజకుడిగా చేసి ఆటలాడుతున్న భగవంతుడి అంతులేని కోపం వచ్చేది.

విశ్రాంతికోసం, సరదాకోసం వెళ్ళిన ఆ పరిసరాలు గోపాలానికి ఆ ర ఆలోచన్లు రావడంవల్ల, విసుగ్గా అనిపించేవి. లేచి భార్యని, పిల్లల్ని తీసు యింటికి వచ్చేసేవాడు.

శాంతకి ఈ దిగులు, భయం ఏవీ లేనట్టుగా వుండేది. భవిష్య నందనోద్యానవనం, మధురమైన స్వప్నం అన్నంత ధీమాగా, ఆనందంగా ఉండే ఇప్పటికి ఈ సమయం సుఖంగా గడిచిపోతే చాలు! రేపటి సంగతి చూసుకుందాం అన్న వేదాంతం శాంత ధోరణిగా కన్పించేది. నా యిల్లు సంసారం అని ఆ ప్రత్యేకతకే తృప్తిపడుతున్న శాంతని యీ దారిద్ర్యం బాధిస్తు లేదు. ఆ అమాయకురాలి అల్పసంతోషానికి గోపాలం మనసు అర్థమయ్యే

శాంత వారంరోజుల్లో యిరుగూ, పొరుగుతో పరిచయం చేసుకు ఎదురింటావిడని పిన్నిగారని, పక్కింటావిడని వదినగారని, వరసలు క కలిపేసింది. పిల్లలు కూడా చనువుగా ఆ యిళ్ళకి వెళ్తుండేవాళ్ళు.

గోపాలం ఉద్యోగం కోసం చెప్పులు అరిగేట్టు తిరిగాడు. కానీ ఫ ఎక్కడ కెళ్ళినా శూన్యంగానే వుండేది.

యింటికి రాగానే ఎంతో ఆత్రంగా ఏమైంది అంటూ ఎదురొచ్చే భా కాలేదు అని చెప్పటానికి గోపాలానికి ప్రాణాంతకమైనట్టుగా వుండేది.

ఇంట్లోకి తెచ్చిన సామాను అయిపోవస్తోంది. గోపాలం, శాంత ఒక్క తినటం ప్రారంభించారు. తాతగారియింట్లో సుఖానికి అలవాటుపడ్డ పిల్ల సాయంత్రం వేళ టిఫిన్ కావాలనీ, రాత్రివేళ తాగటానికి పాలులేవని మా చేసేవాళ్ళు. ఒక్కోసారి రాధకి నచ్చచెప్పాలని చూసి అపజయం పొందిన శా చివరికి రెండువేసేది. రాధ పెద్దగా ఏడుపు లంకించుకునేది. గోపాలం ద తీసుకుని, కథలు చెప్పి, కబుర్లు చెప్పి ఎలాగో మరిపించేవాడు. గోపాలాని



క్కపూట అన్నం తినాలన్నా బాధగా వుండేది. శాంత అంటే యింట్లో పనంతా స్తుంది! తనేం పాటుపడ్తున్నాడని? ప్రతిపూట ఏదో ఒక సాకు చెప్పి ఆకలిలేదని ప్పించుకోబోయేవాడు. కానీ శాంత పూరుకునేది కాదు. అతను లేచి భోజనానికి ర్చునేవరకూ తను తినేది కాదు. శాంత హఠానికి అతనికి కోపం వచ్చేది కానీ న్న తర్వాత అతని కోపం చిత్రంగా మాయమేది. ఆకలితో నున్న మనిషికి కారణంగా కోపం వస్తుందని గోపాలానికి అనుభవ పూర్వకంగా తెలిసింది.

యింట్లో సామాన్లు పూర్తిగా అయిపోయినాయి. యింకో రెండు రోజులు తే పిల్లల భోజనానికి కూడా దిక్కులు చూడాల్సిన స్థితివస్తుంది. గోపాలం తిరిగిన డు తిరిగినట్టే తిరుగుతున్నాడు.

ఆ రోజు - గోపాలం ఉదయం అవగానే యింట్లోంచి పారిపోయి రాత్రి రిగి వచ్చాడు. యింట్లో వుంటే శాంత భోజనం చేయమని ప్రాణాలు తీస్తుందని యం.

గోపాలం తిరిగి తిరిగి నీరసంగా యింటికి వచ్చాడు.

శాంత అతనికి కాఫీ కలిపి యిచ్చింది.

శాంత అతన్ని భోజనానికి లేవమని బలవంతం చేయలేదు, గోపాలానికి అర్థమైంది.

మర్నాడు మధ్యాహ్నం.

పిల్లలు యింట్లోలేరు. పక్కింటి పిల్లలతో ఆడుకోటానికి వెళ్ళారు. గోపాలం యింట్లోనే వున్నాడు. నిన్నంతా తిరగడంతో అతనికి నీరసంగా వుంది. శాంత కూడా భోజనం చేయలేదు. శాంత భోజనం చేయనందుకు గోపాలానికి, గోపాలానికి అన్నం పెట్టనందుకు శాంతకి ఇద్దరికి, లోలోపల బాధగావుంది.

కొంచెం అటు యిటు తారట్లాడినట్లు తిరిగింది శాంత. రెండు మూడుసార్లు గోపాలం దగ్గరగా వచ్చి మళ్ళీ వెళ్ళిపోయింది. శాంత ధోరణిచూస్తే గోపాలాన్ని ఏదో అడగటానికి నిశ్చయించుకుని, మళ్ళీ అడగలేక అవతలకి వెళ్ళిపోతున్నట్లుగా వుంది.

ఇది పసిగట్టిన గోపాలం భార్యని దగ్గరికి పిల్చాడు. ఏమిటి? నాతో చెప్పాలనుకుంటున్నావా?" అని అడిగాడు.

శాంత అతని కెదురుగా వచ్చి నిలబడింది.

"అవును, మిమ్మల్ని ఒకటి అడగాలనుకుంటున్నాను." మెల్లగా అం

గోపాలం క్షణంసేపు ఆలోచించాడు. శాంత అడగబోయేదేమిటో టానికి ప్రయత్నించాడు. "నాన్నగారి దగ్గరికి వెళ్ళిపోతాను. పిల్లలతో పదే వున్నాను" అనంటుందనుకున్నాడు.

"ఏమిటో చెప్పు" అన్నాడు.

శాంత అతనివైపు చూసి ఆగిపోయింది.

"చెప్పు" ధైర్యం యిస్తున్నట్టుగా మృదువుగా అడిగాడు.

"మీరేమీ అనుకోనని మాట యిస్తే."

ఇది ముందరకాళ్ళకి బంధం! అయినా అతను సహించాడు. అనుకోనన్నట్టు తలవూపాడు.

"పక్క వీధిలో తహసీల్దార్‌గారికి వంటమనిషి కావాలట, ఆవిడ గ వుందిట. జీతం ఎక్కువేట. మన పక్కింటి వదినగారు చెప్పారు."

గోపాలం తృళ్ళిపడట్లు చూశాడు.

శాంత అడగబోయేది యిది అయి వుంటుందని అతను కలలో వూహించలేదు.

ముఖంలో వేగంగా వచ్చిన మార్పుని చూసి జంకుతున్నట్లుగా అంది

"ప్రస్తుతానికి యిది చేస్తుంటే - మీకేదయినా దొరికితే మానేస్తాను."

శాంత యింకో రెండు నిముషాలు అక్కడే నిలబడింది.

భార్యకి తన కళ్ళలోని భావం కన్పించడం యిష్టంలేని వాడిలా గో పుస్తకంలోకి తలదించుకున్నాడు.



కొద్దిసేపు అక్కడ నిలబడిన శాంత చెప్పవలసినది అయిపోయినట్లు అక్కడనుంచి వెళ్ళిపోయింది.

గోపాలం గుండెల్లో మంటలాంటిది బైలుదేరింది.

అక్కడ కూర్చుంటే పిచ్చెక్కుతుందేమో నన్నంత ఆవేశం వచ్చింది. అసలు యిలాంటి ఆలోచన సలహాగా ఇచ్చినందుకు పక్కింటి వదినగారిని రెండు దవడలూ వాయించాలన్నంత అగ్రహం వచ్చింది.

వెంటనే లేచి బట్టలుమార్చుకుని బైటికి వచ్చేశాడు.

గుండెల్లో ఎంత ప్రయత్నించినా ఆర్పశక్యంగాని మంట మండుతూనే వుంది.

శాంత వంట చేస్తుందీ! తనుండగా, ఛీ! ఛీ! శాంతకి బుద్ధిలేదు.

పార్కుకి వచ్చి కూర్చున్నాడతను. ఆలోచనల వేగానికి కంపిస్తున్న వాడిలా పచ్చగడ్డిలో బోర్లాపడుకుని మోచేయిదగ్గర ముఖం దాచుకున్నాడు. ఏడుపు వచ్చినంత పనైంది. శాంత పరాయి యిళ్ళల్లో వంటమనిషిగా చేయడం చూసే కంటే తను చావడం నయం అనిపిస్తోంది.

దాదాపు గంట తర్వాత -

చీకటి పడింది. పార్కులో దీపాలు వెలిగాయి. గోపాలం పచ్చగడ్డిలో వెల్లకిలా పడుకున్నాడు. అతనికి ఆవేశపు పొంగు చల్లారింది. అగ్రహం తగ్గింది. రోషాన్ని వివేకం జయించసాగింది. ఏం! శాంత అవసరానికి వంటచేస్తే తప్పేముంది? ఈ అతిశయాలు, ఆడంబరాలు ఈ దేశంలో కాని, విదేశాల్లో లేనేలేవు. నిజంగా ఆలోచిస్తే కష్టపడి బ్రతకడం కంటే గౌరవమైనపని యింకేం వుంది. తనకి ఉద్యోగం యిప్పట్లో దొరుకుతుందనే ఆశలేదు. అంతవరకూ శాంత, పిల్లలు పస్తులు పడుకోవాలా? తనలాంటి అసమర్థుడు తాళికట్టినంత మాత్రాన శాంతకి స్వయంగా కష్టపడి బ్రతికే హక్కులేదా! శాంత భర్తగా అన్ని సుఖాలుచూపి, అన్ని సౌకర్యాలు తను గడిపితే సరే! అది లేనపుడు ఆమె మార్గానికి తనెందుకు అడ్డు వెళ్ళాలి! యిది 'అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదు, అన్న సామెతలా వుంది.

పిల్లలిప్పటికే చిరాకు పడ్తున్నారు. అమ్మమ్మ దగ్గరకెళ్ళిపోదాం రమ్మను శాంత ప్రాణాలు తీస్తున్నారు! జీవితంలో ఎటుచూసినా చీకటే! తన అభిమా రోషానికి శాంత, పిల్లలు బలికాకూడదు. శాంత చాలా ఓర్పుగలది. యి యిబ్బంది పడుతున్నా పన్నెత్తి ఒక్కమాట అనదు. ఈ విధంగా బలవంత బైలుదేరి వచ్చి తన మెడకి గుదిబండ అయానేమోనని బాధపడుతుంది. సాధ్యమైనంతవరకూ శాంతకు ఎలాంటి బాధా కలగనివ్వకూడదు.

గోపాలం లేచి కూర్చున్నాడు.

అతని గుండెలని చీల్చుతున్నట్టుగా నిట్టూర్పు వచ్చింది.

జీవితంనుంచి ఏంకోరాడు తను! ఒక్క రెండుమూడు వందల రూపా తను ఐశ్వర్యం కోరలేదు. అధికారం కోరలేదు! డాబు - దర్జా కోరలేదు. పిల్లలకి వేళకి యింత తినటానికి అన్నం, వుండటానికి యింత నీడ! ఇవే గ అయిపోయాయి.

గోపాలం యింటికి వచ్చేసరికి పొద్దుపోయింది.

పిల్లలు నిద్రపోయారు. శాంత మేలుకుని కూర్చుని వుంది.

గోపాలం కాళ్ళు చేతులు కడుక్కుని వచ్చాడు.

శాంత కళ్ళు వాచివున్నాయి. చెంపల మీద కన్నీటి చారికలు స్పష్ట కన్పిస్తున్నాయి.

"శాంతా!" అప్రయత్నంగా పిల్చాడు.

"నేను-నేను మిమ్మల్ని బాధపెట్టానా! క్షమించండి!" దగ్గుత్తికతో అంది

గోపాలం వచ్చి శాంత పక్కగా కూర్చున్నాడు.

"బాధా! నన్నా! నాకు బాధపడే హక్కుకూడా వుందా శాంతా! నిన్ని బాధ పెట్టినందుకు నాకు సిగ్గనిపిస్తోంది.."

"నేను-నేను మీ కిష్టంలేందే ఏ పనీ చేయను."



"అలాంటి మాటలే అనొద్దు. నీ కిష్టమైన పని నాక్కూడా యిష్టమే! యిక దేనికి నన్ను అడగవద్దు."

శాంత విచిత్రంగా తలెత్తి అతనివైపు చూసింది.

శాంత వూహించినట్టు గోపాలం కళ్ళలో వ్యంగ్యంకాని, నిరసనకాని, బాధకానీ కన్పించలేదు. బలవంతంగా కూడతీసుకున్న సహనంలాంటిది కన్పించింది.

తహసీల్దార్‌గారి యింట్లోవంట చేయడం మొదలుపెట్టింది. రోజులు వేగంగా గడిచిపోతున్నాయి ఉదయం గోపాలం కంటే ముందుగా లేచిన శాంత 8 గంటలకల్లా ఇంట్లో పనంతా ముగించుకుని వెళ్ళిపోయేది. తిరగి 1 గంటికి యింటికి వచ్చేది. మళ్ళీ 3 గం.కి వెళ్ళి, రాత్రి 7-8 మధ్య తిరిగి వచ్చేది. ఈ లోపల పిల్లలకి కావల్సిన అవసరాలు గోపాలం చూసేవాడు.

శాంత ఆ యింటావిడని ముందే జీతం అడిగి తీసుకోడంతో అనుకున్నంత యిబ్బంది పడలేదు. శాంత అడ్వాన్స్‌గా అడిగితెచ్చిన డబ్బుతో చేసిన వంట తినాలంటే గోపాలానికి ఎలాగో వుండేది. నోట్లోకి అన్నం వెళ్ళేదేకాదు. చాలాసార్లు కేవలం శాంత తృప్తికోసం ఎంగిలిపడి లేచినా, అతనికి పస్తులున్నట్టుగానే వుండేది.

గోపాలం యీ మధ్య బైట తిరగటం కూడా తగ్గించుకున్నాడు. కాలినడకని తిరిగే ఓపికలేదు. బస్సుమీద పోవాలంటే ఛార్జీలు వేస్ట్ అనిపించేది.

సంసారంకోసం శాంత తనకు తోచినట్లుగా శ్రమపడుతున్నా, పిల్లలకోసం, శాంతకోసం, గోపాలం బలవంతంగా అభిమానం చంపుకుని సర్దుకుపోతున్నా, యిరుగూ-పొరుగూకి మాత్రం యీ సంసారం చూస్తే హేళనగా, నిరసనగా వుండేది.

భార్య కష్టపడి చాకిరీ చేస్తుంటే తిని కూర్చుంటున్న మగమహారాజు అన్నట్లు చూసేవాళ్ళు. వాళ్ళు అనుకుంటున్నారో లేదో ఆ దేముడికే తెలియాలి. కానీ వాళ్ళు తప్పకుండా అలా అనుకుంటారని గోపాలం నమ్మేవాడు. దానితో అతనికి చీమలూ, జెర్రులూ పాకినట్టు వుండేది. దానికితోడు గోపాలం వాళ్ళున్న యింట్లో గదిలో కూర్చుంటే ఎదురుగా చిన్న అందమైన మేడ వుండేది. అందులో అతను ఏదో ప్రయివేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. భార్య, భర్త, ఒకే ఒక పిల్ల. ఆ పిల్ల

ఎడ్వర్టయిజ్‌మెంట్ బేబీలా బాబ్ చేసిన జుట్టుతో ఆరోగ్యంగా, ముద్దుగా, వుండేది. వాళ్ళని చూస్తుంటే ఈ ప్రపంచంలో ఐశ్వర్యం, ఆనందం కొ మాత్రమే పరిమితం సుమా అనిపిస్తుంది.

చాలాసార్లు గోపాలం పార్కునుంచో, బజారునుంచో శాంతనూ తీసుకువస్తుంటే ఆ చిన్నపిల్లని తీసుకుని కారులో వెళుతూ వాళ్ళు ఎదురయ్యే

గోపాలానికి గుండెల్లో ఒక్కక్షణం. ఈర్ష్యలాంటిదేదో భగ్గుమనేది. అది యీర్ష్యకూడా కాదు. ఆకలితో దహించుకుపోతున్న వాళ్ళకి ఎదురుగా పంచభక్ష్య పరమాన్నాలతో కడుపునిండా తింటుంటే పడే వేదన అది.

కారు గోపాలాన్ని దాటిపోతుంటే అతను అప్రయత్నంగా గోపా చూసేవాడు. గోపాలానికి ఆ చూపులు గుచ్చుకుంటున్నట్టుగా అనిపి అసలెవరైనా తనవైపు చూస్తే గోపాలానికి ఎక్కడలేని చిరాకూ వస్తుంది.

శాంత వంటచేయటానికి వెళ్ళడంతో గోపాలం యింట్లో వుండేవా రోజు తహసిల్దార్‌గారి యింటికి బంధువులు వచ్చారుట. శాంత ఉదయం వెళ్ళింది. గోపాలం తనే అన్నం వండి పిల్లలకి పెట్టాడు. శాంతకి జలుబుచేసింది. రాత్రి కూడా సరిగ్గా నిద్రపోలేదు. దగ్గుతూ, తుమ్ముతూ మాటికి లేస్తూనేవుంది. ఈ పూటకి వెళ్ళవద్దనీ వారించాలనుకున్నాడు బంధువులు వచ్చారని శాంత రోజుకంటే ముందు వెళ్ళింది. 12 గంటలకి శాంత పిల్లలు అన్నం తిన్నారని గోపాలం చెప్పగానే నిట్టూర్పు విడిచి కళ్ళలో కదులాడిన కృతజ్ఞత అతను గమనించకపోలేదు.

శాంత పదినిముషాలు వుండి హడావుడిగా వెళ్ళిపోయింది. మళ్ళీ వచ్చింది. ఎప్పుడూ లేంది యింటితలుపులు లోపలవేసి వున్నాయి. శాంత తట్టింది. ఈ వేళప్పుడు నిద్రపోయే అలవాటు గోపాలానికి లేదు.

శాంత తలుపు తట్టగానే గోపాలం పలికేడు. వెంటనే వచ్చి తలుపు

"తలుపులు వేసి వుంటే నిద్రపోతున్నారేమో అనుకున్నాను" అంది



లోపలికి వచ్చి వంటయింట్లోకి అడుగుపెట్టిన శాంత స్థాణువులా నిలబడి పోయింది. అక్కడ పైప్ దగ్గర బకెట్‌లో బట్టలు తడిసి వున్నాయి. శాంత చీరకు గోపాలం సబ్బు పెడుతున్నట్టున్నాడు మధ్యలో లేచి వచ్చినట్టుగా సగం సబ్బు పెట్టిన చీర కనిపించింది.

శాంత కళ్ళు పెద్దవిచేసి ఆ చీరవైపు గోపాలంవైపు మార్చి మార్చి చూసింది. గోపాలం నవ్వు తెచ్చిపెట్టుకుంటూ అన్నాడు

"బట్టలన్నీ మాసివున్నాయి. నీకు ఒంట్లో బాగాలేదు. ఇంట్లో వూరికే కూర్చుని ఏం చేస్తున్నాను. అందుకని గోపాలం మధ్యలోనే ఆగిపోయాడు. కారణం అప్పటికే శాంత కళ్ళనిండా గిర్రున నీళ్ళు తిరిగాయి.

"పాపిష్టిదాన్ని! మీరు వద్దంటున్నా వినకుండా వచ్చి - మిమ్మల్ని ఎంత బాధపెడ్తున్నండి!" అంది.

"అదేంమాట శాంతా! నా బట్టలు యిన్నిరోజుల నుండి నువ్వు ఉతకటం లేదా? నీకు ఒంట్లో బాగా లేదని ఒక్కరోజున నేను ఆ పని చేస్తే తప్పా!"

"మీకు పుణ్యం వుంటుంది. అలాంటి మాటలు అనకండి!" శాంత ఏడవసాగింది.

శాంతని ఓదార్చేసరికి గోపాలం తలప్రాణం తోకకి వచ్చింది. శాంత ఏడుస్తుండగానే రాధ లోపలికి వచ్చింది.

"అమ్మా ఎందుకే ఏడుస్తున్నావు?" అంటూ ఆరాలు మొదలుపెట్టింది.

ఆ ఆదివారం తహసిల్దారుగారి యింట్లో డిన్నర్ అయింది. అంతక్రితం రోజుముందే శాంత స్వీట్స్ చేయాలని, ఉదయం వెళ్ళి రాత్రి 10 గంటలకి వచ్చింది. ఉదయం నుంచి పొయ్యిదగ్గర వుండంగా ఏం తినబుద్ధీ కాలేనని భోజనం చేయలేదు. ఈ కొద్దిరోజుల్లోనే శాంత చిక్కినట్టు స్పష్టంగా తెలుస్తుంది.

బలవంతంగా తనవెంట బయలుదేరి వచ్చినందుకు భర్తకి ఎలాంటి యిబ్బంది కలగకూడదని శాంతపడుతున్న తాపత్రయం చూస్తే గోపాలం గుండెలు

ద్రవిస్తున్నాయి. అక్కడికీ ఎన్నోసార్లు చెప్పాడు. శాంతా! ఎందుకంత బాధ పడతా
నీ మెడలో నేను తాళి కట్టినప్పుడు నా వెంట వుండే హక్కు నీకు లేదా!
నాతో తీసుకురావడానికి నేను చేసిన ఘనకార్యం ఏమీలేదు."

కానీ ఈ మాటలేవీ శాంత తలకి ఎక్కేవికావు. అతని గుండె
తలదాచుకుంటూ "ఏమోనండి! ఆ హక్కులు, అధికారాలు నాకు తెలియవు.
మీ మెడలో గుదిబండలా అయ్యానని మీరు అనుకుంటే చచ్చిపోయినట్టే
అనేది.

గోపాలం అప్యాయంగా శాంత బుగ్గలు నిమిరేవాడు.

"కాదు శాంతా! నువ్వు సరిగ్గా ఆలోచిస్తే నేనే నీ మెడకు గుదిబండ
అయినట్టు తెలుసుకుంటావు."

"ఛీ! ఛీ! నేను అలా అనుకుంటానా! అసలు ఏ ఆడపిల్లయినా
గుదిబండగా భావిస్తుందా ఎక్కడైనా!"

"ఏమో! నాలాంటి అసమర్థుడైతే ఎందుకనుకోగూడదూ?"

"మాటి మాటికి ఆ మాట అంటారేమిటి?" శాంత కోపంగా చూసింది

"తప్పేముంది శాంతా! సాటి మనుషులంతా అనే మాట నేను అంటున్నా
గోపాలం సీరియస్‌గా అన్నాడు.

ఆ విధంగా ఆ దారిద్ర్యంలోనే ఒకరికి ఒకరు ధైర్యం చెప్పుకుంటూ
సానుభూతి చూపించుకుంటూ ఇద్దరూ కొన్ని క్షణాలైనా ఆనందంగా గడుపు
ఆ తృప్తితో బ్రతకటానికి ప్రయత్నించసాగారు. కష్టాలు కలకాలం వుండవు!
నాపచేను పండక మానదు! ఎప్పటికైనా మనం కూడా అందరిలా బ్రతకక
అని శాంతకి దృఢమైన నమ్మకం. కానీ ఆ నమ్మకం గోపాలానికి లేదు
రోజుల్లో మనిషిగా బ్రతకాలంటే ఏవేవి కావాలో అవి తనకెప్పటికీ దొరకవని
విశ్వాసం.

ఆదివారం ఉదయం శాంత తహసిల్దార్‌గారి యింటికి వెళ్ళింది.



పిల్లలకు అన్నం తినిపించి గోపాలం కూర్చున్నాడు. రెండు మూడు రోజులనుంచి అతని మనసులో మరీ తీవ్రమైన మధన మొదలైంది. ఈ విధంగా వుద్యోగాలకోసం చూస్తూ పోవడం కేవలం స్వాతివానకోసం చూసినట్టే వుంటుంది. ఏదయినా చేయాలి. యింకేదయినా సరే! కానీ యింకా ఏదీ అన్నదే అతను నిర్ణయించుకోలేకుండా వున్నాడు. టైలరింగ్ షాపు పెట్టడమా? లేక యింకెక్కడికైనా వెళ్ళిపోయి లాండ్రి ఓపెన్ చేయటమా? యీ పస్తులు, యీ దారిద్ర్యం, ముఖ్యంగా భార్య కష్టపడి తెస్తుంటే కూర్చుని తింటున్నాడు అనే ఆరోపణ వీటినుండి తప్పించుకోకపోతే ఊపిరాడనట్టుగా వుంది.

యిరుగూ, పొరుగూ అతను నడుస్తుంటే వెనకనుంచి గుసగుసలాడటం, ఎదురుగా వస్తుంటే చటుక్కున మాటలు ఆపివేయటం యివన్నీ అతన్ని కణకణలాడే నిప్పుల మధ్యకు తోసినట్టుగా వున్నాయి.

కిటికీ దగ్గర పరధ్యానంగా ఆలోచిస్తూ కూర్చున్న గోపాలం గుమ్మంవైపు, "ఈ యిల్లే తాతయ్యా!" అన్న రాధ కంఠస్వరం విని ఉలిక్కిపడ్డాడు.

అతని కళ్ళు గుమ్మంవైపు తిరిగేసరికి రాధ, రాధచేయి పట్టుకుని మామగారు లోపలికి వచ్చారు.

గోపాలం లేచి నిలబడ్డాడు. ఒక్కక్షణం అతనికి ఆయనతో ఎలా మాట్లాడాలో, ఎలా మర్యాద చేయాలో తోచలేదు.

ఆయన చేత్తో పుస్తకంతో కిటికీ దగ్గర కుర్చీలో కూర్చుని లేచిన అల్లుడిని ఒక్కసారి నఖశిఖ పర్యంతం చూశాడు.

ఆ చూపులకి చిత్రమైన శక్తి వుంది. గోపాలం ముడుచుకుపోయినట్టు అయ్యాడు.

"ఊఁ! అమ్మాయి ఎక్కడా?" అన్నాడు.

గోపాలం గతుక్కుమన్నాడు.

గోపాలం చెప్పటానికి తటపటాయిస్తున్న సమాధానం రాధ చెప్పేసింది.

"తాసిల్దారుగారింటికి వంట చేయటానికి వెళ్ళిందని చెప్పానుగా తాతయ్యా

గోపాలం మామగారు తీక్షణంగా, అసహ్యంగా, నిరసనగా అల్లుడి వైపు చూశాడు.

"నువ్వు కూర్చో తాతయ్యా, నేను అమ్మని పిలుచుకువస్తాను" అంది పరుగెత్తబోతూ.

"రాధా!" ఉరిమినట్టు పిల్చాడు గోపాలం.

రాధ ఆగిపోయింది. బిక్కమొహంతో తండ్రివైపుచూసింది.

"నోరు మూసుకొని అవతలకి వెళ్ళు." కసిరాడు.

మామగారు కల్పించుకున్నారు.

"ఊఁ! చిన్నపిల్ల మీదనా నీ ప్రతాపం అంతా. రాధా! వెళ్ళు, వెళ్ళి అమ్మను తీసుకురా."

రాధ వెళ్ళాలో మానాలో తెలియనట్టు ఆగిపోయింది.

యింతలో శాంతే సమస్యని తీర్చేస్తున్నట్టు లోపలికి వచ్చింది. లో అడుగుపెట్టిన శాంత తండ్రినిచూడగానే ఒక్కక్షణం నిర్విణ్ణురాలయినట్టు పోయింది.

తండ్రి కూతురు ఒక్కసారి ఒకళ్ళని ఒకళ్ళు చూసుకున్నారు. శాంత గిన్నెలున్నాయి!

తహసిల్దారుగారు గోపాలానికి, శాంతకి ఒక పూట అన్నం ఇస్తారు. అక్కడ తినదు. ఇంటికి తీసుకువచ్చి అందులో కూరంతా పిల్లలకి తీసి పచ్చడో వేసుకుని తను తినేస్తుంది.

శాంత కళ్ళు రెపరెపలాడినాయి.

"ఎప్పుడు వచ్చారు నాన్నా!" అంది అడగలేక అడుగుతూ. ఆయన మాట వినిపించుకోనట్టే అన్నాడు.



"ఊ! చివరికి నువ్వుచేస్తున్న నిర్వాకం యిదన్నమాట! యిలాంటి పనిచేయడానికి నీకు బుద్ధి ఎలా లేకపోయింది? చేయించటానికి నీ మొగుడికి సిగ్గెలా లేకపోయింది?" ఛర్రుమన్నటు అడిగాడాయన.

గోపాలం ముఖం ఎర్రబడింది.

శాంత భయంగా భర్తవైపు చూసింది.

ఆయన గొంతు చిన్నదేం కాదు. అందులో, ఒక ఆవరణలో పది కాపురాలు వున్న స్థలం అది.

"నా కడుపునబుట్టి యిలాంటి అప్రతిష్టపు పనిచేస్తావా, యీ మాత్రం దానికేనా యింట్లోంచి వచ్చేశావు!" అల్లుడి వైపు తిరిగి అన్నాడు. "భేష్! యిందుకేనన్నమాట! ఉద్యోగం దొరికిందని అబద్ధం ఆడి దాన్ని యింట్లోంచి తీసుకువచ్చావు? ఈ రోజు భార్యని వంట చేయడానికి పంపావు! రేపు పిల్లల్ని అడుక్కు తింటానికి పంపుతావు! నీలాంటి చేతకాని చవటకి భార్యాపిల్లలు అవటం వాళ్ళ ఖర్మ! నీలాంటి దౌర్భాగ్యుడికి పిల్లనివ్వడం నా రాత!" అంటూ శాంతవైపు తిరిగి. "ఇప్పటికి చేసిన నీ నిర్వాకం చాలు. నడు ఇంటికి" అన్నాడు.

రెండురోజుల క్రితం తహసిల్దార్‌గారి దూరపుబంధువు అయినా ఒకాయన ఇంటికి వచ్చి అక్కడ వంట చేస్తున్న శాంతని చూసి నిశ్చేష్టుడై వెంటనే వెళ్ళి ఆయనకి యీ వార్త వినిపించాడు. అప్పటినుంచి ఆయనకి ఒంటికి కారం రాసుకున్నట్టు అయింది. సరాసరి బైలుదేరి వచ్చాడు. గేటు బైట ఆడుకుంటున్న రాధ బైట నిలబడే తాతగారికి యింటి విషయాలన్నీ చెప్పేసింది.

యిటు ఏడుతరాలు, అటు ఏడుతరాలు పరువు ప్రతిష్టలకి ప్రాణాలు అర్పించిన వంశం ఆయనది. ఫలానా వారి అమ్మాయి వంటలు చేసుకుని బ్రతుకుతోంది అని అందరూ చెప్పుకుంటున్నారని తెలియగానే ఆయనకి గంగ వెర్రులు ఎత్తింది. ఆ కోపం, యీ కోపం అంతా అల్లుడిమీద విరుచుకుపడింది. అందుకే తన మనసులో అతనిపట్ల వున్న అసహ్యం బైటపెట్టడానికి ఆయన వెనుదీయలేదు. గోపాలాన్ని అనడానికి సమయానికి సరైన మాటలు చాలడంలేదు అనిపించింది యింకా.

శాంత కళ్ళనీళ్లు నిగ్రహించుకోటానికి విశ్వప్రయత్నం చేస్తోంది.

గోపాలం కంఠం పెగుల్తూ వున్నట్లుగా మాటలు వచ్చాయి. "విన్నావుగా! యిప్పటికైనా నీ దురదృష్టం తెలుసుకో! నువ్వు వెళ్ళటానికి అభ్యంతరం లేదు. నాలాంటి అప్రయోజకుడికి భార్యగా వుండి యీ పడేకంటే, సమర్థుడైన మీ నాన్న దగ్గర వుండటమే మంచిది."

శాంత క్రిందకి చూస్తూ నిలబడింది.

ఇంతలో బాబుకూడా బయటనుంచి వచ్చాడు. తాతగారిని చూడగానే ఎక్కాడు.

శాంత తండ్రి మనుమడిని ఎత్తుకుని, రాధ చెయ్యి పట్టుకుని కూతు చూస్తూ అన్నాడు. "బట్టలు సర్దుకో! నేను వెళ్ళిరిక్షా తీసుకువస్తాను, మీ అ ఈ అదృష్టం తెలియదు. తెలిస్తే యీ సరికి మంచం పట్టివుండేది. ఛీ! ఛీ! నిన్ను పంపిస్తే యింకా బాధ్యత తెలిసివస్తుందని అపోహపడ్డాను. పా చేత చాకిరీ చేయించి తింటూ కూర్చుంటాడని అనుకోలేదు." ఆయన బయటకి వెళ్ళాడు. పిల్లలు కూడా ఆయనవెంటే వెళ్ళారు.

"ఊ! బట్టలు సర్దుకో!" అన్నాడు గోపాలం హెచ్చరిస్తున్నట్టుగా.

"నేను వెళ్ళను. ఇక్కడనుంచి నా కంఠంలో ప్రాణం వుండగా ఎక్కడికీ వెళితే అందరి ఆడపిల్లల్లా భర్తతోపాటు గౌరవంగానే వెళ్తాను. మీరే చెప్పా నా మెడలో మీరు తాళి కట్టారు. కాబట్టి మీతో వుండే హక్కుందని, ద నన్ను వెళ్ళమని అనకండి." ఎంతో కష్టం మీద ఈ మాటలు అన్న శాంత, ఏడుపును ఆపుకోలేనట్లు అక్కడినుంచి వెళ్ళిపోయింది.

గోపాలం చిత్తరువులా నిలబడ్డాడు!

శాంతకి తనపట్ల విరక్తి కలిగించాలంటే తను కఠినత్వంతెచ్చి పెట్టు కనీసం అదికూడా చేయలేని తన బలహీనతకి తనమీద తనకే అసహ్యం



పది నిముషాల్లో ఆయన ఆటోరిక్షా తీసుకువచ్చాడు. శాంత రానని స్పష్టంగా ప్పింది.

ఆయన మండిపడ్డాడు.

"నీ ఖర్మ నువ్వు అనుభవించు. పిల్లల్ని మాత్రం యీ నీచపు పనులు నేను యనివ్వను. నువ్వువస్తే వాళ్ళకి కనీసం తల్లి అయినా వుంటుంది. రానంటావా! ! ఆ తల్లికూడా లేదనుకుంటాను. పిల్లలు కావాలనుకుంటేరా!"

ఆయన పిల్లల్ని తీసుకుని వెళ్ళిపోయాడు.

చిత్రంగా పిల్లలుకూడా తాతగారితో వెళ్ళటానికి ఉబలాటపడ్డారు. యింటికి ళ్ళిపోతున్నాం అంటే వాళ్ళకి సంతోషంగా అనిపించింది. గోపాలానికి వాళ్ళని రి యివతలకి తీసుకువచ్చే ధైర్యం లేకపోయింది.

ఆ రాత్రి శాంత-గోపాలం యిద్దరూ నిద్రపోలేదు.

శాంత మర్నాడు వంట చేయటానికి వెళ్ళింది. యిరుగూ-పొరుగూ రాత్రి రిగిన గొడవ విన్నట్టున్నారు. గోపాలం వెడుతుంటే కుతూహలంగా, ఆసక్తిగా డసాగారు.

పక్కింటి వదినగారు, ఎదురింటి పిన్నిగారు, శాంతని పిల్లలు ఎక్కడికి వెళ్ళారని తెలియనట్లు అడిగారట. తండ్రి తీసుకువెళ్ళాడని శాంత చెప్పిందట!

రెండురోజులు గడిచినాయి! తహసిల్దార్‌గారి భార్య పురిటికి వెళ్ళింది. ఉన్నది యన ఒక్కడే! శాంతకి అట్టే పనికూడా లేదు. త్వరగానే యింటికి వచ్చేసేది. ంతరోజులు లేని హుషారు తెచ్చిపెట్టుకున్నా శాంతకి పిల్లలు లేనిలోటు లవంతంగా భరిస్తున్నట్లు వాడిపోయిన ఆ ముఖమే చెబుతోంది.

అక్కడికి గోపాలం అనునయంగా, శాంతని వెళ్ళి పిల్లల్ని తీసుకురమ్మన ని, కనీసం చూసయినా రమ్మనమని చెప్పాడు. శాంత వినలేదు, "ఊహు! కు వుద్యోగం దొరికితేనేగాని నేను ఆ యింట్లో అడుగుపెట్టను. నాన్నకి కన్నబిడ్డ

కష్టపడుతోందన్న బాధకంటే, ఆయన పరువు పోయిందన్న వ్యథేఎక్కువగా
మనం నిలుపుకోవాల్సింది బంధుత్వం కాదు, ఆయన పరువు."

గోపాలానికి అర్థమైంది!

శాంత తనకు ఉద్యోగం దొరికితేనేగాని యిక్కడ నుంచి వెళ్ళదు.
పిల్లలు ఏం బెంగపడుతున్నారో! ఆ రోజు సరదాపడి వెళ్ళారు కానీ
తల్లికోసం మారాం చేయకుండా వుంటారా!

గోపాలానికి ఉరితాడు కంఠానికి మెల్ల మెల్లగా బిగుసుకుంటున్నట్లుగా
ఎంత తిరిగినా ఎక్కడా ఎలాంటి ఏ చిన్న వుద్యోగమూ దొరకలేదు.
వుద్యోగం లేదన్న బాధ ఒక్కటే! యిప్పుడు దాన్ని పెనవేసుకుని కొత్త
మరికొన్ని!

గోపాలం చివరికి సున్నపుగానుగ వేసేచోట రోజు కూలీగా చేరా
సున్నం ఘాటు అతనికి పడలేదు. మొదటిరోజుకే కళ్ళుమంటలు,
దగ్గు వచ్చాయి. శాంత అదివద్దు మానేయమని హోరాహోరి పోట్లాడింది.
వినలేదు. ఉన్నదాంట్లోనే తినవచ్చుననే, శాంతని ఆ వంటపని మానేయమ
నాలుగురోజుల్లో నెల అయిపోతుంది. జీతం తీసుకుని మానేస్తానంది.

గోపాలానికి బట్టలమీద, తల దువ్వుకోవటంలో శ్రద్ధ నశించింది.
చేసుకోవాలంటే విసుగు అనిపించేది. మాటి మాటికి, 'నీచేత
చేయించినవాడు రేపు పిల్లల్ని అడుక్కుతినమని కూడా పంపిస్తాడు' అన్న
మాటలు చెవుల్లో ఖంగుమనేవి. తనలాంటి వాళ్ళకి అసలు పెళ్ళి
హక్కులేదు. చేసుకున్నా పిల్లల్ని కనే హక్కు అసలేలేదు. తను చేసినవన్నీ
గోపాలంలోవున్న అభిమానం అతన్ని దహించి వేయసాగింది. మనిషి జీవిత
యిచ్ఛ నశించినట్లు తయారయ్యాడు.

గోపాలం ఆరోజు చీకటిపడిన తర్వాత యింటికి వచ్చాడు. ఇంటికి రా
అతనికి వేదనగావుంది. పిల్లలు లేని యిల్లు అతనికి స్మశానంలా



శాంత వంటపని చేస్తేనేం? తను-శాంత, పిల్లలు ఆ దరిద్రంలోనే ఒక రకమైన హాయిని, శాంతిని అనుభవించారు. రాక్షసుడిలా వచ్చిన మామగారు తన పరువు ప్రతిష్ఠలు పేరుతో ఆ శాంతిని నాశనం చేశాడు.

ఆ రోజు ఆయన రగిల్చిన అవమానపు అగ్ని గోపాలం గుండెల్లో యింకా మండుతూనే వుంది.

గోపాలం తలుపులు తెరిచి వచ్చి యింట్లో కూర్చున్నాడు. ఆలోచనల వేడి సున్నపుఘాటు కలిసి అతని తలని పగలగొడ్తున్నాయన్నంత తీవ్రంగా నెప్పిని తెప్పించాయి. తలవంచుకుని కూర్చున్నాడతను. ఈ రోజు శాంతకి జీతం వస్తుంది. రేపు వెళ్ళి పిల్లల్ని తీసుకురమ్మనమని చెప్పాలి. లేకపోతే తనే వెళ్తాడు. తన పిల్లలు దొంగలవనీ, అడుక్కు తిననీ, ఖూనీలు చేయనీ! తనదగ్గరే వుంటారు.

గోపాలానికి యీమధ్య రెండు మూడు రోజులనుంచి ప్రతి చిన్న విషయానికి పూరికినే ఆవేశం పొంగులా వస్తోంది! ఎంత సహనంతో బలవంతాన అదిమి పెట్టినా ఆవేశం ఏకాస్త చిన్నకారణం దొరికినా దెబ్బతిన్న పాములా బుస్సున్న పైకిలేస్తోంది.

తల వంచుకుని, శాంత రాకకోసం ఎదురుచూస్తూ, ఆలోచిస్తున్న గోపాలం తలుపు చప్పుడవటంతో, తలెత్తి చూశాడు! శాంత గాలిదుమారంలా లోపలికి వచ్చి చటుక్కున తలుపులు వెనక మూసింది.

"శాంతా!" గోపాలం దిగ్గున లేచి నిలబడ్డాడు!

అతని కళ్ళు పత్తికాయల్లా అయినాయి.

కారణం శాంత చిగురుటాకులా కంపించిపోతోంది జాకెట్ చిరిగివుంది. తల రేగివుంది! కళ్ళు వేటగాడిని చూసిన లేడికూనలా బెదిరిపోతున్నాయి.

"ఏమండీ!" మంచులో బిగుసుకుపోయిన కంఠంలా ఆర్తనాదంలా పిలిచింది.

గోపాలం ఒక్క అంగలో శాంత దగ్గరగా వచ్చాడు.

శాంత అతని గుండెల్లో యిమిడిపోయింది.

"ఏమిటిది శాంతా ఏమైంది?"

అప్పటికే అతని గుండెల్లో సప్తసముద్రాలు ఘోషిస్తున్నాయి. జ కూడదనిదేదో జరిగిందని అనిపిస్తోంది.

శాంత వెంటనే ఏం చెప్పలేకపోయింది. తీవ్రంగా భయపడిపోయి వెన్నెముక మాటి మాటికి జలదరించసాగింది.

గోపాలం అరచేత్తో శాంత వెన్ను మీద రాచాడు.

కొద్దిసేపటి తర్వాత భయం కాస్త తగ్గగా, శాంత చెప్పలేక చెప్పింది

"ఏమండీ! ఆయనేనండీ! తహసిల్దారు. తండ్రిలాంటివాడు అనుకున్నా పెద్దవాడి మనసులో యింత దుర్బుద్ధి వుందనుకోలేదండి. ఎప్పుడూ అమ్మా అని పిల్చేవాడు. ఆయన భార్యవుండగా కన్నెత్తి చూసేవాడు కూడాగాదు రోజు-ఈరోజు సాయంత్రం భోజనానికి ఎవరో వస్తారని చెప్పివుండమంటే అనుకున్నాను. తర్వా-తర్వా-తర్వాత-"

గోపాలం శాంతనోరు మూసేశాడు. "చాలు శాంతా! చాలు! యింకేం చెప్ప అన్నాడు. శాంత కొద్దిసేపయిన తర్వాత ఏడుస్తూ అంది "యీరోజు ఏం జరగబ యిలా బైటపడ్తాననుకోలేదు. నాకెంత భయం వేసిందని! ఏదయినా అయితే నేను బ్రతకగలిగేదాన్నా!"

శాంత శరీరం జలదరించింది.

కొద్దిసేపయింతర్వాత గోపాలం శాంతని లేచి బట్టలు మార్చుకుని వేసుకోమని కోరాడు.

శాంత తిరిగి వచ్చేసరికి గోపాలం అక్కడలేదు.

గోపాలంలో చాలా రోజులునుంచి బిగబట్టుకుంటున్న ఆవేశం, అభిమా రోషం, ఉద్రేకం ఒక్కసారిగా గొలుసులు తెంపుకున్నాయి. అతని మన



క్రూరమృగాలు పరుగెత్తుతున్న అడివిలా అయింది. యుక్తాయుక్త విచక్షణాజ్ఞానం నశించింది. శాంతమీద జరిగిన అత్యాచారం వినగానే అతని సహనం నామరూపాలు లేకుండా ఎగిరిపోయింది. దెబ్బతిన్న సింహం, దెబ్బకొట్టిన వాడిమీదకి వురుకుతున్నంత వేగంగా అతను తహసిల్దార్‌గారి యింటికి వెళ్ళి తలుపులు తట్టాడు.

ఆయన్ని గోపాలం ఎరుగును. దూరం నుంచి రెండు మూడుసార్లు చూశాడు.

ఆయనే వచ్చి తలుపులు స్వయంగా తీశాడు. ఎదురుగా మాసినబట్టలతో, పెరిగిన గడ్డంతో, చింతనిప్పులా వున్న కళ్ళతో నిలబడిన గోపాలాన్ని చూసి ఆయన ఎవరో పిచ్చివాడు అనుకున్నాడు. ఆ తర్వాత అతను శాంతభర్త అని తెలుసుకున్నాడు.

తెలిసిన తర్వాత భయపడలేదు. పిచ్చివాడయితే భయపడాలి. మామూలు వాడయితే ఎందుకు?

'ఏమిటి' అన్నాడు నిర్లక్ష్యంగా.

గోపాలం సమాధానం చెప్పలేదు.

యింకొకసారి ఆయన రెట్టించబోయాడు.

యింతలో ఆయన చెంప ఛెల్లుమంది. ఒక్కక్షణం కళ్ళముందు ఆ సమయం గిర్రున తిరిగినట్టయింది.

ఆయన తనని తాను సంబాళించుకునేలోపలే గోపాలం ఆకలిగొన్న క్రూరమృగంలా ఆయనమీద కలబడ్డాడు.

వయసు ఎక్కువేవున్నా, రోజూ వ్యాయామం మంచి ఆహారంతో శరీరాన్ని జాగ్రత్తగా, శ్రద్ధగా కాపాడుకునే ఆయన అవడంవల్ల గోపాలం యువకుడైనా ఆ ధాటికి తట్టుకుని ఎదురు కలబడ్డాడు.

రెండు నిముషాలు యిద్దరికీ భయంకరమైన పెనుగులాట జరిగింది. యింతలో నౌకరు కుర్రాడు పరుగెత్తుకువచ్చాడు. అతనుకూడా ఆయనకి సాయం

రావటంతో గోపాలాన్ని క్షణంలో అయన జయించి, తాడు తెమ్మని కాళ్ళు చే
కట్టేశాడు.

ఆయన బుర్ర వేగంగా పనిచేసింది. ఎలాగైనా యీ గొడవ బై
రాకమానదు. నలుగురిలో తన పరువుపోయే ప్రమాదం వుంది.

అందుకే వెంటనే పోలీసులకి ఫోన్ చేసాడు. వాళ్ళు వచ్చేసరికి యిన
తెరిచివుంచాడు. కొన్ని నగలు చెల్లా చెదురు చేశాడు.

పోలీసులు రాగానే గోపాలాన్ని చూపిస్తూ యితను మా యింట్లో వంట
భర్త అని, ఆ అమ్మాయి నమ్మించి భర్తద్వారా యిలా ద్రోహం తలపెట్టిందని,
ఆడపిల్ల కష్టంలో వుందని, తను తన భార్య సానుభూతిగా అడిగిన దా
ఎక్కువే జీతం యిచ్చి చూసినందుకు యిది ప్రతిఫలం అయిందని చె
గోపాలాన్ని ముందు నౌకరు చూశాడని, తర్వాత తనుకూడా చూసి పరు
వచ్చానని యిద్దరూ కలిసి అతన్ని బంధించామని అన్నాడు. నౌకరు క
యజమాని చెప్పింది అక్షరాలా నిజమని వత్తాసు పలికాడు.

గోపాలం అరెస్టు అయ్యాడు.

తహసీల్దారుగారు చెప్పిన మాటల వెనుక అసలు సత్యం స
చేయబడింది. అందరూ నిజమేనని నమ్మారు. అందుకే గోపాలం పూర్వ
సద్యోగం చేసుకోకుండా యిలా వూరికే వుంటున్నాడు కాబోలు అని న
శాంత ఆ యింట్లో కుత్సితమైన మనసుతో వంటకి చేరిందని, గోపా
దొంగతనానికి వెళ్ళి పట్టుబడ్డాడనీ నిర్ధారణ అయిపోయింది. శాంత జరిగిన
చెప్పాలని చేసిన ప్రయత్నం అరణ్యరోదనే అయింది.

గోపాలం అరెస్టు అయాడన్న వార్త మామగారి పరువు ప్రతిష్ఠలకి
దెబ్బ అయింది.

గోపాలానికి శిక్షపడింది. నలుగురూ ఏమైనా అనుకుంటారేమోనని
తండ్రి లాయరుని పెట్టించాడు. గోపాలానికి శిక్ష తప్పించాలని ఆయన

ప్రయత్నం వృధా అయింది. గోపాలం తనమీద ఆపాదించబడిన నేరం ఒప్పు
కున్నాడు.

గోపాలం జైలుకి వెళ్ళేముందు పదినిముషాలు శాంతతో మాట్లాడాడు.

శాంత అతన్ని చూడగానే బావురుమంది.

"ఎందుకండీ యిలా అబద్ధాలు ఆడారు?"

గోపాలం మాట్లాడలేదు. శాంత అడిగిన దానికి సమాధానం చెప్పలేదు.

వెళ్ళేముందు అన్నాడు.

"శాంతా! నన్ను గురించి మర్చిపో! వెళ్ళేముందు మనస్ఫూర్తిగా చెబుతున్నాను!
నేను జైలునుండి విడుదల అయినా నీ దగ్గరికి తిరిగిరాను! పిల్లలకు నా గురించి
చెప్పకు. జీవితంలో ఓడిపోయిన మనిషిని నేను! నా మూలంగా నువ్వు పిల్లలు
బాధపడటం నాకిష్టంలేదు. నీకు సాటివారిలో కనీసం సానుభూతయినా
దొరుకుతుంది! నా మూలంగా యింతవరకూ నువ్వు సుఖపడిందేమీ లేదు.
యికముందు పడతావన్న ఆశకూడా లేదు. నన్ను మన్నించి మర్చిపో!"

శాంత కళ్ళు పెద్దవిచేసి, చిన్నపిల్లలా చూస్తూ గోపాలం మాటలు ఆశ్చర్యంగా
వింది.

చివరకి తల అడ్డంగా తిప్పుతూ–దృఢంగా అంది.

"మీరు అలా అనకండి. మీరు చెప్పే మాటలు నాకు అర్థంగావు. మీరు
తిరిగి వస్తారు! నేను ఎదురు చూస్తూ వుంటాను.! మీ మనసు మంచిది! అది
నన్ను అన్యాయం చేయదు! బాధపెట్టదు! అన్ని రోజులూ ఒక్కలా వుండవు. భవిష్యత్
మీద నాకు నమ్మకం వుంది. మీరు ప్రపంచం గురించి మర్చిపొండి! నన్నూ,
పిల్లల్నీ మాత్రమే గుర్తుపెట్టుకోండి!"

గోపాలం సమాధానం చెప్పలేదు. అక్కడినుంచి వదిలివెళ్ళిపోతుంటే చెవుల్లో
శాంత మాటలు గింగురుమనసాగినాయి.

"మీరు తిరిగివస్తారు! మీ మనసు మంచిది! అది నన్ను అన్యాయం చే
ఎదురు చూస్తుంటాను. మీ కోసం!"

జీవితం మీద కల ఇచ్చుని చంపేయాలని అతను చేస్తున్న వెర్రి ప్రయ
యీ మాటలు వచ్చి వెల్లువలా ముంచివేయసాగినాయి.

+ + +

# ఆంధ్రయువకుడా! దారి ఇటు

ఆంధ్రదేశంలో ఒక చిన్న పల్లెటూరు అది.

దేశంలో వున్న అన్ని పల్లెటూళ్ళలాగానే అది కూడా ఎలాంటి సౌకర్యం లేకుండా, అక్షరాస్యత లోపించి, డబ్బున్నవాడిదే రాజ్యం అన్నట్టు కలిమితోవున్న వాలుగైదు కుటుంబాలే వూరిని పరిపాలించడం జరుగుతోంది.

లేనివాళ్ళు వున్నవాళ్ళ కనుసన్నలలో మెసులుతూ అలా మెలగలేనివాళ్ళు, వాళ్ళ ఆగ్రహావేశాలకి గురి అయి, ఏదో నెపంమీద నేలమట్టం గావించబడుతూ వున్నారు.

ఆ వూరి చివర ఒక తోట వుంది.

ఆ తోటలో మామిడిచెట్టుకి ఒక వుయ్యాల వేసి వుంది.

దానిమీద ఎనిమిదేళ్ళ అమ్మాయి ముద్దబంతి పువ్వులా, పచ్చగా, బొద్దుగా వుండి చెరుగ్గడ నములుతూ వుయ్యాల వూగుతోంది.

ఆ అమ్మాయి వెనక సన్నగా, రివటలా వున్న పది పన్నెండు సంవత్సరాల కుర్రాడు ఒకతను నిలబడి వుయ్యాలని వూపుతున్నాడు.

వాళ్ళిద్దరూ బావా మరదళ్ళు

ఇద్దరిమధ్యా బంధుత్వంకంటే ఒకే వయసువల్ల కలిగిన చెలిమి బలంగా వుంది.

+ + +

మరోసారి.

ఊరిమధ్యగా చెరువుంది.

అందులో అబ్బాయి యీతగొడుతూ వున్నాడు.

అమ్మాయి మెట్లమీద కూర్చుని అతను నీళ్ళలో రకరకాలుగా చేస్తున్న విన్యాసాలని ఆనందంగా గమనిస్తోంది.

అమ్మాయి దృష్టి వున్నట్టుండి చెరువు మధ్యగా వున్న కలువపూల పై మళ్ళింది. వేలుపెట్టి చూపిస్తూ, "బావా! అవి నాకు కావాలి!" అంది.

అబ్బాయి యీదుకుంటూ వెళ్ళి రెండుచేతుల నిండా తెల్లని ఎర్రని క పూలు కోసి తెచ్చి అమ్మాయికి యిచ్చాడు.

+ + +

ఇంకోసారి యిద్దరూ వూరికి కుడివైపున, బాగా పాతది అయి, శిథి కోట దగ్గర మెట్లమీద కూర్చుని వున్నారు.

అబ్బాయి శిధిలమైన ఆ కోట చరిత్ర, అందులో నివసించినవారి వై గురించి చెబుతున్నాడు.

ఆ రాజుగారు, తెల్లవాళ్ళతో యుద్ధంచేసి, గెల్చిన ప్రతిసారీ భార్యకి రకాలైన కానుకలు తెచ్చేవాడుట.

"బావా! నువ్వుకూడా పెద్దయిన తర్వాత ఏదయినా యుద్ధంచేసి, నా అలాగే కానుకలు తీసుకురావాలి" అంది అమ్మాయి.

"యిప్పుడు అలాంటి యుద్ధాలు లేవుగా, నేను బాగా పెద్దయిన త నీకు మంచి కారు కొనిపెడ్తాను." అన్నాడు అబ్బాయి.

అమ్మాయి కళ్ళు ఆనందంతో మెరిశాయి.

"దానికి రెక్కలుండాలి" అంది.

అబ్బాయి ఫక్కుమని నవ్వాడు.

అమ్మాయి శృతి కలిపింది.

ఇంతలో యింటి నౌకరు రంగడు పరుగెత్తుకు వచ్చాడు.

"బాబూ! మీ రిక్కడ వున్నారా! మీ కోసం యిందాకట్నుంచి వెతుకుతున్నాను. లగెత్తుకురండి యింటికిపోదాం" అంటూ తొందరచేశాడు.

అమ్మాయి, అబ్బాయి చేయి చేయి పట్టుకుని మెట్లు దిగి, ఇంటివైపు వచ్చారు.

ఇంటిముందు జనం మూగి వున్నారు.

ఇంట్లోంచి పెద్దగా ఏడుపులు విన్పిస్తున్నాయి.

అమ్మాయి, అబ్బాయి ముఖాలు చూసుకున్నారు.

చుట్టూ మూగివున్న వాళ్ళని తప్పించుకుని పిల్లలిద్దరూ లోపలికి వెళ్ళారు.

లోపల కుర్రాడి తల్లి అన్నపూర్ణమ్మ ముఖానికి చెంగు కప్పుకుని గుండెలు పగిలేలా ఏడుస్తోంది.

ఆవిడ ప్రక్కనే అన్నగారయిన భూషణం నిలబడి వున్నాడు.

ఏడుస్తున్న అన్నపూర్ణమ్మకి ఎవరో కొడుకు వచ్చిన వార్త విన్పించారు.

తలెత్తి చూసిన ఆవిడ, కొడుకుని కౌగలించుకుని, 'బాబు! రవీ' అంటూ పైన మాటలు పెగలకపోవటంతో బావురుమంది.

ఉప్పు సత్యాగ్రహంలో జైలుకి వెళ్ళిన తన తండ్రి అనారోగ్యానికి గురి అయి మరణించినట్టుగా రవి తెలుసుకున్నాడు.

రాధ ఏడుస్తున్న బావని, మేనత్తని బిక్కముఖంతో చూడసాగింది.

"రాధా! యిలా రామ్మా!" అంటూ తండ్రి భూషణం దగ్గరకు పిలిచి ఆ అమ్మాయి భుజాలచుట్టూ చేయి వేసి దగ్గరకు తీసుకున్నాడు.

భూషణం ఆ వూరికంతటికీ పెద్దమోతుబరి రైతు

రాధ ఆయనకి ఒక్కగానొక్కపిల్ల.

"ఊరుకో అక్కయ్యా, అయిందేదో అయిపోయింది. పిల్లాడిని చూసైనా
తెచ్చుకోవాలి నువ్వు" అంటూ భూషణం అక్కగారిని ఓదార్చాడు.

\+ + +

దినవారాలు అయిపోయినాయి.

ఊళ్ళో రావిచెట్టుక్రింద కూర్చుని నలుగురూ, చనిపోయిన రామయ్య
గురించి నాలుగు రకాలుగా ప్రశంసిస్తూ అనుకోసాగారు.

"ధర్మరాజు! చేయెత్తి దణ్ణం పెట్టాలి" అని ఒకరు.

"ఆయనతోపాటే మన బీదోళ్ళ అండకూడాపోయింది" అని యింకొ

"చల్లని తండ్రి, చేయిచాపి అడగాలే కానీ లేదు అనేమాటే వచ్చేది
అంటూ తలో విధంగా గుర్తు చేసుకోసాగారు.

\+ + +

అదే సమయంలో భూషణంగారు, అక్కముందు శివంగిలా
స్తున్నాడు.

అన్నపూర్ణమ్మకి భర్తపోయిన తర్వాత పడిపోటానికి సిద్ధంగా వు
పెంకుటిల్లు తప్ప యింకేం మిగలలేదు.

"అప్పుడు నేను చెబితే విన్నారా? ఒళ్ళూపై తెలియకుండా గొప్ప
ఖర్చుపెడితే ఏమౌతుంది? యిప్పుడు చెప్పు!

"ఈ దానకర్ణుడు, ధర్మదాత అని పొగిడిన వాళ్ళంతా వచ్చి నీకూ, నీకొ
అన్నం పెడతారా? పసివాడు. కనీసం వాడిముఖం చూసయినా జాగ్రత్త ప
మీరు? పైనుంచి కాస్తగట్టిగా హెచ్చరించానని, నన్ను వెలివేసినట్టు మా యిం
మీరు రాకుండా, నన్ను మీ యింటికి రానివ్వకుండా నాతో మాట్లాడటం మానే
అన్నాడు.

కళ్ళనీళ్ళు కుక్కుకుంటున్న అన్నపూర్ణమ్మ. అన్నగారు విసురుతున్న
అభియోగానికి సమాధానం చెప్పలేదు.



అసలు మొదటినుంచీ భూషణంగారికి, ఆయన బావ అయిన రామయ్యకి
ణం పడేదికాదు. స్వార్థపరుడు అయిన భూషణానికి, నిస్వార్థపరుడైన రామయ్య
పుడూ కంటిలో నలుసులా మెరమెరలాడుతూనే వుండేవాడు. మనసులో
న్నమాటని నిర్మొహమాటంగా మొహంమీద అనేసేవాడు రామయ్య. ఒకే వూళ్ళో
ధ పర్గాలకి నాయకులుగావున్న యీ యిద్దరికీ ప్రత్యక్షంగా కాకపోయినా,
రో రకంగా పట్టుదలలు, విరోధాలూ వుంటూనే వుండేవి. అందుకే అక్కా తమ్ముడూ
యినా, ఆ యింటిమీద కాకి యీ యింటిమీద వాలేదికాదు. పెద్దవాళ్ళమధ్య
లాంటి వైషమ్యంవున్నా, ఇరుపర్గాలవారూ పిల్లలిద్దరినీ ఆపేక్షగానే చూసేవాళ్ళు.
ందువల్ల రాధకి, రవికి మధ్య చనువుకి ఎలాంటి ఆటంకం కలగలేదు.

బావ యీ విధంగా హఠాన్మరణం చెందటంతో భూషణం ప్రాణం కుదుట
పట్టయింది. ఇక ఆయనకి ఆ వూళ్ళో ఎదురు చెప్పేవారుగానీ, అడ్డు నిలిచే
వాళ్ళుగానీ లేనేలేరు.

భూషణం అక్కగారిని, మేనల్లుడినీ తన యింటికి తీసుకువచ్చాడు. అన్న
పూర్ణమ్మ రావటానికి వెనుకంజ వేస్తుంటే, "ఇంకెందుకమ్మా నీకు అనుమానం.
బావతో వచ్చిన వైరం బావతోనే పోయింది. నాకుమాత్రం ఎవరున్నారు
చెప్పు. రాధ పుట్టినప్పుడే నీ కోడలు అని అన్నావు. ఇంకేం, అమ్మాయి నీ దగ్గరికి
కోడలుగా వచ్చేబదులు, అబ్బాయి నాదగ్గరకి అల్లుడిగావచ్చాడు. వాడిని అన్ని
విధాలా, ఏలోటురాకుండా, పెంచి పెద్దచేసి, పైకితెచ్చే బాధ్యత నాది సరేనా"
అన్నాడు.

భూషణం రవి భవిష్యత్‌కి భరోసా యివ్వడంతో, అన్నపూర్ణమ్మ సంకోచం
వదిలి కొడుకుతో తమ్ముడి యింటికి వచ్చింది.

\+ + +

రవి అదే వూళ్ళో హైస్కూలులో చదువుతున్నాడు.

మామూలుగా తన సామాన్యమైన దుస్తులతో, సత్తుక్యారియర్‌లో అన్నం
తీసుకుని స్కూలుకి బైలుదేరిన రవిని, భూషణంగారు చూసి, దగ్గరకు రమ్మని
పిల్చారు.

"చూడు బాబూ! ఇప్పుడు నువ్వు రామయ్య కొడుకువికాదు. భూష మేనల్లుడివి. నువ్వు ఏ పనిచేసినా, ఏమాట మాట్లాడినా, మన అంతస్తుకి తగినట్టు వుండాలి. ముందు ఆ క్యారియర్ తీసుకెళ్ళి అవతల పారేయ్. ష కబురు చేశాను. బట్టలతాను పంపిస్తున్నాడు. వాటిల్లో ఖరీదుగలవి నీ కావాలో చూసుకో. ఆ బట్టలు కుట్టి తెచ్చేవరకూ స్కూలు మానేయ్" అ

రవి నిస్సహాయంగా చూశాడు. అతని అభిమానం గాయపడింది.

మేనమామకి ఘాటుగా సమాధానం చెప్పబోయే లోపల, అన్నపూర్ణమ్మ కొడుకుని రమ్మనమని పిలిచింది.

అతన్ని పక్కకు తీసుకెళ్ళి "మావయ్య చెప్పినట్టు విను బాబూ! అంతా మంచే జరుగుతుంది. నువ్వు బాగా అభివృద్ధిలోకి వస్తావు" అంటూ అనున నచ్చచెప్పింది.

రవి స్కూలుకి వెళ్ళాడు. అతనికి స్టీలు క్యారియర్‌లో అన్నం ప నౌకరు రంగడు అన్నం తెచ్చి, రవి తినే వరకూ వుండి మళ్ళీ క్యారియర్ తీ వెళ్ళాడు.

రవి స్నేహితులైన గోపాలం, మధు రవి అదృష్టానికి అభినంది ఇంకా కొంతమంది యీర్ష్యపడ్డారు.

\+ + +

ఈ పల్లెటూరిలో, ఈ తక్కువ రకం మనుష్యుల మధ్య రవి భుజం రాసుకుంటూ తిరగడం ఏ మాత్రం యిష్టపడని భూషణంగారు, రవిని తీసుకెళ్ళి హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో చేర్పించి, హాస్టల్లో జాయిన్ చేసి తిరిగి వచ్చాడు.

కాలం రెక్కల గుర్రంలా పరుగెత్తింది.

క్యాలెండర్లు గబగబా తిరిగిపోయినాయి.

చూస్తుండగానే పదిహేను సంవత్సరాలు యిట్టే కాలగర్భంలో కలిసిపోయినాయి.

ఈ పదిహేను సంవత్సరాలలో దేశంలో ఎంతో మార్పు వచ్చింది. కొత్తగా లభించిన స్వాతంత్ర్య వాయువులు గట్టిగా పీల్చుకుంటున్నట్టు త్రివర్ణ పతాకం వాడ వాడలా, రెపరెపలాడుతూ ఎగిరింది. ఈ మధ్యకాలంలో, భూషణం గారు యింకా స్థితిమంతుడయ్యాడు. పొగాకులో ఆయనకు ఏటేటా చెప్పలేనన్ని లాభాలు వచ్చినాయి.

ఆయనిప్పుడు ఆ వూరికేకాదు, ఆ చుట్టుప్రక్కల పదిగ్రామాలకి మోతుబరిరైతు. అన్నివిధాలా, ఆయనకి అన్ని వర్గాలతో పరిచయం వుంది. ఏదైనా యిట్టే చేయించగల పలుకుబడికూడా వుంది.

\+ + +

రాధకి యుక్తవయసు వచ్చింది.

రవికూడా పెద్దవాడయ్యాడు.

భూషణంగారు రవిమీద పెట్టిన డబ్బు పూర్తిగా సద్వినియోగం అయిందనే చెప్పాలి. రవి చదువులో ఎప్పుడూ ఫస్ట్ వుండేవాడు. ఆటల్లోకూడా అతనికి అనేక రకాల బహుమతులు వచ్చేవి.

ఎం.ఏ. యూనివర్శిటీ ఫస్ట్‌నపాసయి, భూషణంగారితో సహా, ఆయన మిత్రుల ప్రశంసలకి, గౌరవాభిమానాలకి గురి అయ్యాడు.

రవిని వున్నత విద్యకోసం, విదేశాలకి పంపి, యింకా యింకా గొప్పవాడిని చేయాలని, ఫలానివారి అల్లుడు అని అందరూ ఘనంగా చెప్పుకుంటూంటే, చూసి సంతోషించాలని భూషణంగారికి గొప్ప ఆశ. రవి మెరికలాంటి కుర్రాడు. అతని వుజ్వలమైన భవిష్యత్‌మీద భూషణంగారికి ధృఢమైన విశ్వాసం వుంది.

రవి బుద్ధి తెలిసినప్పటినుంచీ చదువు నెపంమీద సిటీలోనే పెరిగాడు. కల్పతరువులాటి మామయ్య నీడలో, దేనికీ లోటు అనేది ఎరగకుండా, పెరుగుతూ

వచ్చిన అతను దాదాపు లేమి అంటే ఏమిటో మర్చిపోయాడు. అతని చుట్టూ స్నేహితులు కూడా అతనితో సరిసమానంగా తూగగల శ్రీమంతులే!

వేసవి శెలవులు వస్తే భూషణంగారు రవిని పల్లెటూరులో వ్యర్థంగా కా వెళ్ళదీయనిచ్చేవాడు కాదు.

దేశం చూసిరమ్మనమని ప్రతిసారీ ఉత్తరదేశమో దక్షిణదేశమో పంపే

చాకులా వాడిగా, మెరుపులా చురుగ్గా, దొరబాబులా ఠీవిగా వున్న అల్లు చూస్తే ఆయనకు చాలా సంబరంగా తృప్తిగా గర్వంగా వుండేది. రవి అ కుర్రాళ్ళలాంటి వాడుకాదు. అతనిలో ఏదో ప్రత్యేకత వుంది అనుకునే వాళ్ళు

ఆ చుట్టుప్రక్కల పది వూళ్ళమధ్య తన అల్లుడికి సాటి రాగలవాళ్ళు ఏ లేరని మీసం మెలేస్తూ, సగర్వంగా చెప్పుకునేవాడు భూషణం.

\+ + +

పట్నంలో –

విద్యార్థుల గది అది.

రవి వూరు వెళ్ళటానికి ప్రయాణం అవుతున్నాడు.

అతని మిత్రబృందం గాలిదుమారంలా వచ్చిపడింది గదిలోకి.

ఒకరు "యిప్పుడే వెళ్ళి ఏంచేస్తావోయ్? యిక్కడ నాలుగు రోజులు సరదాగా ఎంజాయ్ చేద్దాం. మళ్ళీ ఎప్పటికి కలుస్తామో. ఏమో" అన్నాడు.

ఇంకోరు "ఈ రోజే ఎలిజబెత్ టైలర్ పిక్చరుంది. అది చూసి వెళ్ళు" అన్నా

మరొకరు "సిటీ హాలులో చిన్మయానంద లెక్చరు వుంది పద" అన్నా

వాళ్ళందరిలో విద్యార్థి జీవితానికి శాశ్వతంగా గుడ్ బై చెబుతున్న మధురక్షణాల్ని అందరూ కలిసి, ఏదయినా ఒక మంచి జ్ఞాపకంగా మి కోవాలనే తహతహ కన్పిస్తోంది.

రవి ఆ రోజుకి ఆగిపోయాడు.



మిత్రులు నలుగురూ, ఎవరెవరు ఎలాటి వృత్తులలోకి వెళ్ళినా ఒకరిని ఒకరు మర్చిపోకూడదని, ఏదయినా అవసరమయితే సహాయపడాలని వాగ్దానాలు చేసుకున్నారు.

రవి అమెరికా వెళ్ళటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసిన మిత్రులు అతన్ని అభినందించారు.

ముందు రవి వెళ్ళి అక్కడ సెటిల్ అయిపోతే, ఏదయినా అవకాశం వస్తే వాళ్ళు కూడా బైలుదేరి వచ్చేస్తామని అన్నారు.

ఈ దేశంలో యింతంత డబ్బు తగలేసి చదవటమే తప్పు చదువుకి తగిన వుద్యోగాలు దొరకవనే నిస్పృహ వాళ్ళలో ఒక్కక్షణం బాగా కన్పించింది.

\+ + +

పల్లెటూరులో

రవి దగ్గరనుంచి వస్తున్నట్టుగా టెలిగ్రాం వచ్చింది. అది చూడగానే భూషణంగారు చేసిన హడావుడి అంతాయింతా కాదు.

రంగడిని పిలిచి బండి సిద్ధంచేసి అందులో పట్టుపరుపు వేసి స్టేషన్‌కి తీసుకెళ్ళమన్నాడు.

మంగని పిలిచి వేణ్ణీళ్ళు స్నానానికి సిద్ధంచేసి వుంచమన్నాడు.

కూతురిని పిలిచి "మీ బావరాగానే కాఫీ, టిఫిన్ రెడీగా వుండేలా చూడమ్మా" అన్నారు.

బావ వస్తున్నాడనే వార్త వినగానే రాధ సిగ్గులదొంతర అయి యింట్లోకి పారిపోయింది.

భూషణంగారింట్లో పిల్లి చిర్రున చీదిన ఆ వార్త వూరంతా తెలియాల్సిందే. క్షణంలో పట్నంనుంచి రవి వస్తున్నాడన్న వార్త వూరంతా పాకింది.

\+ + +

రవి రైలు దిగేసరికి, అలవాటుగా ఎప్పటిలా రంగడు కన్పించాడు.

రంగడు సంబరంగా "బాబుగారు అచ్చు అమెరికా నుంచి యిప్పుడే దొరలా వున్నారు" అన్నాడు.

"ఓరి పిచ్చివాడా! నేనింకా అమెరికా వెళ్ళనే లేదు" అన్నాడు రవి.

రవి ఎడ్లని ఒకసారి ఆప్యాయంగా మూపురం నిమిరి, వచ్చి బండిలో కూర్చున్నాడు.

రంగడు హుషారుగా ఎడ్లని అదిలించాడు.

రవి వూళ్ళో అందరి క్షేమ సమాచారాలు అడగసాగాడు. ఆ బండి వెళ్ళే రోడ్డు బొత్తిగా బాగాలేదు.

ఒక్కొక్కసారి ఒకొక్క కుదుపుకి, రవి అబ్బా! అని నడుం సరిచేసుకోవాల్సి వస్తోంది.

ఒకచోట బురదలో కూరుకుపోయింది.

రంగడు ఎంత ప్రయత్నించినా చక్రం ఎత్తలేక పోయాడు.

రవి 'నేను వస్తానుండు' అంటూ దిగివచ్చి, చక్రం ఎత్తాడు.

అతని ముఖాన్నిండా చిరుచెమటలు అలుముకున్నాయి. షర్టుకి బురద అంటింది.

బురదవైపు కంపరంగా చూస్తున్న రవి, "రంగా! వుండు ఒక్క నిముషం" అంటూ పెట్టె తెరిచి, షర్ట్ తీసి మార్చేసుకున్నాడు.

బండి మళ్ళీ సాగింది. రవి విసుక్కున్నట్లుగా అన్నాడు.

"దేశానికి స్వతంత్రం వచ్చి యిన్నాళ్ళయింది. దేశం అంతా బాగు పడుతున్నా మన ఊరికే మోక్షం లేదు. ఈ రోడ్డు యీ జన్మకి బాగుపడటం చూడం బాబూ"



"రోడ్డు మాటేమోగాని, యీ రోడ్డు వేయించటానికి కాంట్రాక్టు తీసుకున్న మన బ్రహ్మయ్యగారు మాత్రం బాగుపడ్డారండి. మన ఊళ్ళో బ్రహ్మాండమైన మేడ కట్టారు, కూతురికి నలభైవేలు ఇచ్చి ఘనంగా పెళ్ళిచేశారు" అన్నాడు రంగడు.

\+ \+ \+

రవి యింటికి వచ్చాడు.

వరండాలో అప్పటికే భూషణం, ఆయన కుడిభుజంలాంటి బ్రహ్మయ్య, ఎడం భుజంలాటి ధర్మయ్య, షావుకారు నిలబడి వున్నారు.

రవిని వాళ్ళు కుశల ప్రశ్నలు వేశారు.

అందరూ కలిసి కాఫీ, ఫలహారాలు తీసుకున్నారు.

భూషణంగారు బ్రహ్మయ్యని పాస్ట్‌పోర్ట్ విషయం హెచ్చరించారు.

"అబ్బాయి ఎక్కువ రోజులు యీ పల్లెటూళ్ళో వుండలేడు. సాధ్యమైనంత త్వరగా ఆ పని ముడిపడేట్టు చూడండి" అన్నాడు.

"చిత్తం! అలాగే. నేను రేపే హైదరాబాదు వెళ్తున్నాను" అన్నాడు బ్రహ్మయ్య.

రవి వచ్చాడని తెలియగానే ఊళ్ళోవాళ్ళంతా పేరు పేరునా వచ్చి పలకరించి వెళ్ళారు.

రవి శలవులకి వచ్చాడు.

చాలా కొద్దిరోజులే వుంటాడు.

అమెరికా వెళితే మూడు నాలుగు సంవత్సరాలవరకూ తిరిగి రాడు.

అందరూ అతన్ని ఎంతో అపురూపంగా చూస్తున్నారు.

భూషణంగారు కూడా, రాక రాక వచ్చిన బంధువుని చూసినట్టు చూస్తున్నారు.

రవికి బైటకి వెళ్ళే పనేలేదు.

ఇంట్లోనే రాధతో బోలెడంత కాలక్షేపం.

తోటకి వెళదాంరమ్మని తీసుకువెళ్ళి, రాధని వుయ్యాల మీద కూర్చో రాధ కళ్ళు తిరిగి పడిపోతానేమోననే భయంతో కెవ్వుమనేవరకూ పెద్ద పెద్ద ఊ వేయడం అతనికో సరదా.

రాధని రమ్మని చెరువు దగ్గరకు తీసుకెళ్ళి. రాధ మెట్ల మీద కూ చూస్తుంటే నీటిలో యీతకొడుతూ. రకాలుగా విన్యాసాలు చేశాడు. చేతులనిండా ఎఱ్ఱని, తెల్లని కలువపూలు కోసి యివ్వడం కూడా అతనికి సర వుండేది.

పాత కోటదగ్గర కెళ్ళి ఆ మెట్లమీద కూర్చుని, ఏవేవో కథలు చె వుండేవాడు.

"అమెరికా వెళ్ళి అన్ని రోజులుండిపోతే, నిన్ను చూడకుండా వుం వుండడం ఎలా బావా?" అంది బేలగా చూస్తూ రాధ.

"వెళ్ళిన కొద్దిరోజులకే మళ్ళీ వచ్చి నిన్ను పెళ్ళి చేసుకుని నా తీసుకెళ్ళిపోతాను!" అన్నాడు రవి.

భూషణంగారు పెళ్ళిచేసి అల్లుడితో కూతురిని పంపాలని అనుకు కానీ మంచి ముహూర్తం లేనందువల్ల వీలుపడలేదు.

భూషణంగారికి జాతకాలమీద చాలా నమ్మకం వుంది. రాధ, రవి ప్రకారం నాలుగునెలల తర్వాత కానీ మంచి లగ్నం లేదు. కానీ పెళ్ళి అల్లుడి ఫారిన్‌ప్రయాణం ఆపడం భూషణంగారికి ఎంతమాత్రం యిష్టం

రవి, రాధ కలిసి తోటలో ఒకప్రక్క పూలచెట్లు నాటారు.

రవి, వాటికి కుదుళ్ళచేసి, నీళ్ళుపోయేందుకు బోదులు చేసి, కడుక్కుంటూ, "రాధా! యిది మనతోట. నేను వెళ్ళిపోయిన తర్వాత ఎప్పుడు చిగురు వేసింది. మొగ్గ తొడిగింది. ఆ పువ్వులు నువ్వు పెట్టుకు నన్నెలా గుర్తుచేసుకుందీ వుత్తరాలు వ్రాయాలి తెలుసా?" అన్నాడు. రాధ తలూపింది.



రాధ, రవి తోటనుంచి యింటికి తిరిగివచ్చారు.

రవి తమాషాగా తలవంచి "రాణీగారూ! కొద్దిసేపు శెలవిస్తారా? వచ్చినప్పటినుంచి తమరి సాన్నిధ్యంలోనే సరిపోయింది. తమరు అనుమతి యిస్తే అలా ఊళ్ళోకి వెళ్ళి పాత స్నేహితులని పలకరించి వస్తాను" అన్నాడు.

"అనుమతి యివ్వబడింది. కానీ ఒక్కగంట మాత్రమే!" అంది రాధ.

"చిత్తం"

✦ ✦ ✦

రవి వూళ్ళోకి బయలుదేరాడు.

అతని చిన్నప్పటి స్నేహితుడు గోపాలం ప్రతిసారీ రవి వూరినుంచి వచ్చాడని తెలియగానే వచ్చేవాడు.

ఈసారి రెండురోజులు గడిచినా రాలేదు.

రంగడిచేత కబురుచేస్తే కూడా వస్తానన్నాడేకానీ రానేలేదు.

గోపాలం, రవి చిన్నప్పుడు ప్రాణస్నేహితులుగా మెసిలేవాళ్ళు.

గోపాలం, రవి పట్నం వెళ్ళిన సంవత్సరానికే చదువుమానేశాడు. అతని ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదు.

తండ్రితోపాటు వ్యవసాయంలో సహాయం చేస్తూ చాలా చిన్నతనంలోనే ఇంటిబాధ్యత నెత్తిన వేసుకోవాల్సి వచ్చింది.

రవి ముందు సరాసరి గోపాలం యింటికే బయలుదేరాడు. దోవపొడుగునా రైతులు, కూలీలు, చాకలివాళ్ళు అందరూ అతన్ని అప్యాయంగా పలకరించి, కుశల ప్రశ్నలు వేసి, ఎంతో గౌరవంగా, మన్ననగా మాట్లాడారు. అందరి నోట్లోంచి ఒకటేమాట. "బాబుగారు అమెరికా వెళుతున్నారంటగా!" అనేవాళ్ళు. "అంత గొప్పదేశం వెళ్ళిన తర్వాత మేం మీకు గుర్తుంటామా?" అంటూ సందేహం వెలిబుచ్చేవారు.

రవి వాళ్ళ అమాయకత్వానికి నవ్వుకునేవాడు.

గోపాలం యింటికి వెళ్ళాలంటే, దోవలో రంగనాథం టీచరుగారి యిల్లు
వెళ్ళాలి. రవి ఆయన యింటిముందు ఆగి ఆయన్ని పలకరించాడు.

రంగనాథం వృత్తిరీత్యా టీచర్ అయినా, ఒక విధంగా సంఘసేవకుడ
చెప్పుకోవాలి.

ఆయన వీధిబడితో ప్రారంభించి, దాన్ని ఎలిమెంటరీ స్కూలుగా మార్చి
హైస్కూలువరకూ తెచ్చాడు. ఆయన వయసు యిప్పుడు వుడిగిపోయి
దూరపుచూపు ఆనదు. కీళ్ళవాతం వచ్చింది.

చాలా చిన్నప్పుడు, రంగనాథంగారికి పనులు చేసిపెట్టటానికి రవి, గోపా
యింకో ఇద్దరు పోటీపడి ముందుకు వచ్చేవాళ్ళు.

రవి స్వయంగా తన యింటికి రావడంతో రంగనాథం మేష్టారు ప
ఆనందంతో ఉబ్బితబ్బిబ్బు అయ్యాడు.

రవిని కూర్చోపెట్టి కుశల ప్రశ్నలు వేశాడు.

ఆయన భార్య వద్దంటున్నా వినకుండా, పెద్ద యిత్తడి గ్లాసునిండా
తెచ్చియిచ్చింది.

కొద్దిసేపు రవికి, మాస్టరుగారికి ఊరి విషయాలమీద చర్చ జరి
రంగనాథంగారు ఊరిలో నివసిస్తున్న పెద్ద మనుష్యులు - వాళ్ళ ప్రవర్త
చాలా అసంతృప్తి వెలిబుచ్చారు.

ఆ ఊరిలో యింత ఐశ్వర్యంగల మనుషులున్నారు. ఏ ఒక్క
ఊరిబాగుకోసం పాటుపడటంలేదు. అది అతనికి చాలా బాధగా వుంది.

"ఏమిటి నీ సొద? అల్లుడుగారు, కాసేపు పలకరిద్దామని వస్తే నీ ఘో
విప్పావు?! అంటూ రంగనాథంగారి భార్య శాంతమ్మ భర్తని మందలించింది
మాటల్లో ఎక్కడైనా భూషణంగారి మీద వ్యంగ్యం కన్పిస్తుందేమోనని ఆవిడ భ
ఎంతయినా ఆయన అల్లుడు. అతనికి తెలియని రాజకీయాలు ఏమున్నా

\+ + +



రవి రంగనాథంగారి దగ్గర శలవు తీసుకొని గోపాలం యింటికి బయలుదేరాడు.

రవి వెళ్ళేసరికి గోపాలం ఇంట్లో గోపాలం, తల్లి ఘర్షణ పడ్తున్నారు. దానికి కారణం గోపాలం చెల్లెలయిన పార్వతిని బ్రహ్మయ్య తన పెద్దకొడుకైన సత్యానికి చేసుకుంటానని కబురుచేశాడు. సత్యం మూగవాడు. ఒక విధంగా పిచ్చివాడు కూడా. బంగారు బొమ్మలాంటి పార్వతిని ఆ పిచ్చివాడికి కట్టబెట్టడం గోపాలానికి ఏమాత్రం యిష్టంలేదు. "నా చెల్లెలిని యివ్వను" అని కబురు చేశాడు.

రెండురోజులు కూడా జరగలేదు.

బ్రహ్మయ్య దగ్గర అప్పు తీసుకున్న రెండువేలు తక్షణం కట్టమని. లేకపోతే యిల్లు జప్తుచేస్తామని సమను వచ్చింది.

రెక్కలే జీవనాధారం అయిన గోపాలానికి ఆ యిల్లు తప్ప యింకేం లేదు. బ్రహ్మయ్య మాటపట్టింపు సంగతి వూరి అందరికి తెలుసు. గోపాలం హితంకోరిన కొంతమంది అతనితో విరోధం పెట్టుకోవద్దని, ఆ పెళ్ళికి ఒప్పుకోమని సలహా యిచ్చారు. కలిగినవాళ్ళతో వైరం పెట్టుకుని వున్నవూళ్ళో గడపడం కష్టం అని భావించిన గోపాలం తల్లి మెత్తపడింది. సంబంధం ఖాయం చేయమని చెప్పింది. కానీ పార్వతి ఒప్పుకోలేదు. తనకి పెళ్ళికాకపోయినా ఫర్వాలేదు. జీవితాంతం కన్యగానైనా వుండటానికి సిద్ధపడతానుగానీ ఆ మూగవాడిని చేసుకోను అని ఎదురు తిరిగింది. మీరు బలవంతంగా, యీ పెళ్ళి చేయాలని చూస్తే, మీరు పెళ్ళి చేసేది నాకు కాదు, నా శవానికి అంది.

గోపాలం ఎటూ చెప్పలేకపోయాడు.

ఒకప్రక్క చెల్లెలి ఆశలు.

యింకో ప్రక్క బ్రహ్మయ దౌర్జన్యం.

సరిగ్గా ఆ సమయంలో అక్కడికి రవి వచ్చాడు. రవిని చూడగానే యింట్లో గొడవసంగతి మర్చిపోయి, గోపాలం తల్లి శాంతమ్మ కుశలప్రశ్నలు వేసింది.

రవి గోపాలం తనని చూడటానికి రానందుకు నిష్ఠూరంగా మాట్లాడాడు.

గోపాలం ముక్తసరిగా తనఇంట్లో చికాకులు చెప్పాడు.

ముత్యంలాంటి పార్వతిని వెర్రిబాగుల పాండుకి యివ్వటమా?

రవి ఆ ఆలోచనే సహించలేకపోయాడు.

రవివైపు నుంచి కాస్త సమర్థింపు దొరికేసరికి పార్వతి వచ్చి అతడి చుట్టేసుకుంది. "రవి అన్నయ్యా. అన్నకి నువ్వయినా చెప్పు. నాకసలు పెళ్ళే అంది వెక్కి వెక్కి ఏడుస్తూ.

రవి పార్వతిని లేవదీసి ధైర్యంగా వుండమని చెప్పాడు.

గోపాలంతో బ్రహ్మయ్యకి యీ పెళ్ళికి ఒప్పుకోము అని చేయమన్నాడు.

"ఆఁ! రేపీపాటికి నడిబజారులో వుండవలసి వస్తుంది వీళ్ళు." అన్నాడు

రవి గోపాలాన్ని బ్రహ్మయ్యకి యివ్వవలసినది ఎంతో చెప్పమన్నాడు

తీసుకున్నది అసలు 500 రూపాయలే. కానీ వడ్డీ పెరిగి రెండువేలయింది. గోపాలం దగ్గర రెండువేలు కాదు. రెండు చిల్లిగవ్వలు లేవు.

రవి పెళ్ళి ఆపుచేయమని సలహా యిచ్చాడు.

ఆ తర్వాత, ఆ పెళ్ళి ఆగడంవల్ల ఎలాటి ప్రమాదం రాకుండా చూ బాధ్యతకూడా తనమీద వుందనిపించింది.

రవి గోపాలాన్ని తనవెంట రమ్మని అతన్ని తీసుకుని సరాసరి గురవాచారి దగ్గరకు వెళ్ళాడు. గోపాలానికి రెండువేలు యిమ్మని, తీసుకున్నట్టుగా నోటు వ్రాసి యిస్తానని చెప్పాడు. నోటు తను వ్రాసియ్య లేనప్పుడు షావుకారు గోపాలంమీద దౌర్జన్యం చేసేందుకు అవకాశం రవి విశ్వాసం.

ఈ సంగతి మేనమామకి తెలియాల్సిన అవసరంలేదని, తను అన్నాడు రవి.



షావుకారు ముందు డబ్బు యివ్వటానికి తటపటాయించినా, తర్వాత యిచ్చేశాడు.

ఇల్లు జప్తుచేస్తాం అంటే ఖంగారుపడి కాళ్ళ బేరానికి వస్తారని ఆశతో ఎదురు చూస్తున్న బ్రహ్మయ్యకి గోపాలం రూపాయలు తెచ్చియిచ్చి బాకీ ఫైసలా చేయడంతో, నడుం విరిగినట్టయింది. గోపాలానికి వున్నట్టుండి యింతడబ్బు ఎలా వచ్చిందో అతనికి అంతుబట్టలేదు.

కానీ అది చిన్న పల్లెటూరు.

బ్రహ్మయ్య ఆ మాత్రం తెలుసుకోలేని అసమర్థుడుకాడు.

రవి డబ్బుసాయం చేశాడన్న వార్త అతనికి విషం తిన్నట్టుగా అయింది. రవిని ఏమీ అనలేని ఆయన షావుకారిని పిలిచి నిలదీశాడు. షావుకారు లబోదిబోమని మొత్తుకున్నాడు.

యివ్వకపోతే రవికి కోపం, యిస్తే వీళ్ళకి కోపం.

యిలా అడకత్తెరమధ్య పోకచెక్కలా నలగడం అతనికి అలవాటే.

బ్రహ్మయ్య భూషణం యింటికి వచ్చాడు.

రవి, రాధ, భూషణం అందరూ భోజనాలకి కూర్చున్నారు.

బ్రహ్మయ్యనుకూడా తమతోపాటు కలవమని ఆహ్వానించాడు భూషణం.

బ్రహ్మయ్య రవికి వ్యంగ్యంగా మాటలు విసిరాడు.

రవికి అసలుసంగతి తెలియకపోయినా, ఆయనమాటలు నవ్వుతూనే తిప్పికొట్టి ఆయన ముఖం ఎర్రబడేలా చేశాడు.

బ్రహ్మయ్య ద్వారా యీ సంగతంతా విన్న భూషణం మేనల్లుడి తరఫున క్షమార్పణ కోరుకున్నాడు. రవి అమాయకుడని, యీ వూరిలో వుండటం తనకిష్టం లేదని. ఆ పాస్‌పోర్టేదో త్వరగా తెప్పిస్తే సాధ్యమైనంత త్వరలో అమెరికా పంపిస్తే మంచిదనుకుంటున్నానని అన్నాడు.

\+ + +

రవికి పాస్‌పోర్టు రావటం ఆలస్యం అయింది. వూరికే సోమరి కూర్చోవడం రవికి చిన్నప్పటి నుంచి అభ్యాసం లేదు.

సాయంత్రంవేళా అలా వూరిచివరికి షికారుగా వెళ్ళేవాడు. అతని స్నే యిద్దరికి పెళ్ళిళ్ళు అవుతున్నాయి. శుభలేఖలు వచ్చినాయి. ఒకతను వెళ్ళిపోయాడు. ఇంకో అతనికి ట్రాక్టర్ల కంపెనీ వుంది. అతనికి జీవితం సుఖంమీద ఆశ ఎక్కువ. 40సం॥ వచ్చేవరకూ పెళ్ళిచేసుకోనని తల్లిదం స్పష్టంగా చెప్పాడు. ఈ లోపల కంటికింపుగా కన్పించిన ప్రతిపిల్లతో ప్ర పడుతూ, లేస్తూ వుండటం అనే ఆట, చాలా సరదాగా వుందని వ్రాశాడు.

ఊరి చివరికి వచ్చిన అతను మాలపల్లెవైపు నడిచాడు. అక్కడ ము మనుష్యులు, వాళ్ళ అనాగరికత అతని మనసుని కలిచివేసింది. మనుషుల్లో లేకపోతేపోయింది. శుచి శుభ్రతకేం? వీళ్ళలో కొంతమంది జీవించే తీరు పశువులకి, మనుష్యులకి తేడాయే కన్పించదు.

\+ + +

రవి యింటికి తిరిగి వచ్చాడు.

అతనికేమిటో అసంతృప్తిగా, చిరాకుగా వుంది.

రవిలో కన్పిస్తున్న యీవిసుగుని, మరో రకంగా అర్థం చేసుకున్న తండ్రితో రవికి ఏం తోచడంలేదని చెప్పింది.

భూషణంగారు అల్లుడి వినోదంకోసం ఆ రాత్రి కోయవాళ్ళ జానపద ఏర్పాటు చేశారు (సంక్రాంతి).

రవి పాస్‌పోర్టు రావటానికి రెండు వారాలు వ్యవధిపడుతుందని, భూష బ్రహ్మయ్య చెప్పాడు.

ఆ రెండువారాలు రవి జీవితాన్ని అనుకోని మలుపు తిప్పిస్తాయని, భవిష్యత్తే తల్లక్రిందులవుతుందని ఎవరూ కలలోకూడా అనుకోలేదు.

ఇంట్లో కూర్చోవడం విసుగేసిన రవి అలా వూరిలోకి వెళ్ళేవా వెళ్ళినప్పుడు వూళ్ళో అనేక రాజకీయాలు అతను వింటూ వుండేవాడు.



వీళ్ళలో రెండు వర్గాలున్నాయి.

వున్నవాళ్ళు, లేనివాళ్ళు.

వున్నవాళ్ళు చాలా కొద్దిమందే అయినా, లేనివాళ్ళని చాలామందిని తను గుప్పెట్లో పెట్టుకున్నారు.

నిజం చెప్పాలంటే ఆ వూరికి మూలస్థంభాల్లాటివారు నలుగురే నలుగురు. భూషణం, బ్రహ్మయ్య, ధర్మయ్య, షావుకారు. యీ నలుగురూ కలిసి ఈ బీదవాళ్ళకి చేసే అన్యాయాలు అంతా యింతా కాదు.

ఈ రోజున తను అనుభవిస్తున్న యీ సిరిసంపదలు, ఎంతమంది కన్నీళ్ళో, ఎంతమంది నిట్టూర్పులో!

తమ స్వార్థం కోసం, అమాయకులైన ఆ తక్కువజాతి వాళ్ళని ఏం చేయటానికైనా వెనుదీయరు వీళ్ళు.

తక్కువ కులాలవాళ్ళకి చదువు రావటంగాని, తెలివితేటలు అబ్బటం కాని వీళ్ళకి ఏమాత్రం యిష్టం వుండదు. వాళ్ళెప్పుడూ వీళ్ళ కాళ్ళక్రింద ధూళిలా అలా పడిపోవాల్సిందే!

యింత మోతుబరి రైతులున్న ఈ వూరికి హైస్కూలు లేదు, ఎందుకంటే వీళ్ళపిల్లలు ఎలాగూ యీ వూళ్ళో చదువుకోవటంలేదు.

ఆ వూరికి మంచి రోడ్డులేదు. లేకపోయినా ఫర్వాలేదు. రోడ్డుమీద చెప్పులు లేకుండా వానాకాలంలో బురదలో, వేసవి కాలంలో యిసుకలో నడవటంలో గల బాధ వీళ్ళకి తెలియదు.

ఉన్నవాళ్ళంతా అలాంటి స్వార్థపరులు.

ఇకపోతే -

లేనివాళ్ళ సంగతి.

వీళ్ళకు జీవితాన్ని గురించి ఆలోచించే ఓపిక లేదు.

మన ఖర్మ అని సరిపెట్టుకొని, నిర్జీవంగా వేళ్ళాడే మనస్తత్వం నరనా జీర్ణించుకుపోయింది.

ఈ అసమర్థుల ఆశల సమాధులమీద, భూషణంగారిలాంటివాళ్ళ హోదా, ఐశ్వర్యం నిలబడుతున్నాయి.

బలం వుంటేనే బ్రతుకు.

శక్తి, సామర్థ్యం గలవాళ్ళకి క్రీడాస్థలమయిన యీ ప్రపంచంలో ఆవిటివారికి స్థానం లేనేలేదు.

బ్రహ్మయ్యలాంటివాళ్లు మనుష్యుల్ని కుక్కలకంటే హీనంగా, మనుష్యులకంటే గౌరవంగా చూడగల గొప్పవాళ్ళు.

అడుగడుక్కి స్వార్థం, ఎక్కడ చూసినా అన్యాయం.

\+ + +

ఒకసారి వూళ్ళో పెద్ద దొమ్మీ జరిగింది.

దానికి కారణం చాలా చిన్నది.

వీధిలో గోలీలు ఆడుకునే పిల్లలతో ఆ తగాదా మొదలయిం ఆడవాళ్ళవరకూ వెళ్ళి జుట్టూ జుట్టూ పట్టుకునేవరకూ వచ్చింది. అది మగవాళ్ళు కర్రలు పుచ్చుకుని వచ్చి నువ్వెంత అంటే నువ్వెంత అన్నా కొంతమంది యిటు కొంతమంది చేరారు. తన్నుకోవటం ప్రారంభమయి

రంగడు వచ్చి ఈ వార్త చెప్పగానే, రవి పరుగెత్తుకువెళ్ళాడు.

ఆ గలాటాలో గోపాలం కూడా వున్నాడు.

గోపాలంమీద పాతకక్ష తీర్చుకోటానికి బ్రహ్మయ్య మనుష్యుల వచ్చారు.

దెబ్బలు తగిలాయి.

రవి సాక్ష్యం చెప్పాల్సి వచ్చింది.



రవి వున్నది వున్నట్టు చెప్పడంతో, బ్రహ్మయ్య మనుష్యులకి కఠినమైన శిక్ష పడింది.

గోపాలాన్ని ఏదో సాకుతో జైలులోకి తోయాలని బ్రహ్మయ్య చేసిన ప్రయత్నం విధంగా ఎదురుతిరిగి వాళ్ళ వాళ్ళకే చేతులకి బేడీలు వేసింది.

రవి యిలా గోపాలంవైపు చెబుతాడని ఎవరూ అనుకోలేదు.

భూషణం తలకొట్టేసినట్టయింది. బ్రహ్మయ్య మండిపడ్డాడు.

మొదటిసారిగా, మామా-అల్లుళ్ళ మధ్య అభిప్రాయభేదం వచ్చింది.

గోపాలం విడుదల అవటంతో గోపాలంవైపు వాళ్ళకి పట్టలేనంత సంతోషంగా న్పించింది. పండగలా చేసుకున్నారు. రవి కూడా వాళ్ళ ఉత్సవం లో కలిశాడు. స్టరుగారు రవి నిజాయితీకి ధైర్యానికి మెచ్చుకున్నారు.

గోపాలం రవిని కౌగిలించుకున్నాడు.

"నీలో యింత మంచి మనసుందని అనుకోలేదు రవీ! నీ మంచితనం నీ న్నతనంతోనే పోయిందనుకున్నాను" అన్నాడు.

రవి వాళ్ళవైపు సాక్ష్యం చెప్పిందికాక, వాళ్ళతో కలిసి గంతులువేయటం డగానే భూషణానికి శివం ఎత్తినట్టయింది.

అయినా తన అగ్రహాన్ని అణుచుకున్నాడు. మనసులో వున్నమాట ఎప్పుడూ ప్పున పైకి అనేసే స్వభావం కాదు ఆయనది.

రవి గోపాలం వాళ్ళతో కలిశాడు.

తీగ కదిలిస్తే డొంకంతా కదిలినట్టు ఒక అన్యాయం చేతబట్టి న్యాయం కూర్చేసరికి వంద అన్యాయాలు మమ్మల్ని చూడమన్నట్టు అతని ఎదుట నిలబడ్డాయి.

వాటిల్లో అనేక రకాలున్నాయి.

రవి వాళ్ళందరినీ సంఘటితపరిచాడు.

ఎవరికివాళ్ళకే ప్రత్యేకతవున్నట్టు అందరినీ సభ్యులుగా చేశాడు. మెల్లి వాళ్ళు చేయాల్సినపని మేము అల్పులం, ఎందుకూ పనికిరాని వాళ్ళం అ విడనాడటం.

సంఘ సమైక్యత వుంటే మనిషి దేన్నయినా అవలీలగా జయించ

మనకి కావాల్సిన వాటికోసం ముందు మనం ప్రయత్నం గట్టిగా చే

అతని యీ బోధలు అన్నీ వింటున్న కొంతమంది హేళన అలగాజనంతో మీకేటి బాబూ!" అనేవాళ్ళు రవితో.

అటు వాళ్ళతో, "అబ్బాయిగారు యీవూళ్ళో శాశ్వతంగా వుండరు. ఇం పాస్‌పోర్టు రాలేదు. కాలక్షేపం కోసం యిదంతా చేస్తున్నాడు" అంటూ రెచ్చగొ

అందువల్ల కొంతమంది రవిని నమ్మారు.

కొంతమంది నమ్మలేదు.

రవికి పాస్‌పోర్టు వచ్చేసింది.

భూషణం తలమీదనుంచి పెద్దబరువు దింపినట్టయింది.

ఈ వార్త క్షణంలో వూరంతా తెలిసింది.

భూషణం సలహామీద బ్రహ్మయ్య హైకోర్టుకి అప్పీలు చేశాడు.

అక్కడకనక అతను గెల్చినట్టయితే గోపాలం వాళ్ళ పని అయిపో

ఆ కేసు రవిసాక్ష్యం మీద చాలా ఆధారపడి వుంది.

సాక్ష్యం చెప్పాల్సిన రవి విదేశాలు వెళ్ళిపోతున్నాడు.

రాంబందుల్లాంటి బ్రహ్మయ్య చేతుల్లో తమ ప్రాణాలు చిక్కుకోక అనుకోసాగారు.

రవి వుద్దేశ్యం చాలా వేరుగా వుంది.

అతను ఒకపని చేతపట్టాడు.

అందులో అతనికి ఆనందం సంతృప్తి కన్పిస్తున్నాయి.



ఇంకా, ఇంకా ముందుకు వెళ్ళాలనే ఉత్సాహం కలుగుతోంది.

అతనికి హఠాత్తుగా విదేశాలు వెళ్ళాలనే కోర్కెమీద విముఖత్వం ఏర్పడసాగింది.

అక్కడకెళ్ళి తనేం చేయాలి? ఎవర్ని వుద్ధరించాలి?

అమెరికా వెళ్ళి వచ్చినంత మాత్రాన తను పెద్దగా పొడిచేసేది మాత్రం ఏముంది?

అతనిదృష్టి జీవితలక్ష్యం అనుకోకుండా అమాయకులైన యీ పల్లె ప్రజల వైపు తిరిగింది.

వాళ్ళని చూస్తుంటే అతని గుండెల్లో జాలి, సానుభూతి సముద్రంలా పొంగుతున్నాయి.

వీళ్ళు అజ్ఞానంతో, బొత్తిగా, బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారు.

జీవితాలని అమాయకంగా, కుక్కలు చింపిన విస్తళ్లలా చేసుకుంటున్నారు.

వీళ్ళలో చైతన్యం తీసుకురావాలి.

ఇన్నాళ్ళూ తనకి ఒక ధ్యేయం లేదు. జీవితానికి ఆదర్శం లేదు.

ఇప్పుడు సుస్పష్టమైన మార్గం ఒకటి కన్పిస్తోంది.

ఈ మార్గం తనని ముందుకు రమ్మనమని, కవ్విస్తోంది.

తనలోని సంస్కారాన్ని, సమర్థతని సవాలు చేస్తోంది.

రవిలో ఘర్షణ ప్రారంభమైంది.

తను అమెరికా వెళ్ళటమా? మానటమా?

చేతపట్టిన యీ పనిని విడనాడటమా? లేక ముందుకు సాగిపోవటమా?

అతని జీవనగమ్యం హఠాత్తుగా రెండు దారులుగా చీలిపోయింది.

ఒకవైపు సుఖం! మరోవైపు శ్రమ!

ఒకటి గోతులు, బురద నిండిన అస్తవ్యస్తమైన మార్గం, రెండోది గా

ఇందులో ఏది నిర్ణయించుకోవటం!

అదృష్టాన్ని గుడ్డిగా నమ్మి పెద్దవాళ్ళు చెప్పినట్టు వినటమా లేక భ
పందెంవేసి జూదం ఆడటమా!

రవి ఆలోచించి, ఆలోచించి చివరికి ఒక నిశ్చయానికి వచ్చాడు

అతను అమెరికా వెళ్ళదలుచుకోలేదు!

రవి ప్రయాణంకోసం ఆర్భాటంగా ఏర్పాట్లు చేయిస్తున్న భూషణ
నోటి నుండి చల్లగా వచ్చిన ఈ వార్త విని నిశ్చేష్టుడయాడు. దిగ్భ్రాంతి చెం

రవిని నిదానంగా ఆలోచించుకోమని హెచ్చరించాడు.

రవి తన మనసులోని నిశ్చయాన్ని ఏమాత్రం తొణుకూ, బెణుకూ లే
నిశ్చలంగా ప్రకటించాడు.

మామా - అల్లుళ్ళమధ్య ఘర్షణ జరిగింది.

భూషణం రవి నిర్ణయానికి శివం ఎత్తినవాడిలా విరుచుకుపడ్డాడు

"ఇన్నాళ్ళూ నీమీద నేను పెట్టుకున్న నమ్మకాలని వమ్ము చేస్తావా!"

"నీకు నేను ఎక్కువా? ఆ బికారి వెధవలు ఎక్కువా?" అంటూ మండిప

"ఇందులో ఎక్కువ తక్కువల ప్రసక్తేలేదు. ఇది నా ధ్యేయం అనుకు
నా కనీస కర్తవ్యంగా గుర్తించాను" అన్నాడు రవి.

"నువ్వు అమెరికా వెళ్ళకపోతే నా యింట్లో ఒక్క క్షణం కూడా వు
నీదారి నువ్వు చూసుకో" అన్నాడు భూషణం.

"అలాగే మామయ్యా!" అంగీకరించాడు రవి.

ఇంట్లో ఆ విధంగా పెద్ద గొడవ అయింది.

ఎవరికీ మనశ్శాంతి లేదు.

అందరి మనసుల్లో ఆందోళన, భయం ముప్పిరిగొన్నాయి.

కారణం-భూషణంగారు సింహంలాంటి మనిషి.

ఆయనకి కోపం వచ్చిందంటే, ఏళ్ళూ, ఊళ్ళూ ఏకం చేస్తాడు. ఆ మామకి అల్లుడే అన్నట్టు రవి అమెరికా ప్రయాణం మొండిగా తిరస్కరించాడు.

రాధ కన్నీళ్ళతో వచ్చి బావని బ్రతిమిలాడింది.

"నాన్న చెప్పేదంతా మన క్షేమంకోరే బావా! నువ్వు చెయ్యదల్చుకున్నది ఎప్పుడైనా చేయవచ్చు. ముందు విదేశాలు వెళ్ళిరా, నాన్నకి ఆశాభంగం కలిగించకు" అంది.

రవి రాధకు అనునయంగా నచ్చచెప్పటానికి ప్రయత్నించాడు.

"నా ఆవేదన, ఆరాటం నీకు అర్థం కావటంలేదు రాధా! మంచి చదువు లక్ష్యం విదేశాలకి వెళ్ళటం కాదు. ఉన్నత విద్యలుపొంది యింకా, ఇంకా సంపాదించాలనే స్వార్థమూ కాదు. మన వలన బలహీనులకి, అమాయకులకి అంతో ఇంతో ఉపకారం జరగాలి. నువ్వు మర్చిపోయావా రాధా! నేనూ ఒకప్పుడు వాళ్ళలాగే పేదవాడినే! మామయ్యా సంపద నీడన తలదాచు కోవటంతో దాదాపుగా పేదరికం అంటే ఏమిటో మర్చిపోయాను. నేను మర్చిపోయినా ఫర్వాలేదు. కానీ మానవత్వం మాత్రం మర్చిపోకూడదు. రాధా! చిన్నప్పుడు నీకు గుర్తుందా! మనం వసారా పిట్టగోడమీద కూర్చుని కబుర్లు చెప్పుకున్నప్పుడు, నువ్వు నన్ను 'యుద్ధానికి వెళ్ళి గెలిచొచ్చి నాకు కానుకలు తీసుకురా బావా!' అనే దానివి. నేను వెళ్తున్న యుద్ధం ఇదే రాధా!"

"నాకెందుకే భయంవేస్తోంది బావా!" అంటూ బేలగా చూసింది రాధ.

రాధ పని త్రిశంకు స్వర్గంలా వుంది.

ఇటు తండ్రివైపు ఆలోచిస్తే అది నిజమే అనిపిస్తోంది.

ఇటు బావవైపు చూస్తే యిదీ సవ్యంగానే వుంది.

ఆ యిద్దరూ చెరోదిక్కు అవటంతో, రాధ అంతర్యం కంగారుతో బెంబేలు పడిపోయింది.

\+ + +

"రవి అమెరికా వెళ్ళటంలేదు" అన్న వార్త విన్న ఊళ్ళో
నిశ్చేష్టులయ్యారు.

కొంతమంది మామా-అల్లుళ్ళమధ్య వచ్చిన యీ మాట పట్టింపు
దారితీస్తుందో - ఏమౌతుందో అని వినోదంగా, ఆసక్తిగా చూడసాగా

టీచరు రంగనాథంగారు అందరినీ సమావేశపరచి, రవి నిజం
సౌభాగ్యంకోసం నిలబడేట్టయితే అతనికి అన్ని విధాలా మనం పూర్తిగా
నిలబడాలని అన్నారు. అందరూ ఏకగ్రీవంగా, ముక్తకంఠంతో తమ అం
తెలిపారు.

అక్కడ భూషణంగారి మిత్రులంతా కూడి, రవి నిజంగా మామగా
వినక, ఈ గ్రామరాజకీయాల్లో తలదూర్చినట్టయితే, అతనికి తగిన గు
నేర్పాలని నిశ్చయించుకున్నారు.

భూషణంగారి పని మొగుడు కొట్టినదానికంటే, తోడికోడలు
సామెతగా అయింది. ఆయన యిన్నాళ్ళూ ఆర్భాటంగా అందరికీ అల్లుడు
వెడ్తున్నాడని చెప్పాడు. ఇప్పుడు ఆ పని కాకపోగా, నలుగురిలో నవ్వుల పా
చేశాడు రవి.

రవికి నిజంగా విదేశాలు వెళ్ళటం యిష్టం లేకపోతే అది మొదటే
తనతో చెబితే పోయేది.

ఇంత జరిగి, తీరా పాస్ట్‌పోర్టు వచ్చాక ఈ నిర్ణయమా!
అయన తలకొట్టేసినట్టయింది.

రవిని "నా యింట్లో ఒక్కక్షణం వుండటానికి వీల్లే"దని పంపేశా
బ్రహ్మయ్యవాళ్ళతో "ఆఁ! చిన్నతనం! నాలుగురోజులు అలా వదిలేస్తే వా
తిరిగి గూట్లోకి వస్తుంది అందుకే పంపేశాను" అన్నాడు.

రవి కట్టుబట్టల్తో బయటకి వచ్చేశాడు.

\+ + +



అతని స్వంతయిల్లు చాలా పాతది. అది ఒక పక్కన పడిపోయివుంది.
అందులో ప్రస్తుతం పందులు, ఊరకుక్కలూ తలదాచుకుంటున్నాయి. రవి ఆ
యింటిముందు వచ్చి నిలబడ్డాడు.

"బాబుగారూ! మా కోసం ఎందుకు మీరింత కష్టపడుతారు. మా మాట
ఏ జరిగిందేదో జరిగింది. వెళ్ళి మామయ్యగారు చెప్పినట్టు చెయ్యండి" అన్నాడు
...డెంపెద్ద వచ్చి.

గోపాలం అతనిమీద ఛర్రుమని లేచాడు.

క్షణంలో బిలబిలమంటూ అందరూ అక్కడకు వచ్చారు.

రెండుగంటల్లో ఆ జాగా అంతా శుభ్రమైంది.

పడిపోయిన గోడలకి తడికలు అడ్డంకట్టారు.

రంగి గబగబా వాకిట్లో నీళ్ళు చల్లి ముగ్గువేసింది.

సాయంత్రం అయేసరికి రవి ఒంటరిగా ఆ యింట్లో కూర్చున్నాడు.

అతను ప్రొద్దుటనుంచి ఏం తినలేదు. చాలా ఆకలిగా, నీరసంగా వుంది.

రవికి గోడమీద ఎదురుగా తండ్రిఫోటో కన్పించింది.

తండ్రి ఆదర్శాల అడుగుజాడల్లో తను వెళ్ళాలి. అతని మనసులో
...స్మృతలు కొన్ని కదిలినాయి.

ఈ యింట్లో సిరిసంపదలకి లోటు లేకపోయినా, సుఖ సంతోషాలకి
...టువుండేది కాదు.

అరగంట తర్వాత రవి బయటకి వచ్చాడు.

అక్కడ అందరూ నిలబడివున్నారు.

అందరి చేతుల్లో తలో గిన్నె వుంది.

"ఏమిటవి?" అని అడిగాడు.

"బాబుగారూ! మీకు భోజనం!" రంగి నసిగింది.

రవి భోజనం చేయలేదని, వాళ్ళందరూ ఎవరికి వాళ్ళే తయారుచేసి

రవి అవన్నీ అక్కడ పెట్టమని వాళ్ళని వెళ్ళమన్నాడు.

వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత దూరంగా దుమ్ములో ఆడుకుంటు
దగ్గరికి రమ్మని పిల్చాడు.

దగ్గరికివచ్చి నిలబడినవాళ్ళు, అక్కడ తినే పదార్థాలు చూడగానే
పెద్దవైనాయి.

వాళ్ళ మొహాల్లో దైన్యం, కళ్ళల్లో ఆకలి, వాళ్ళని చుట్టుకునివున్న
చూడగానే రవి గుండెల్లో కలియతిప్పినట్టయింది.

పిల్లలందరినీ లోపలకు రమ్మన్నాడు.

వరసగా అందరినీ కూర్చోమని, ఆకులు పరిచి, తెచ్చినవన్నీ వడ్డిం

ఆ పిల్లలు విప్పారిన నేత్రాలతో చూసి సంబరంగా, గబగబా తిం
రవి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

ఈ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత జరిగిందేమంటే వున్నవాళ్
వున్నవాళ్ళయి కోటీశ్వరులయారు.

లేనివాళ్ళు యింకా బికారులయ్యారు.

\+ \+ \+

రవి ఏటికి ఎదురీదటం ప్రారంభించినట్టే అయింది.

బ్రహ్మయ్యా వాళ్ళు అతనిమీద పగబట్టిన తాచుల్లా బుసకొడ్తున్నా

ఎంతయినా భూషణం అల్లుడు.

ఆ వెరపు వెనక్కు లాగుతోంది. లేకపోతే ఈ పాటికి అతన్ని ఎప్పుడో
చేసేవాళ్ళు.

రవికి ఆ వూళ్ళో బ్రతకడం దిన దిన గండంగా వుంది.



దిక్పాలకుల్లా వున్న ఆ నలుగురికి సంఘబలం కూడ దీసుకుని ఎదురు
తిరిగాడు.

అతనికి పైకి ఎంతో పెద్దమనుషులుగా కన్పించే వీళ్ళు ఎంత కుత్సితులో,
కపటవర్తనులో తెలిసిరాసాగింది.

ధర్మయ్య పేరుకి ధర్మయ్య. కానీ స్వభావంలో ఒట్టిదగాకోరు మనిషి. అతని
పని ఆ చుట్టుప్రక్కల పొలాలన్నీ కౌవులకు తీసుకోవటం. భూమి ఆక్రమించు
కున్న తర్వాత యజమానికి ఒక్కకానీ దక్కనీయకపోవడం, ఆ భూమిమీద వస్తున్న
ఆదాయాన్ని తనే రాజాలా అనుభవిస్తాడు. ఊళ్ళో అతని మాటకి ఎదురులేదు.
అతన్ని యిదేమిటి? అని అడిగే సాహసం ఎవరికి లేదు.

పల్లెటూరులో బ్రతకలేక, పొట్ట చేతపట్టుకుని పట్నవాసాలు వెళ్ళిన
కుటుంబాలు ఆ వూళ్ళో చాలా వున్నాయి. వాళ్ళందరికి ఆ వూళ్ళో కాస్తో కూస్తో
పొలాలు వున్నా ధర్మయ్య పుణ్యమా అని, అవి అనుభవించే యోగ్యతలేకుండా
పోయింది.

\+ \+ \+

సుభద్రమ్మ తలచెడిన మనిషి. భర్త చనిపోతే పిల్లలని అన్నగారి దగ్గరవుంచి
పోషించుకుంటోంది. ధర్మయ్యకి ఆవిడ పొలం కౌలుకి యిచ్చింది. ధర్మయ్య ఆ
పొలాన్ని దాదాపు తన సొంత పొలంలా చేసేసుకున్నాడు.

ఆడమనిషి! ఆవిడ తరఫున అడిగే దిక్కులేదు.

ధర్మయ్య ఎదుటికి వచ్చి నిలబడి "ఇదేమిటి?" అని అడిగే సాహసం లేదు
ఎవరికి.

ఆవిడ టీచరు రంగనాధానికి దూరబంధువు అవుతుంది.

రవి యీ కథంతా విన్నాడు.

ఆవిడచేత ఆ పొలాన్ని గోపాలానికి కౌలు వ్రాయించాడు.

గోపాలం ఆ పొలం ఆక్రమించుకున్నాడు.

ధర్మయ్య దౌర్జన్యానికి తన మనుష్యుల్ని పంపాడు.

గోపాలం, రవి యిద్దరూ స్వయంగా కర్రలు చేతపట్టుకుని పొలు నిలబడ్డారు.

రవిని, గోపాలాన్ని చితకతన్నటానికి వచ్చిన మనుష్యులకు రవి తన సహజ వాక్చాతుర్యంతో, అసలు జరిగిన సంగతేమిటో వాళ్ళ బాగా పట్టేట్టు చెప్పటంతో వాళ్ళు తగాదా పడకుండా వెళ్ళిపోయారు.

ధర్మయ్యకి ఈ సంఘటన నషాళానికి అంటినట్టయింది.

\+ + +

ఇంకోసారి -

ఊళ్ళో చెరువు మేటవేసింది.

బీదా, సాదా జనమంతా దానిలో నీళ్ళే తాగుతారు.

చెరువు ఎండిపోవటంతో ఎక్కడా ఒక్క చుక్కనీళ్ళు లేవు. బ్రాహ్మ వాళ్ళెవరూ, ఈ తక్కువ కులాల వాళ్ళని తమ దొడ్లలోనికి రానివ్వటం లే

జనం నీళ్ళకోసం అల్లాడిపోతున్నారు.

బ్రహ్మయ్య ప్రభుత్వానికి ఈ విషయం తెలియచేస్తూ అప్లికేషన్ పె ప్రభుత్వం టెండర్ కాల్‌ఫర్ చేస్తే అది తనే తీసుకోవచ్చునని బ్రహ్మయ్య ఆ

కానీ అప్పటివరకూ చూస్తూ కూర్చునే వ్యవధిలేదు.

రవి ప్రోత్సాహంమీద వూళ్ళో యువకులంతా కలిశారు.

శ్రమదానంతో చెరువు తవ్వారు.

నీళ్ళు వచ్చినాయి. వాళ్ళ సంతోషం చెప్పనలవికాదు.

ఊళ్ళో జరిగిన విషయాలన్నీ ఎప్పటికప్పుడు రంగడు వచ్చి బావ విన్పిస్తుంటాడు.





ఏ తలుపు చాటునో నిలబడి రాధ యివన్నీ చెవులురిక్కించి వింటుంది.

\+ + +

ఒకసారి సాయంత్రం వేళ-

రవి గూడేనికి వెళ్ళి తిరిగి వస్తున్నాడు. రాధ వంటరిగా పాడుబడిన కోట మీద కూర్చుని వుంది.

రవి పలకరించాడు.

రాధ జవాబు చెప్పలేదు. లేచి వేగంగా వెళ్ళిపోయింది.

రవి రాధచెయ్యిపట్టుకుని ఆపాడు.

రాధ రోషంగా మాటలు విసిరింది.

రవి ఆగ్రహపడలేదు.

రాధ కన్పరుస్తున్న యీరోషం వెనక ఎంత బాధ, అభిమానం దాగివున్నాయో కి తెలుసు.

రాధకి నచ్చచెప్పాడు.

చేతుల్లో ముఖందాచుకు ఏడుస్తున్న రాధ, "కనీసం మనిద్దరి పెళ్ళి యేవరకైనా ఆగలేదు నువ్వు. కష్టమైనా, సుఖమైనా నీతో కలిసి పయనించాలనే ఆశలని నాశనం చేశావు" అంది.

రోజులు ఎప్పుడూ ఒకేరకంగా వుండవని, ఎప్పటికైనా మామయ్య తనని ట్టిస్తాడనే విశ్వాసం వుందని రాధకి ధైర్యం చెబుతూ బుజ్జగించాడు రవి.

గ్రామంలో పనిలేకుండా, సోమరితనంగా కాలంగడిపే వాళ్ళు చాలామంది న్నారు. వాళ్ళకి చదువులేదు, కష్టపడి ఏదో రకంగా హాయిగా బ్రతకాలనే నంకూడా లేదు. వాళ్ళంతట వాళ్ళు దారిచూసుకునే మనుష్యులు కా రు. వాళ్ళు ఎవరైనా దారిచూపిస్తే గొర్రెలమందలా కళ్ళు మూసుకుని వెళ్ళిపోతారు.

నిజం చెప్పాలంటే వాళ్ళందరికి పనిచేయాలన్న యిదేలేదు.

రవి ఆలోచించి, ప్రభుత్వానికి బంజరుభూములు పట్టాలకోసం వా చేతా దరఖాస్తులు పెట్టించాడు. రెవిన్యూ అధికారుల దగ్గరికి తిరి ఎలాగైతేనేం కొంత బంజరు భూమి వీళ్లకు వచ్చేలా చేశాడు.

ఆ ప్రదేశం అంతా రాళ్ళూ, రప్పలు, రక్కిసముళ్ళు అక్కడక్క ప్రదేశం వుంది.

గోపాలం మొదలైన వాళ్ళంతా తమకి లభించిన భూములు కుస్నారు.

బ్రహ్మయ్యవాళ్లు తరతరాలనుంచి ఆ బంజరు భూముల్లో మేపుకుంటున్నారు. ఈ భూమి రవీవాళ్ళకి దక్కకుండావుండాలని ఆయ ప్రయత్నం అంతా వ్యర్థమే అయింది.

రవికి యిదో ఘన విజయం.

భూషణం వాళ్ళకి మరో పరాజయం!

భూషణం పట్నంలోవున్న రవి స్నేహితుడు ఆనంద్‌ని అర్జెంటుగా రమ్మనమని చెప్పాడు. అతను రాగానే యీ గొడవంతా చెప్పి, రవికి దారికి తీసుకురమ్మనమని కోరాడు.

ఆనంద్ రవి దగ్గరకు వచ్చాడు.

"హాయిగా అమెరికా వెళ్ళాల్సిన వాడివి. నీకిదేం ఖర్మరా" అన్నా

రవి తను చేసిన పనులు చూపించాడు.

తన ధ్యేయం వివరించాడు.

ఎవరు ఏమనుకున్నా తను ముందుకు సాగిపోవాల్సిందే అన్నాడు

ఆనంద్ చాలా ముగ్ధుడయ్యాడు.

రవి కబుర్లవాడి కాదని, కార్యవాది అని అతనికి తెలుసు.

రవి పట్టుదల, ఆత్మస్థయిర్యం కూడా బాగా తెలుసు.



ఆనంద్ రవిని అభినందించాడు.

ఆనంద్ తండ్రికి ట్రాక్టర్ల కంపెనీ వుంది.

ఈ భూమిని ఒకసారి దున్ని, అంతా చదునుచేసేందుకు తమ ట్రాక్టర్‌ని పంపుతానని వాగ్దానం చేశాడు.

రవిని మందలిస్తానని వెళ్ళిన ఆనంద్ తిరిగివచ్చి అతన్ని అభినందిం చడంతో, భూషణానికి చిరాకెత్తింది.

"రవిని ప్రోత్సహించవలసిందిపోయి, మీరిలా నిరుత్సాహపరచకూడదు" అన్నాడు. భూషణానికి అరికాలుమంట నెత్తికెక్కింది.

ఆనంద్ నిజంగానే ట్రాక్టర్ పంపాడు.

రవి భూమి దున్ని చదునుచేశాడు.

దానిలో అందరూ కలిసి ఆనందంగా నాట్లు వేశారు. వాళ్ల సంతోషం చెప్పనలవి కాదు.

పంచె, షర్టుతో, చేతులనిండా బురద మరకలతో రవిని చూసిన వాళ్ళెవరూ, నాలుగు నెలలక్రితం మల్లెపువ్వుల్లాంటి బట్టలతో, దొరబాబులా వున్న మనిషి అని అనుకోరు.

అదదిక్కులేని రవి యింటి బాధ్యత రత్తి తీసుకుంది. రత్తికి ప్రాణంతో సమానం అయిన భీముడిని రవి దారికి తెచ్చి, పనిలో పెట్టాడు. రవి పరిచయం అయిన తర్వాత భీముడు తాగడం, జూదం ఆడడం చాలావరకు మానేశాడు.

కానీ వయసులో వున్న రత్తి, రవి యింట్లో చనువుగా మెలగడం అందరికీ కొత్త ఎబ్బెట్టుగా వుంది.

ఈ వార్తకి అనేక వికృతార్థాలు కలిపి రాధ చెవిని వేశారు కొంతమంది.

కానీ బావసంగతి తెలిసిన రాధ నమ్మలేదు.

రాధ నిద్రపోతోంది.

రవి కిటికీలోనుంచి రాధ మంచంమీద వెళ్ళిపడేలా రాయి విసిరాడు

కిటికీ దగ్గరకు వచ్చి తొంగిచూసింది.

రవి రాధని దిగిరమ్మన్నట్టు సైగచేశాడు.

రాధమెల్లగా, చప్పుడు కాకుండా, రహస్యంగా దిగి వచ్చింది.

రవి రాధని రెండుచేతులతో ఎత్తేశాడు.

"కళ్ళు మూసుకో." అన్నాడు.

రాధ కళ్ళుమూసుకుంది.

రవి రాధని అలాగే ఎత్తి తీసుకువచ్చి ఒకచోట దించి కళ్ళు

చూడమన్నాడు.

రాధ కళ్ళు తెరిచింది.

ఎదురుగా ఒకప్పుడు, ముళ్ళతో, పిచ్చి మొక్కలతో, కాలు పెట్టటానికి కూ

భయం వేసేట్టుండే ఈ బంజరుభూమి చదునుచేసి, పైరు నాటబడి క

లాడుతోంది.

రాధ సంభ్రమాశ్చర్యాలతో, అటువైపే చూస్తూ నిలబడిపోయింది.

రవి రాధ భుజాలచుట్టూ చేయివేసి తనవైపు తిప్పుకుంటూ.

"యిప్పుడు చెప్పు రాధా! నేను చేసింది పొరపాటేనంటావా! నేను వెళ్ళ

మార్గాన వెళ్తున్నానంటావా?" అన్నాడు.

రాధ కళ్ళు చెమ్మగిల్లినాయి.

నిశ్శబ్దంగా, అతని గుండెల్లో తలదాచుకుంది.

ఆ వెన్నెల్లో, ఆ పరిసరాల్లో, రవి సాన్నిధ్యం రాధకి స్వర్గంలా వుంది ప్రే

ప్రియులు కొద్దిసేపు కలతలు మర్చిపోయి కలల్లో తేలి పోయారు.

\+ + +



రాధ అర్ధరాత్రి వేళ వంటరిగా బైటనుంచి రావటం భూషణంగారు చూశారు.

ఎక్కడికి వెళ్ళావని కూతురిని నిలదీశాడు.

రాధ చెప్పలేకపోయింది.

భూషణంగారు కూతురిని మందలించారు.

యిలాంటివి తను సహించనన్నాడు.

రాధ బుద్ధి తెలిసిన తర్వాత మొదటిసారిగా తండ్రికి ఎదురుతిరిగింది.

బావ చేస్తున్న తప్పేమిటో చెప్పమంది. ఒకసారి వెళ్ళి అలా ఆ బంజరు భూమిని యిప్పుడెలా వుందో చూసి వస్తే బావ సమర్థత అర్థం అవుతుంది అంది.

భూషణంగారు రాధ అట్టేమాటలు మిగిలితే కాళ్ళూ చేతులు కట్టి తీసుకెళ్ళి మద్రాస్‌లోవున్న తన పింతల్లి దగ్గర దింపివస్తానని చెప్పాడు.

తండ్రితో ఘర్షణ పడాల్సి రావటంతో రాధలో అంతక్రితం రవితో గడిపిన మాధుర్యం అంతరించిపోయింది.

తన మనసు శరీరం బావకోసం ఎంత తపిస్తుందో, అనుక్షణం అతనికి దగ్గరగా వుండాలని ఎలా కోరుకుంటోందో తండ్రికి అర్థంకాదు. తను విడమర్చి చెప్పలేదు.

\+ + +

రాధ నిద్రపోయిందని నమ్మకంగా తెలుసుకున్న తర్వాత భూషణం, ఉత్తరీయం తలకు చుట్టుకుని కర్ర తీసుకుని, పొలంవైపు వెళ్ళాడు.

కొద్ది రోజులనుంచీ, అందరూ యీ బంజరుభూమిని గురించే మాట్లాడుతున్నారు.

ప్రతివాళ్ళ నోటినుంచి దానిగురించి ప్రశంసలే విన్పిస్తున్నాయి.

అదేమిటో చూస్తేగాని ఆయనకి నిద్రపట్టేట్టు లేదు.

పొలం దగ్గరికి వచ్చిన భూషణం నిజంగానే విభ్రాంతిచెందాడు. ఇ
బంజరుభూమేనా అన్న అనుమానం వచ్చింది ఆయనకి.

+ + +

వూళ్ళోకి హైస్కూలు వచ్చింది.

మనుష్యులు యిప్పుడిప్పుడే తాము శుభ్రంగా వుండటం, పరిస
శుభ్రంగా వుంచుకోవడం నేర్చుకుంటున్నారు.

రవి యిల్లు ఒక ఆఫీసులా తయారైంది.

అతనికి క్షణం కూడా విశ్రాంతి వుండదు.

ఇక్కడందరికీ రవిమీద గురి ఏర్పడింది.

అతను మంటల్లో దూకమన్నా దూకుతారు.

రవికి కూడా తృప్తిగా, ఆనందంగా అన్పించసాగింది.

ప్రభుత్వం యిస్తున్న ఋణాలని తీసుకుని కొంతమంది చేత చిన్న
కుటీర పరిశ్రమలు పెట్టించాడు.

స్త్రీ-పురుష భేదం లేకుండా అందరికీ పని కల్పించాడు.

రవికి వాళ్ళందరినీ చూస్తూంటే, కన్నకల నిజమైనట్టుగా వుంది.

కానీ, అతని ఆనందాన్ని భగవంతుడు కూడా చూడలేకపోయా
రవి సహనాన్ని యింకా పరీక్ష చేయదల్చాడా!

ఒక్కసారిగా పెద్ద గాలీవానా వచ్చింది.

ఓ మాదిరిగావున్న యిళ్ళనీ పడిపోయినాయి.

ఎక్కడ చూసినా నీళ్ళు, నీళ్ళు, చెరువు నిండిపోయింది. దానికి
కాస్తున్నవాళ్ళు వచ్చి రవితో చెరువుకి గండికొట్టకపోతే కొత్తగా సాగుచేసిన
అంతా మునిగిపోతుందని చెప్పారు.



కానీ, చెరువుకి గండికొడితే ఆ నీళ్ళన్నీ భూషణంగారి తోటవైపుకే వెళ్ళి
అక్కడ పూలతోటని నాశనం చేస్తాయి.

రవి లేచి వెళ్ళాడు.

పరిస్థితి చూశాడు.

తనే స్వయంగా చెరువుకి గండికొట్టాడు.

సుళ్ళు తిరుగుతూ ప్రవహిస్తున్న నీళ్ళు ఒక్కసారిగా రాధ తోటని ముంచేసి
ప్రవహింపసాగినాయి.

ఆ నీళ్ళ వరవడికి, అతి సుకుమారంగా పెరుగుతున్న రాధ పూలమొక్కలు
తప్పలేకుండా నాశనమైనాయి.

భూషణంగారు వూళ్ళో లేడు.

కోర్టువ్యాజ్యం పనిమీద సిటీకి వెళ్ళారు.

రంగడువచ్చి యీవార్త చెప్పగానే రాధ పరుగున తోటలోకి వెళ్ళింది.

నీళ్ళమీద పువ్వులు, ఆకులు తేలి కొట్టుకుపోతున్నాయి.

రాధకి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

పట్టరాని ఆవేశం వచ్చింది.

ఆ వానలోనే సరాసరి రవి యింటికి వెళ్ళింది.

రవి యిళ్ళు కూలిపోయిన వాళ్ళకి తన యింట్లో ఆశ్రయం యిచ్చాడు.
వాళ్ళకి భోజనాల ఏర్పాటు చూస్తున్నాడు.

రాధ ఆవేశంగా వచ్చి రవిని మాటలంది.

రవి పరిస్థితి వివరించబోయాడు.

రాధ విన్పించుకోలేదు.

"నువ్వు మూర్ఖుడివి, కర్కోటకుడివి, రాక్షసుడివి. ఆ తోట నాకు ప్రాణంతో
సమానం అని నీకు తెలియదూ? చేత్తో నాటిన దాన్ని నువ్వే నాశనం చేశావు.

నువ్వు నాశనం చేసింది తోటనికాదు నన్ను: నా మనసులో అనురాగ్ని
అర్థంగాదు-"

నిశ్చేష్టుడైన రవి, కొత్త విషయం వింటున్న వాడిలా రాధని చేతుల
దగ్గరకు తీసుకోబోయాడు.

రాధ నిర్లక్ష్యంగా అతని చేతులు తోసేసి సుడిగాలిలా వెళ్ళిపోయింది

తన మూలంగా రాధకి చాలా బాధ కలిగింది అనే విషయం రవి మన
కలుక్కుమనేలా చేసింది.

భూషణంగారు వూరినుంచి తిరిగివచ్చి జరిగినదంతావిన్నారు. రాధని పె
పంపేశారు. రాధ అభ్యంతరం చెప్పలేదు.

వూళ్ళో ఎవరికి తినటానికి తిండిలేదు.

భూషణంగారు, బ్రహ్మయ్య అందరూ షావుకారుని పిలిచి వాళ్ళకి
కానీ యివ్వటానికి వీల్లేదన్నారు.

ఎక్కడ చూసినా ఆకలి! ఆకలి!

రవికి పిచ్చెక్కేట్టుగా వుంది.

షావుకారుని అడిగితే యిప్పటికే చాలా బాకీలున్నాయని, ఒక్క పైసా
యిచ్చేది లేదని ఖచ్చితంగా చెప్పేశాడు.

రవి తల్లినగలు తీసుకుని పట్నంవెళ్ళి అవి అమ్మిడబ్బు తెచ్చాడు. అప్
తింటానికి తిండి లభించింది.

\+ + +

మెడ్రాస్‌లో రాధ చాలా సుస్తీపడింది.

ఈ వార్త రవికి తెలిసింది.

కానీ అతనికి అడ్రస్ తెలియదు.

రంగడు అడ్రస్ రహస్యంగా తెచ్చియిచ్చి రవిని తప్పకుండా
అమ్మాయిగారిని చూసిరమ్మనమని మరీ మరీ చెప్పాడు.



రవి సిటీ వెళ్ళాడు.

రాధ చాలా సుస్తీగా వుంది.

రవి ధైర్యం చెప్పబోయాడు.

రాధ తల తిప్పుతూ, "నాకు చావేశరణ్యం! నాన్నా నువ్వు ఇద్దరూ ఇద్దరే. పట్టుదల మనుష్యులు, మీ యిద్దరూ రాజీకి రారు. నేను మీ యిద్దరిలో ఎవరిని వదులుకోలేను" అంది.

రవికి రాధని ఎలా అనునయించాలో అర్థంగాలేదు.

రవి పల్లెకు తిరిగి వచ్చాడు.

అతని మనసుకి శాంతి లేదు.

క్షణ క్షణం కన్నీళ్ళతో రాధ ముఖమే కళ్ళెదుట నిలబడుతోంది. ఇలా పరిస్థితులు యింకోరకంగా ఎదురు తిరుగుతాయని అతను అనుకోలేదు.

తను చేసిన పనివల్ల కొన్ని కుటుంబాలు స్థిరత్వం పొంది దారికి వచ్చినాయి, సుఖపడ్తున్నాయి. నిజమే!

కానీ తన జీవితం!

రాధలేని జీవితం అతను వూహించలేకుండా వున్నాడు.

ఎదుటివారికి సహాయం చేయటంకోసం, తన జీవితం విషాదం చేసుకున్న దురదృష్టవంతుడు అవుతాడని అనుకోలేదు.

ఒక మంచిపని. తనశాంతి, సుఖం యిలా బలికోరుతాయని కూడా అనుకోలేదు.

ఈ లోపల ఒక విచిత్ర సంఘటన జరిగింది.

బ్రహ్మయ్య, ధర్మయ్య భూషణానికి ఆప్తమిత్రులుగా శ్రేయోభిలాషులుగా నటిస్తూనే, అతనికి తెలియకుండా ఒక దొమ్మీలో రవిని సఫా చేయాలని నిశ్చయించుకున్నారు. రవితో యీ వూరికి వచ్చిన పీడ రవితోనే పోతుందని వారి నమ్మకం.

ఆఖరి నిముషంలో భూషణానికి యిది తెలిసింది.

బ్రహ్మయ్యా వాళ్ళు ఈ విధంగా వెనకనుంచి దెబ్బతీస్తారని కల్లో కూ అనుకోని ఆయన నిశ్చేష్టుడయ్యాడు.

రౌద్రాకారంతో రుద్రమూర్తి అయిన భూషణం అల్లుడిని దక్కించుకోవటా వేగంగా అక్కడికి వెళ్ళాడు.

అప్పటికే దొమ్మీ మొదలైంది.

ఇరుపక్షాలూ సమానంగా వున్నారు.

భూషణం కర్ర తీసుకుని వాళ్ళలోకి వురికాడు.

బ్రహ్మయ్యవాళ్ళని గాయపరిచాడు.

తను గాయపడ్డాడు.

ఇంతలో పోలీసులు వచ్చారు.

అందరినీ హాస్పిటల్లో చేర్పించారు.

కోర్టులో కేసు పెట్టారు.

రవి చెప్పిన సాక్ష్యంవల్ల బ్రహ్మయ్య, ధర్మయ్యలకి జైలుశిక్షపడలేదు.

వాళ్ళు రవికి కృతజ్ఞతలు అర్పించుకున్నారు.

అందరు రవిలాంటి అల్లుడిని పొందినందుకు భూషణాన్ని అభి నందించా భూషణం సగర్వంగా మీసం సరిచేసుకున్నాడు.

రాధా రవిల వివాహం, ఆ చుట్టుప్రక్కల ఎప్పుడూ ఎవరు కనివిని ఎరగ వైభవంగా జరిగింది.

\+ \+ \+

# భార్య

పరంధామయ్య శుద్ధ శోత్రీయుడు. శిధిలమైపోతున్న సనాతన సాంప్రదాయాలు ఆ యింట్లో యింకా జీర్ణించేవున్నాయి. జానకమ్మ అతని భార్య, భర్త కనుసన్నల్లో నడుచుకునే ఉత్తమ ఇల్లాలు. పరంధామయ్యకి యిద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు. పెద్దకొడుకు పేరు రఘు. చిన్న కొడుకు పేరు శర్మ. పెద్దకూతురు శాంత. చిన్నకూతురు దుర్గ.

పరంధామయ్యకి కాలేజి చదవులు ఏమాత్రం యిష్టంలేదు. కానీ, రఘు ప్రతి క్లాసులో ఫస్టుగ వస్తూ, ప్రభుత్వం యిచ్చే స్కాలర్‌షిప్ సంపాయించటంతో, అతని చదువు నిరాటకంగా సాగిపోయింది. రఘు అంటే పరంధామయ్యకి ప్రాణం. చనిపోయిన తన తండ్రే మళ్ళీ తన కడుపున రఘుగా జన్మించాడని ఆయన ఛాందస విశ్వాసం. మళ్ళీ తను చనిపోగానే రఘుకొడుకుగా పుడ్తాడని ఆయన గాఢ నమ్మకము. తండ్రీ కొడుకులుగా, మా యిద్దరిదీ జన్మజన్మల సంబంధం అని అంటూ వుండేవాడు.

మారుతున్న కాలంతోపాటు, క్రొత్తతరానికి ప్రతినిధిగా, పెరిగి పెద్ద అయిన రఘుకి తండ్రి మూఢనమ్మకాలు ఛాందస భావాలు, ఒక్కోసారి చాలా విసుగు కలిగించేవి. కానీ రఘుకి తండ్రి అంటే ఉన్న విపరీతమైన గౌరవాభిమానాలవల్ల ఆ విసుగు బుద్బుదప్రాయం అయిపోయేది.

పరంధామయ్య పెద్దకూతురు శాంతకి భర్తపోయాడు. చిన్నతనంలోనే పొంది, అన్ని సుఖాలకి దూరం అయి యింట్లోనే వుంటోంది. రెండో కూ దుర్గకి వయసు వచ్చింది. పెళ్ళి చేయాలని సంబంధాలు చూస్తున్నారు. ఫాషన్లమీద చాలా మోజువుంది. కానీ ఛండశాసనుడైన తండ్రి అంటే హ

జానకమ్మకికూడా భర్త అంటే విపరీతమైన భయభక్తులు. ఆవిడ జీ వంటయింటికే అంకితం అయివుంటుంది. చాలా నియమనిష్టలతో, నిష్ఠ నమ్మకాలతో ఆ కాపురం సంవత్సరాలుగా జరిగిపోతోంది.

ఒక్క యింట్లో వాళ్ళకే కాదు. చుట్టూవున్న తెలిసిన కుటుంబాలకి కూడా పరంధామయ్య అంటే భయమే! అందరికీ సింహస్వప్నంలా బ్రతు వచ్చాడు.

రఘు ఎం.ఏ. పాసయి హైదరాబాద్‌లో లెక్చరర్‌గా చేస్తున్నా కుటుంబాన్నంతటినీ హైదరాబాద్ తీసుకువెళ్ళాలని అతని తాపత్రయం. పరంధామయ్య స్వస్థలం ఆయన విజయవాడ విడిచి రావటానికి ఏమా ఒప్పుకోలేదు. "తెల్లవారి లేచిన తర్వాత దుర్గదర్శనం చేసుకోందే వుండలే తాతలు, వారి ముత్తాతలూ, ఇక్కడ కృష్ణ ఒడ్డున ఐక్యం అయ్యారు. నేను నా విడిచి దూరంగా వెళ్ళలేను. నువ్వే యిక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకో ఖచ్చితంగా చెప్పారు. రఘు ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నిస్తున్నాడు.

+ + +

చల్లని సాయంకాలం, నది ఒడ్డున సుందరమైన ప్రకృతిలో, ఒక చె అనుకుని జయ కూర్చునివుంది. ఆమె ఒడిలో తలపెట్టుకుని రఘు పడు ఆకాశంలో మేఘాలని పరికిస్తున్నాడు. జయ అతనికి ఎంతో యిష్టమైన ఆప మెల్లని స్వరాన పాడుతోంది. జయ చేయి, రఘు గుండెల మీద తాళం వేస్తున్న వేళ్ళు కదులుతున్నాయి. రఘు సర్వం మరచి ఆ పాట వింటూ మునిగిపోయినట్టుగా పడుకున్నాడు. పాట ముగిసింది.



"నీ గొంతులో అమృతం వుంది. జయా!" అంటూ అతను ఆమె మెడచుట్టు చేతులువేసి దగ్గరకు లాక్కున్నాడు.

"చాలా పొద్దుపోయింది" అంటూ గుర్తుచేసింది జయ.

రఘు వులిక్కిపడ్డట్టుగా లేచాడు, "నాకు ఫర్వాలేదు, నీకు యిబ్బంది. మీ అత్త పంచాంగం విప్పుతుంది. పదపద" అన్నాడు.

వెళ్ళిపోవటానికి బయలుదేరే ముందు, రఘు జయని దగ్గరికి తీసుకున్నాడు. "నిన్ను విడిచి ఒక్కక్షణం కూడా వుండలేను అనిపిస్తోంది."

"నాక్కూడా" అంది జయ.

ఇద్దరూ నడక సాగించారు.

"నాన్నగార్కి వుత్తరం వ్రాశారా?' అంది జయ.

"ఆఁ!" అన్నాడు రఘు.

జయ నిట్టూర్చింది.

"మన పెళ్ళికి ఆయన అనుమతి యిస్తారంటారా? నిప్పులాంటి వంశంమీది. మసివున్న తల్లి జీవితం నాది. మా పిన్ని ఒకసారి చెప్పింది. మీ నాన్నకి చాలా పట్టింపట! చాలా ఖచ్చితమైన మనిషిట కదా!"

"నిజమే జయా! నాన్న అందరికీ పరమఛాందసుడుగా. ఆగ్రహమూర్తిగా కనిపిస్తారు. కానీ వాటివెనక అమృతంలాంటి మనసు వుందని ఎవరికీ తెలియదు. ఒకసారి ఆ అమృతం రుచిచూస్తే, ఇక ఎవరూ ఆయన్ని తప్పు పట్టలేరు."

"మీ అమ్మగారు?"

"అమ్మదేం లేదు. ఆవిడ జీవితం నాన్న జీవితంతో పాలు-నీళ్ళులా కలిసిపోయింది." జయ నిట్టూర్చింది.

"ఏమో రఘూ! నాకు చాలా భయంగా వుంది. ఈ వివాహం సవ్యంగా జరుగుతుందా? ఒకవేళ జరిగినా, ఎలాంటి ఆటంకాలు లేకుండా మనం కాపురం చేయగలమా?"

రఘు పక్కకు తిరిగి జయని తనకి అభిముఖంగా తిప్పుకున్నాడు.

జయను రెండుచేతులా పట్టి దగ్గరకు లాక్కుని గుండెలకి ఆనించుకున్నా

"జయా! పెళ్ళి జరిగేలా చూసే బాధ్యతనాది! తర్వాత అది విజయవం అయేలా చూసేపని నీది! మనిద్దరికి ఒకరిపట్ల యింకొకరికి, నమ్మ ప్రేమాభిమానాలు వున్నంత వరకూ, మన సంసార జీవితానికి ఎలాటీ ఆటంకా రావు. నీలో నమ్మకం ఏర్పరచుకో! నా మీద నమ్మకం వుంచు. నేను పెళ్ళి తెలిసిన తర్వాత, మా నాన్నని నొప్పించే ఏ పనీ చేయలేదు. నేను నిన్ను పెళ్ళా ఆయనకి పెద్ద గొడ్డలిపెట్టే అవుతుంది. కానీ తర్వాత నీ నడవడి, నీ వ్యక్తి అర్థం చేసుకున్న తర్వాత ఆయన తప్పక నన్ను ఆశీర్వదిస్తారు. ఆ నమ్మకం నాకు అందుకే యింత ధైర్యం చేస్తున్నాను. చెప్పు నాకు ప్రమాణం చెయ్యి. సహన నీ సౌశీల్యంతో నా కుటుంబంలో అందరినీ, నీవైపు తిప్పుకోటానికి ప్రయత్నిస్తా అను!" అంటూ చేయి చాచాడు.

జయ కళ్ళు చెమర్చినాయి.

"ఆ విషయం నువ్వు నాకు ప్రత్యేకంగా చెప్పాలా రఘూ!" అంది.

రఘు జయని గుండెలకి హత్తుకున్నాడు. "నాకు తెలుసు జయ మాణిక్యంలాంటి నువ్వు మాయింటికి శోభ తెస్తావనే నమ్మకం నాకుంది" అన్నా

"రఘూ! అమ్మ జీవితం మంచిదికాదని, నేను పతితకూతుర్ని అని, అంద యీసడించబడుతూ బ్రతికాను. నాకు నువ్వు పంచియిచ్చిన ప్రేమ అపురూపమై నీ అండంతో నేను జీవితంలో ఎన్ని ఎగుడుదిగుళ్ళయినా సహించగలను. నన్ను నమ్ము!" అంది.

"అయితే యివే మన పెళ్ళి ప్రమాణాలు" అన్నాడు రఘు చిరునవ్వుతో

జయ కళ్ళలో తడి మెరుస్తుండగా నవ్వుతూ తలవూపింది.

✦ ✦ ✦



ఆలస్యంగా యింటికి వచ్చిన జయని చూసి మేనత్త వాకిట్లో నిలేసింది.

"ఏమే! అయినాయా నీ తిరుగుళ్ళు" అంది.

జయ సమాధానం చెప్పబోతూండగానే, ఆవిడ అదేం వినిపించుకోకుండా, "అయినా చింతచెట్టుకి చామంతిపువ్వు పూస్తుందా ఎక్కడైనా? ఆ పాపిష్టిదాని కడుపున పుట్టిన నీకు మంచిబుద్ధులు ఎలా వస్తాయే! మీ అమ్మ మొగుడుపోయిన తర్వాత లేచిపోతే నువ్వు పెళ్ళి కాకుండానే, తిరుగుళ్ళు మొదలుపెట్టావు" అంది. జయని దించి వెళ్ళిపోతున్న రఘు ఈ మాటలు విని వెనక్కు తిరిగి దగ్గరగా వచ్చాడు.

"ఏమండీ! అనవసరంగా మాటలు మీరకండి. జయ నాతో వచ్చింది, జయా నేనూ పెళ్ళి చేసుకోబోతున్నాం.!" అనేశాడు.

"ఏమిటీ!" మేనత్తనోరు తెరిచింది.

"రఘూ!" ఖంగారుగా చూసింది జయ.

మేనత్త కాళికావతారం ఎత్తింది. "ఏమిటీ? పెళ్ళి చేసుకోబోతున్నారా! అయితే యిక మళ్ళీ మా యింట్లోదేనికో! నువ్వే తీసుకువెళ్ళు. నేను ఆడపిల్లలు గలదాన్ని. యిలాంటి తిరుగుబోతుదాన్ని యింట్లో పెట్టుకుంటే, నా కూతుళ్ళ పెళ్ళికూడాకాదు. వెళ్ళు యిప్పుడే తీసుకెళ్ళు దాన్ని. అంటూ లోపలికి వెళ్ళి జయ బట్టలు, పెట్టె తెచ్చి బైట గిరాటుకొట్టింది.

రఘు - జయ ప్రాన్పడిపోయినట్టు నిలబడ్డారు. మేనత్త కేకలు విని, ఇరుగూ పొరుగూ చేరారు.

"అత్తయ్యా! మేం పెళ్ళిచేసుకోవాలనుకున్న మాట నిజమే! కానీ యిప్పుడు కాదు!" జయ నచ్చచెప్పబోయింది.

"నోరు మూసుకో! నేనేం పిచ్చి వచ్చిందాన్ని అనుకున్నావా? పెళ్ళి చేసుకునే వాడికి యిప్పుడే తీసుకెళ్ళటానికి భయం ఎందుకే! అట్లా గుటకలు మింగుతాడే! వెళ్ళవే!" అప్పటికే అక్కడికి, ఇరుగు, పొరుగూ అందరూ వచ్చి ఏమిటేమిటంటూ చూశారు. జయ నిస్సహాయంగా రఘువైపు చూసింది.

రఘు ముఖం ఎర్రబడింది. నిశ్శబ్దంగా వెళ్ళి జయ పెట్టె తీసుకున్నా
"జయా! నీబట్టలు తీసుకో వెళదాం" అన్నాడు గంభీరంగా.

జయ తన బట్టలు తీసుకుని, నిద్రలో నడుస్తున్నదానిలా అతని
నడిచింది.

"పీడ విరగడైయింది." మేనత్త వెనకనుంచి మెటికలు విరిచింది.

\+ + +

పరంధామయ్యగారు పడక్కుర్చీలో కూర్చున్నారు. ఆయన కెదు
చలమయ్య, అతని కొడుకు జోగయ్య. నిలబడివున్నారు. ఇద్దరిముఖా
గండుపిల్లులా వున్నాయి.

"మీరెన్నయినా చెప్పండి పరంధామయ్యగారూ మా నాన్నతో నేను చచ్చి
కలిసివుండను. వేయి రూపాయలు కట్నం తక్కువైందని, నా భార్యని కాపురా
తీసుకు రావద్దంటాడు. ఇన్నాళ్ళుగా, రెక్కలు ముక్కలు చేసి వ్యవసాయంచేసి యి
తెచ్చిపోస్తున్నాను. అంది చూసయినా ఆ వేయి వదిలేయచ్చుకదా! అక్కడ దా
తండ్రిపోయాడు. అన్నలు విదిలుస్తున్నారు. నేను బ్రతికుండగా దానికి ఆ ఖ
ఎందుకు రావాలీ అంట! ఈయన మూలంగానే కదా! నేను ఓపిక పట్టినన్నా
పట్టాను. ఇక నావల్లకాదు. దాని వుసురు నేనుపోసుకోలేను. ఇష్టమైతే నా
భార్యతోకూడా నేను వాళ్ళదగ్గర వుంటాను. కాదంటే వేరేపోతాను."

"అసలు సంగతి అదికాదు పరంధామయ్యగారూ! వీడు వ్యవసాయం
నాలుగురాళ్ళు వెనకేస్తున్నాడు. అదంతా మేం తినిపోతున్నాం అని వీడి ద
లేకపోతే యిన్నాళ్లు లేంది వీడికిప్పుడు పెళ్ళాం కావల్సివచ్చిందా! చేస్తు
వున్నాడుగా, ఆ కుంటిరత్తయ్య కూతురిని వుంచుకుని! కాపురం!" అంటూ చేతు
తిప్పాడు.

"ఇదుగో!" అంటూ కొడుకు తండ్రిమీదికి వెళ్ళాడు.

"ఏం చేస్తావురా?" అంటూ చలమయ్యకూడా మీదికి వచ్చాడు.



పరంధామయ్య చప్పున కుర్చీలోంచి లేచివెళ్ళి తండ్రి కొడుకులని విడదీశాడు. "మీరిట్లా కాట్లకుక్కలా కస్సుబుస్సుమంటే ఏ ప్రయోజనం. యిద్దరూ యిలా కూర్చోండి చెబుతాను." అంటూ యిద్దరినీ దూరదూరంగా కూర్చోపెట్టాడు. "ఇదుగో చలమయ్యా! పాత కక్షలెట్లయినా వుండనీ నీ కోడలు తండ్రి నిన్ను ఎంతయినా అవమానించనీ! వాడు భార్యను తెచ్చుకుంటానంటే సరేననడం నీ ధర్మం! నీ పౌరుషం నేను కాదనటం లేదయ్యా! నువ్వు నీ కోడలి చేతి గంజినీళ్లు తాగనవసరం లేకుండా, నీ కూతురిని పెట్టుకుని విడిగా వుండు. ఇదిగో జోగులూ! యిక నువ్వు! నిన్ను అంత కష్టపడి పెంచి పెద్దచేసిన తండ్రిని నువ్వలా మాటలు అనడం బాగాలేదు. రేపు నువ్వుకూడా ఒక తండ్రివి అయితేగానీ, నీకు ఆ కడుపుతీపి తెలిసిరాదు. మీ నాన్న వేరేవుంటాడు. వాళ్ళ మంచి చెడ్డలన్నీ నువ్వే చూడాలి. మీ నాన్న పెద్దవాడయ్యాడు. బ్రతికినన్నాళ్లు బ్రతకడు. ఈ వయసులో ఆయన్ని సుఖంగా, శాంతంగా బ్రతికేలా ఏర్పాటు చేయడం నీ ధర్మం. ఏమంటావు" అన్నాడు.

"నేనేం కాదనడం లేదుగదండీ" అన్నాడు జోగయ్య.

తండ్రీ కొడుకులు ఎలాగైతేనేం, చివరికి రాజీపడి పరంధామయ్య చెప్పినట్టు చేయడానికి యిష్టపడి వెళ్ళిపోయారు.

వాళ్ళని పంపించి లోపలికి వచ్చిన పరంధామయ్య భార్యని మంచినీళ్లు తీసుకురమ్మని కేకపెట్టాడు. ఇంతలో పోస్ట్‌మాన్ ఉత్తరం తెచ్చిపడేసి వెళ్ళాడు. జానకమ్మ మంచినీళ్ళు తెచ్చి యిస్తూ "ఎక్కడినుంచండీ?" అని అడిగింది.

"మా నాన్న వ్రాశాడే!" అన్నాడాయన. రఘుని ఎప్పుడు ఆయన పేరుపెట్టి పిలవడు. మా నాన్న, మాతండ్రి, మాబాబు అంటాడు. అదే శర్మ అయితే, నీ సుపుత్రుడు, మన వంశోద్ధారకుడు అంటాడు.

జానకమ్మ భర్తకెదురుగా నిలబడింది.

ఆయన పూర్తిగా ఒకసారి చదివి తర్వాత భార్యకి చదివి వినిపించాడు. రఘు ఉత్తరంలో, దీపావళి పండగకి యింటికి వచ్చేటప్పుడు, అందరికి ఒక కొత్త కానుక తెస్తానని వ్రాశాడు. ఏమై వుంటుందా అని ఆయన వూహాగానం చేశారు.

రఘు వ్రాసిన ఉత్తరం చదివి, దుర్గ, శర్మకూడా "ఆ బహుమ
వుంటుందా?" అని వూహాగానం చేశారు.

"అన్నయ్య తప్పకుండా ఏదో మంచిదే తెస్తాడు" అంది శాంత.

ఇంట్లో అందరూ రఘు రాకకోసం ఎదురు చూడసాగారు.

\+ + +

కాలేజి నుండి యింటికి వచ్చిన రఘూకి, జయ కాఫీ తెచ్చి యి
రఘు కాఫీకప్పు పక్కనపెట్టి భార్యని దగ్గరకి లాక్కున్నాడు. జయ
కౌగిలిలోనుండే, ఎదురుగావున్న కాలెండర్ వైపు చూపించి "ఈరోజుకి వా
అంది.

యిద్దరూ రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుని సరిగ్గా వారం అయింది.

"అప్పుడే వారం అయిందా! ఎనిమిదిరోజులు గడిచాయా?" రఘు ఆ
నటించాడు.

"కాఫీ తాగండి. చల్లారిపోతుంది." జయ అతని కౌగిలి తప్పించుకుని
వెళ్ళింది.

రఘు కాఫీ తాగడం పూర్తి చేస్తుండగా, 'యింటి దగ్గరనుంచి ఉ
వచ్చింది.' అంటూ కవరు తెచ్చి చూపించింది.

రఘు చప్పున కాఫీ కప్పు టేబుల్ మీద పెట్టేసి ఖంగారుగా '
నాకింతవరకూ చెప్పలేదే?' అంటూ లేచి జయ దగ్గరగా వచ్చాడు. జయ
దూరంగా పరుగెత్తి, ఉత్తరం వెనక్కు దాచేసింది.

"నువ్వు చూశావా?"

"ఆc!" కళ్ళు తిప్పింది.

"ఏం వ్రాశారు?"



"ముఖం వాచేలా చివాట్లు వేశారు. నీకు బుద్ధుందా లేదా? అలాంటి పిల్లని
పెళ్ళి చేసుకోటానికి నీకెంతధైర్యం? నిన్ను నరుకుతా, నమిలేస్తా అని వ్రాశారు"
అంటూ యాక్షన్ చేసి చూపెట్టింది.

రఘు నిజంగా భయపడిపోయినట్టే నటించాడు.

"యిప్పుడెలా జయా!" అన్నాడు దిగులు నటిస్తూ.

"భలేవారండీ! యిదంతా నిజమేననుకున్నారా? నేనసలు చింపి చూడనేలేదు"
అంటూ నవ్వుతూ దగ్గరకి వచ్చి యిచ్చింది.

"నేనప్పుడే అనుకున్నాన్లే!" అన్నాడతను నవ్వుతూ.

రఘు ఉత్తరం చదివి వినిపించాడు. అందులో జయ ఆశించినవేవీలేవు.
పండగకి తప్పక రమ్మనమని, వీలయితే ఎక్కువరోజులు శలవుపెట్టి రమ్మనమని
వుంది.

"యిదేమిటండీ! మన విషయం ఏమీ వ్రాయలేదే?" బేలగా అంది జయ.

"వాళ్ళు నేను తేబోయే బహుమతికోసం వేయికళ్ళతో చూస్తానని వ్రాశారుగా."

"అంటే?" అర్థంగానట్టు అడిగింది.

"నేను వాళ్ళకి యివ్వబోతున్న బహుమతి నువ్వే?" అంటూ జయ బుగ్గ
గిల్లాడు.

"అయితే మనం పెళ్ళి చేసుకున్నట్లు మీరు వ్రాయలేదా?"

"ఊహుc. అది ఉత్తరంలో వ్రాసేది కాదు. నేను స్వయంగా చెప్పాలి!" అన్నాడు.

\+ + +

జయా-రఘూ ఎంతో వుత్సాహంగా బజారుకెళ్ళి యింటికి తీసుకు వెళ్ళాల్సిన
సామానుకొన్నారు. రఘు చెల్లెళ్ళని, తమ్ముడిని, తల్లితండ్రులని పేరు, పేరునా
చెప్తూ వారి గుణగణాలు వివరిస్తూ అందరికీ బట్టలు కొన్నాడు.

రఘు శలవు పెట్టాడు. దంపతులిద్దరూ ఎంతో వుత్సాహంగా ప్రయాణం అయ్యారు.

"ఏమిటో నాకు భయం వేస్తోందండీ!" అంది జయ బేలగా.

"ఎందుకు!" లాలనగా చూశాడు.

"వాళ్ళేమంటారో ఏమిటి?"

"మన పెళ్ళి ప్రమాణాలు ఒకసారి గుర్తుచేసుకో! ఏదీ యింకోసారి చె అన్నాడు.

"సహనంతో, శాంతంతో, అత్తవారి కుటుంబాన్ని నాపట్ల ప్రసన్నం చే కుంటాను. మీమీద ఒట్టు!" చిలకలా అప్పచెప్పింది జయ.

"అదీ అలావుండాలి! గుడ్ గర్ల్! జయా! నీవ్యక్తిత్వంమీద నాకు విశ్వా వుంది! ఆలస్యంగానైనా, అమ్మా నాన్నా నిన్ను తప్పక కోడలిగా అంగీక ఆదరిస్తారు. వాళ్ళ కొడుకుని నేను! వాళ్ళ మనసు నాకు బాగా తెలుసు!" అన్నా రఘు గంభీరంగా.

+ + +

జయ రఘూ ప్రయాణం చేస్తున్న బస్సు, హైద్రాబాద్‌నుంచి 20 కి దూరం వెళ్ళకుండానే యాక్సిడెంట్‌కి గురి అయింది. అందరూ చాలా గాయప కొద్దిమంది మాత్రం అదృష్టవశాత్తూ ఎలాంటి గాయాలు తగల కు తప్పించుకున్నారు.

రఘుకి తలమీద బలమైన గాయం అయింది జయకి దెబ్బలేం తగల

హాస్పటల్లో, చావు బ్రతుకులమధ్య వున్న రఘుని అతని ప్రాణస్నేహి డాక్టరు వేణు చూశాడు. జయ-రఘు పెళ్ళిచేసుకున్న విషయం అతనికి ఒ తెలుసు. రఘుకి అతను శ్రద్ధగా వైద్యం చేయించే ఏర్పాట్లు చేశా అయోమయంగా, మతిపోయినట్టుగా, శోకమూర్తిలావున్న జయని తన య తీసుకెళ్ళి ఆశ్రయం యిచ్చాడు.



డాక్టర్ వేణు జయకి చాలా ధైర్యం చెప్పాడు. రెండు మూడు రోజులు గడిచినాయి. రఘు మృత్యుకోరల నుంచి బైటపడ్డాడు. కానీ అతని గతస్మృతులు మరచిపోయాడు.

వేణు ఈ వార్త వినిపించగానే జయకి గుండెలు బద్దలయినంత పని అయింది.

రఘు తలమీద గాయం పూర్తిగా మానటానికి కనీసం రెండు మూడు నెలలైనా పడుతుంది. అంతవరకూ అతన్ని కంటికి రెప్పలా కాపాడాలి. ఎలాటి వుద్రేకానికి గురికానివ్వకూడదు.

జయకి చెప్పి డాక్టర్ వేణు, రఘుకి యాక్సిడెంట్ అయిన ఉదాంతం పరంధామయ్యకి వుత్తరం వ్రాశాడు.

+ + +

వుత్తరం చూడగానే పరంధామయ్య, భార్యా పరుగెత్తుకువచ్చారు. మతి పోతం తప్పిన కొడుకుని చూసి ఆయన భోరున విలపించాడు. యిద్దరు ముగ్గురు పెద్ద స్పెషలిస్టులకి చూపించినా, వాళ్ళు కూడా వేణుచెప్పిన మాటే చెప్పారు. పరంధామయ్యగారు కృంగిపోయినట్టు అయ్యారు.

వేణు యింట్లో, అహర్నిశలూ రఘుని కంటికి రెప్పలా కాపాడుతున్న జయని చూసి, ఆయన వేణుని 'ఈ అమ్మాయి ఎవరు?' అని అడిగాడు.

"మీరే అడగండి." అని వేణు తప్పించుకున్నాడు.

పరంధామయ్యగారు, ఎంతో వాత్సల్యంగా చూస్తూ "వాడికి కన్నతల్లిని మరపించేట్టు, సేవలు చేస్తున్నావు. ఎవరు తల్లీ నువ్వు! మా అబ్బాయికీ నీకూ ఏమిటీ సంబంధం!" అని అడిగారు.

జయ పయిటలోంచి మంగళసూత్రం తీసి చూపించింది.

"యిదీ మా అనుబంధం!" అంటూ, రఘు తను రిజిష్టర్ మేరేజ్ చేసుకున్న విషయం చెప్పలేకచెప్పింది.

పరంధామయ్య ముఖంలో శరవేగంగా రంగులు మారాయి.

"అబద్ధం!" అన్నాడు అరిచినట్టుగా.

వేణుకూడా అక్కడికి వచ్చాడు.

"నిజమే బాబాయ్! దీనికి నేనే సాక్షిని" అన్నాడు.

పరంధామయ్య వుగ్రుడయిపోయాడు యిది పూర్తిగా అసత్యం అని, వ
యిలాంటి వంచన తనకెన్నడూ చేయడని అన్నాడు. ఇందులో ఏదో మోసం వుం
అన్నాడు.

వేణుని కూడా తిట్టాడు.

అప్పటికప్పుడు, రఘుని తనవెంట తీసుకువెళ్ళిపోతానని జయ విష
తనకి తెలియదని అన్నాడు.

వేణుకి పరిస్థితి విషమిస్తోందని తెలిసింది.

"ఈ పరిస్థితుల్లో జయ సహచర్యం ఉపచరణ రఘుకి ఎంతయినా అవస
జయరావటం మీకు యిష్టంలేకపోతే రఘుని ఇక్కడే వుండనివ్వండి. నేను పంప
అన్నాడు.

పరంధామయ్యగారు, హతాశులైనట్టు చూశారు.

"మా యిద్దరికీ పెళ్ళిఅయినట్టు చట్టరీత్యా ఆధారాలున్నాయి. నన్ను రా
పక్షంలో, నా భర్తని నేను పంపను, ఆ అధికారం నాకుంది!" అంది జయ.

పరంధామయ్య వురిమిచూశాడు. కాని చిత్తశుద్ధితో నిలబడిన జయ
చూపులు కించిత్తుకూడా భయపెట్టలేదు.

"సరే! తగలడమను!" అన్నాడు వేణుతో.

ఆయనకి రఘుకి మతిపోయిందనే బాధకంటే, ఈ అమ్మాయిని పె
చేసుకున్నాడనే బాధే ఎక్కువైపోయింది.

భర్త అండదండలతో, అతను ఇచ్చే మనస్థయిర్యంతో అత్తవారింట్లో అడ
పెట్టాల్సిన జయ, వంటరిగా, మతిస్థిమితం తప్పిన అతనిని వెంటబెట్టుకు



యింటికి వచ్చింది. మామగారి కోరచూపులు, అత్తగారి నిర్లక్ష్యం, ఆడబడుచుల యీసడింపులు జయ ఆశించినట్టే ఎదురయినాయి. కానీ జయ ధైర్యం చెక్కు చెదరలేదు. మాటి మాటికి రఘుకి చేసిన పెళ్ళిప్రమాణాలే నెమరు వేసుకో సాగింది. పరిస్థితులు ఎంత చిత్రంగా మారినాయి? జయకి జీవితం అగ్ని పరీక్షలా తయారైంది.

గాయపడి, మతిస్థిమితం కోల్పోయిన రఘుని చూడటానికి చాలామంది వచ్చారు. అందరికళ్ళూ జయమీద ప్రశ్నార్థకంగా నిలిచిపోయాయి.

పరంధామయ్యని ఎవరండీ యీ అమ్మాయి! అని అడుగక వాళ్ళు వదలలేదు... "మా వేణు పంపిన నర్స్..." అని సమాధానం చెప్పాడు. జయ ఈ జవాబు వింది.

జయకి-రఘుకి ఇంటికి ఎడంగావున్న గదియిచ్చారు. జయ యింట్లోకి రావటానికి వీల్లేదని పరంధామయ్య ముందే చెప్పాడు. ఆయన పెట్టిన షరతులన్నిటికీ జయ అంగీకరించింది. అక్షరాల ఆచరించసాగింది కూడా.

రఘుకి-జయకి భోజనం క్యారియర్‌తో వస్తుంది. కానీ ఆ క్యారియర్ యింట్లోకి రానివ్వరు. అది బైట వుండాల్సిందే!

+ + +

రఘుకి దాదాపు శిష్యుడిలాంటివాడు పాండు. పాండుకి రఘు యాక్సిడెంట్ విషయం తెలిసింది. జయకి సానుభూతి చూపించాడు. జయకి చాలా ఆసరాగా నిలిచాడు. జయకి ఏది కావాలన్నా నిముషాలమీద తెచ్చి ఇచ్చేవాడు.

ఒక నెల గడిచింది.

జయ ఆ వూళ్ళో ట్యుటోరియల్ కాలేజీకి, లెక్చరర్ పోస్టుకి అప్లయ్ చేసింది. ప్రిన్సిపాల్‌ని కలిసి తనగాథ వినిపించింది. ఆయన ఎంతో సానుభూతి చూపించి జయకి వుద్యోగం యిచ్చాడు.

జయ మంగ అనే అమ్మాయిని చేతిక్రింద పనికి కుదుర్చుకుంది. ప్రిన్సి గారిని అడిగి అడ్వాన్స్ తీసుకుంది. పొందుని సాయం తీసుకెళ్ళి బజా వంటసామాను, మొదలైనవి, ముఖ్యావసర వస్తువులు కొని తెచ్చింది.

దుర్గ అహర్నిశలూ జయ ఏంచేస్తున్నది సి.ఐ.డి.లా కనిపెడుతూ, ఎ కప్పుడూ తల్లిదండ్రులకి ఈ వార్త వినిపించింది.

జయ సామానుకొని తెచ్చింది అని చెప్పగానే, పరంధామయ్య పెద్ద పె అంగలేస్తూ, జయగదికి వచ్చాడు.

"ఏమిటిది?" అని నిలదీశాడు.

"ఎన్నాళ్ళని మీమీద ఆధారపడటం! నా కాళ్ళమీద నేను నిలబడా అనుకున్నాను!" అంది జయ నిబ్బరంగా.

"డబ్బు ఎక్కడిది నీకు?"

జయ వుద్యోగం వచ్చిన వైనం చెప్పింది.

"ఏమిటీ! వుద్యోగం చేస్తావా?" ఆయన మొహం పాలిపోయింది.

"అవును! భగవంతుడి దయవల్ల నాకు డిగ్రీ వుంది. ఒకనాటి పనికి అదిగాక వారికి మందులకి, టానిక్కులకి చాలా డబ్బుకావాలి! మిమ్మల్ని బాధపెట్ట భావ్యంకాదు అనుకున్నాను."

పరంధామయ్య సమాధానం చెప్పలేకపోయాడు. వెళ్ళినదానికంటే, రెట్టి వేగంగా తిరిగి వచ్చాడు. 'వుద్యోగం చేస్తుందిట, వుద్యోగం!' అంటూ గింజు కున్నా జయని ఆటంకపరచలేని ఆయన యింట్లో వాళ్ళమీద చీటికీ మాటి ఎగిరిపడసాగాడు. జయ చదువుకున్నపిల్ల. తన మంచిమనుసుతో సౌశీల్యం ఖచ్చితమైన ప్రవర్తనతో ఎదుటవారిని నోరెత్తలేనట్టుగా చేస్తుంది.

జయ పరంధామయ్య చెప్పినట్టు కేవలం నర్స్‌కాదని వూళ్ళో అయి అనుమానాలు రాసాగినాయి! గుసగుసలు మొదలైనాయి! జయ వుద్యోగం కూ చేయటం చూసి వారి అనుమానాలు స్థిరపడ్డాయి.



పరంధామయ్య అంటే గిట్టనివాళ్ళు ఇంటికివచ్చి మరీ దెప్పిపొడుపుగా మాటలు అని వెళ్ళేవారు!

పరంధామయ్య యీ అవమానం మింగలేక కక్కలేక వేగిపోతున్నాడు. ఆయన లాయర్ దగ్గరకెళ్ళి జయని వెళ్ళగొట్టేమార్గం ఆలోచించాడు. కానీ లాయరుగారు అలాంటిదేం కుదరదని చెప్పటంతో ఆయనకి మరింత నీరసం వచ్చింది!

శర్మ జయ కాలేజీకి వెళుతుంటే పోకిరీగా మాట్లాడి జయచేత చెంపదెబ్బ తిన్నాడు.

ఈ మాట వినగానే, అందరూ నిశ్చేష్టులయ్యారు! పరంధామయ్య శర్మనే ఛడామడా తిట్టి తన ఆగ్రహం అంతా తీర్చుకున్నాడు. దుర్గ జయ కనిపిస్తేచాలు. సూటీపోటీగా మాటలు అనేది. శాంతమాత్రం జయని ఏమీ అనేదికాదు. సానుభూతిగా చూసేది! జయ శాంతతో మాట్లాడటానికి ప్రయత్నించింది కానీ శాంత బెదురుగా పారిపోయింది.

జానకమ్మ కొడుకుని చూడటానికి వచ్చే నెపంతో ఇంట్లోచేసిన వేమైనావుంటే, కొంగుచాటునతెచ్చి, అక్కడ బల్లమీద పెట్టి వెళ్ళిపోయేది.

జయకి అత్తగారన్నా - శాంత అన్నా ఎంతో అభిమానం కలగసాగింది.

మంగ యిక్కడ, అక్కడ పనిచేస్తూ, ఒకరి విషయాలు ఒకరికి తెలియటానికి తోడ్పడేది.

\+ + +

దుర్గకి పెళ్ళి సంబంధం వచ్చింది. కాని వాళ్ళు కట్నం ఎక్కువ కోరటంతో, తిరిగిపోయింది.

ఈ సంగతి మంగద్వారా విన్న జయ తన నగలుఅమ్మి డబ్బు తెచ్చి మామగారికి యిచ్చింది.

ఆ డబ్బు చూడగానే ఆయన వుగ్ర నరసింహమూర్తి అయ్యాడు!

"డబ్బుతో మమ్మల్ని కొనాలనుకుంటున్నావా!" అంటూ తిట్టి పంపించాడు.

జయకి కళ్ళల్లో నీళ్ళు తిరిగినాయి! ఇవతలకి వస్తుంటే శాంత మా సానుభూతిగా చూసింది.

+ + +

జయ యింట్లో పెట్టిన డబ్బు శర్మ అర్ధరాత్రి వచ్చి కొట్టేయబోతూ పట్టుబ

జయ అతన్ని చూసి నిర్ఘాంతపోయింది! "శర్మా! నువ్వా! వుండు మీ నా పిలుస్తాను!" అంది.

శర్మ జయ కాళ్ళకి చుట్టేసుకున్నాడు. తనకి చాలా అప్పులు వున్నాయని బాధ పడలేక యింతపని చేశానని చెప్పాడు. నాన్నకి తెలిస్తే చంపేస్తా తెలియనీయ వద్దనీ ప్రాధేయపడ్డాడు.

జయ అతని అప్పులు ఎంతో కనుక్కొని రెండు వందలు తీసి యిచ్చి జయ మంచితనానికి శర్మ సిగ్గు పడిపోయాడు.

+ + +

అర్ధరాత్రివేళ జయ గదిలోనుంచి వస్తున్న శర్మని చూసి పరంధామ వేరేరకంగా అర్థం చేసుకున్నాడు. కొడుకుని జుట్టుపట్టిలాగి, ఎడాపెడా కొట్టా

ఈ గలభా విని అందరూ లేచి వచ్చారు. జయకూడా వచ్చింది. జ శర్మని కొట్టవద్దని అడ్డుపడింది.

"నీ గదిలోకి వీడు యింత రాత్రివేళ ఎందుకు వచ్చాడో చెప్పు" అం నిలదీశాడు.

శర్మ భయంగా జయవైపు చూశాడు.

జయ ఆ కళ్ళలో ఆర్థింపుచూసి అసలు విషయం చెప్పలేకపోయింది.

అందరికీ యీ సంఘటన ఎలాగో అనిపించింది.

+ + +



మర్నాడు శర్మ జేబులో డబ్బు చూసి, దుర్గ తండ్రికి చెప్పేసింది. పరంధామయ్య కొడుకుని బాగా తిట్టాడు. జయ డబ్బు ఎరచూపించి శర్మని లొంగదీసుకుంటోంది అనుకున్నాడు.

ఆ విధంగా జయకి జీవితం అణువణువూ కత్తిమీద సాములా తయారైంది.

+ + +

పరంధామయ్య చేతిలోవున్న డబ్బు అంతా అయిపోయింది. రఘు సంపాదన లేకపోవడంతో యింట్లో యిబ్బందులు ప్రారంభమైనాయి. జయ కాపురం నానాటికి స్థిరపడుతోంది. జయ యింటి దగ్గర ట్యూషన్లుకూడా చెప్పసాగింది.

+ + +

పరంధామయ్య చాలా కృంగిపోయాడు! అతనికి రఘు అస్వస్థత, యింట్లో యిబ్బందులు మోయలేని భారమైనాయి. అన్నిటకంటే ఆయనకి మళ్ళీ తను చచ్చిపోయి, రఘు కడుపున పుట్టాలనే ఆశ సమూలంగా పెరికివేయబడింది. జయలాంటి అప్రాచ్యురాలిని తల్లిగా తనెలా స్వీకరించగలడు! ఎన్ని జన్మలనుంచో వస్తోంది అనుకున్న ఋణానుబంధం ఈ జన్మతో తీరిపోయినట్టు కృంగి పోసాగాడు.

రోజూ దేవాలయానికి వెళ్ళి, దుర్గని 'అమ్మా! జగజ్జననీ! నాకు మళ్ళీ పుట్టుక అనేది లేకుండా చేయితల్లీ!' అని దండం పెట్టేవాడు.

వయసు వచ్చిన దుర్గ పాండుతో చనువు పెంచుకుంది. ఒకరోజు అతని యింటికి వెళ్ళింది. వయసులో వున్న యిద్దరూ కోర్కెకి బానిసలయ్యారు.

ఫలితంగా దుర్గ గర్భవతి అయింది.

ఈ వార్తవిన్న జానకమ్మ హడలిపోయింది.

దుర్గకి రహస్యంగా గర్భం తీయించాలని ఆవిడచేసిన ప్రయత్నం, దుర్గ ప్రాణంమీదికి తెచ్చింది. కానీ గర్భం పోలేదు.

ఈ వార్త తెలిసిన పరంధామయ్య నిలువునా నీరయిపోయాడు. అ
అశాంతితో కృంగిపోతున్న ఆయనకి ఇది యింకొక గొడ్డలిపెట్టు అయింది.

యింట్లో తాండవిస్తున్న దరిద్రం! ఎదుర్కోలేని సమస్యలు! పరంధామయ్య
నవనాడులూ కృంగిపోయినట్లయినాయి.

\+ + +

దుర్గ విషయం విన్న జయ పాండుని పిలిచి మందలించింది. దుర్గ జీవిత
అల్లరిపాలు కాకముందే, వెంటనే ఆ మూడు ముళ్ళూ వేయమని కోరింది. పాండు
అంగీకరించాడు.

కానీ యీ విషయం, పరంధామయ్య దగ్గిర ఎత్తే సాహసం ఎవరికీలేదు.
చివరికి జయ తనే ధైర్యం చేసింది.

పరంధామయ్య రోజూ ఒక గంట రఘుతో గడుపుతాడు. ఆ రోజున ఆయన
వచ్చిన సమయంలో, జయ మెల్లగా చెప్పింది.

పరంధామయ్య ఒంట్లో శక్తి అంతా ఖర్చు అయిపోయినట్టు, ఆగ్రహ
పడటానికి కూడా ఓపిక లేనివాడులా కూర్చున్నాడు.

"పాండు బుద్ధిమంతుడు. మీరంటే విపరీతమైన గౌరవాభిమానాలు వున్నాయి.
కష్టపడితే పైకిరాగల తెలివితేటలున్నాయి. స్థితికి కాస్త తక్కువ అయితే మాత్రమే
ఎప్పుడో పాండు తండ్రి జైలుకువెళ్ళి వచ్చాడన్న సంగతి మనకివద్దు. మనకి
కావాల్సింది మన దుర్గ క్షేమం. మన వెంటనే దుర్గకి పాండుతో పెళ్ళి చేయకపోతే
దుర్గ ఈ అవమానానికి భయపడి, ఏ అఘాయిత్యం అయినా చేయవచ్చు" అంటూ
నచ్చచెప్పింది.

శిలా ప్రతిమలా కూర్చున్నాడు పరంధామయ్య. జయ చెప్పినదంతా నిజమే.

ఈ కుటుంబం యిప్పటికే నవ్వులపాలు అయింది. ఇక యిది కూడా
బయటికివస్తే బ్రతికే పనేలేదు.



పరంధామయ్య దుర్గని పిలిచి అడిగాడు. దుర్గ పాండుని చేసుకుంటానంది.

పాండ, దుర్గల వివాహం నిరాడంబరంగా జరిగింది.

తన చేతిక్రింద తక్కువ బ్రతుకు బ్రతికిన శంకరయ్య కొడుకు పాండుకి కాళ్ళు కడిగి కన్యాదానం చేస్తుంటే పరంధామయ్య చేతులు వణికాయి. పెదవులు అదిరినాయి! శరీరం తూలింది.

ఎన్నో రోజులనుంచి అనేక రకాల దిగుళ్ళతో కృంగిపోయిన ఆయన ఆ క్షణం భరించలేనట్టుగా, అక్కడ స్పృహ తప్పిపడిపోయాడు. దుర్గ పెళ్ళి ఏదో అయింది అనిపించారు.

దుర్గ అత్తవారింటికి వెళుతుంటే, ఆయన గుండెలు కోసినంత బాధకలిగింది!

\+ + +

స్టూడెంట్స్ మధ్య జరిగిన దొమ్మీలో, యిద్దరు విద్యార్థులు చనిపోయారు. ఆ గలాభాకి కారణం అయిన వాళ్ళలో శర్మకూడా వున్నాడని పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

ఈ వార్త వినగానే, జానకమ్మ ఏడవసాగింది.

పరంధామయ్య యింకా కృంగిపోయాడు.

ఆయనకి, ఇక తనకి అంత్య ఘడియాలు సమీపిస్తున్నాయని తెలిసింది. జయకోసం కబురుపెట్టాడు. జయ పరుగున వచ్చింది.

ఆయన హీనస్వరంతో అన్నాడు "నాకున్న కోర్కె ఒక్కటే! రఘు ఎంత మతి చలించివున్నా, నువ్వు చెప్పినట్టు వింటాడు. నీకు ఎంతకష్టమైనా నేను చనిపోతే, నాకు వాడిచేతనే తలకొరివి పెట్టించేట్టు చూడు. వాడి కడుపున పుట్టాలని ఎంతగానో ఆశించాను. వాడిని నువ్వు పెళ్ళి చేసుకున్నావు! ఆ ఆశకి నీళ్ళు వదిలేశాను. నాకు వాడు తలకొరివి పెడితే నా ఆత్మ శాంతిస్తుంది. కోర్కెలేని జీవి మళ్ళీ పుట్టదని శాస్త్రంలో వుంది" అన్నాడు.

జయకి యీ మాటలు వింటుంటే ఎంతో దుఃఖం వచ్చింది. ఛాందసుడే కావచ్చు. కానీ కొడుకుపట్ల ఆయనకి వున్న ప్రేమ అపూర్వం!

ఆయన కోర్కెకి విచలితురాలయిన జయ చేతులు జోడించి కన్నీళ్లతో

"అలాగే! మీ అంతిమ కోరిక తప్పక నెరవేరేలా చూస్తాను. కానీ, నేనుకూడా ఒకటి ప్రార్థిస్తున్నాను. మీ తండ్రీ కొడుకులమధ్య యిలా వస్తానని నేను కలలోకూడా అనుకోలేదు. ఇది నేను తెలిసి చేసిన తప్పు నన్ను క్షమించండి!"

పరంధామయ్య చూపులు క్షణం సేపు జయమీద నిల్చినాయి. రమ్మనమని సైగచేశాడు. జయ దగ్గరగా వచ్చింది.

"నువ్వు నిజంగా పశ్చాత్తాపడుతున్నావా?" అన్నాడు. జయ తల వూపింది

"అయితే నీ యీ తప్పు దిద్దుకోటానికి ఒక మార్గం వుంది చేస్తావా?"

"చెప్పండి ఏమిటది!" ఆదుర్దాగా అడిగింది జయ.

"నువ్వు నిజంగా నా క్షమార్పణ కావాలని అనుకుంటే నువ్వు-నువ్వు రఘుని -సత్ సాంప్రదాయంలో పుట్టిన వేరే పిల్లని చూసి పెళ్ళి చెయ్యి. నువ్వు వాడ్ని వదిలేసేయ్! నాకు - వదిలేసేయ్!" అన్నాడు.

జయ నిశ్చేష్టురాలు అయిపోయింది. ప్రాన్పడిపోయినట్టుగా నిలబడి చూడసాగింది.

పరంధామయ్య కళ్ళు ప్రశ్నార్థకంగా, ఆశగా, జయ ముఖంమీద నిల్చి పోయినాయి!

మెల్లగా, ఆయన ప్రాణాలు అనంతంలో లీనమైపోయినాయి!

\+ + +

పరంధామయ్య పోయాడని వార్త తెలిసిన అందరూ వచ్చారు. పెద్దకొడుకు మతిచాంచల్యంతో వున్నాడు. చిన్నకొడుకు అరెస్టు అయి జైలులో వున్నాడు. ఆయన దహన క్రియలు ఎవరు చూస్తారా అన్న ప్రశ్న అందరి మొహాల్లోనూ నిల్చింది.



అందరి సంశయాలు నివృత్తిచేస్తూ, జయ రఘుని అక్కడికి తీసుకువచ్చింది. రఘుని బుజ్జగిస్తూ, ఉత్సాహపరుస్తూ, అతను మారాం చేస్తుంటే లాలిస్తూ, జరగాల్సిన కార్యక్రమం అంతా జరిపించింది జయ.

రఘు ఆ రాత్రి చాలా అశాంతిగా గడిపాడు! జయ అతనికెంతో యిష్టమైన అష్టపది పాడి వినిపించి, లాలించి బలవంతంగా నిద్రపుచ్చింది.

జయ పడుకున్నదన్నమాటేగాని నిద్రేపట్టలేదు. మాటి మాటికి పరంధామయ్య అన్న మాటలే చెవుల్లో ప్రతి ధ్వనించసాగినాయి!

జయ దిండులో తలదాచుకుని వెక్కి వెక్కి ఏడవసాగింది.

\+ + +

ఉదయం అయింది. జయ పొండుని తీసుకుని, వకీలు దగ్గరికి వెళ్ళింది. ఆయనచేత జామీను యిప్పించి, శర్మని విడిపించింది. శర్మ విషయం అంతా వకీలుకి చెప్పింది. లాయరుగారు శర్మ తరపున వాదించి, శిక్ష పడకుండా తప్పించే బాధ్యత నాది అని వాగ్దానం చేశాడు.

జయ తన గొలుసు అమ్మి, ఆయన ఫీజు చెల్లించింది.

\+ + +

రాత్రినుంచి చాలా అశాంతిగా వున్న రఘు, జయ కోసం పిలిచాడు. మంగ, శాంత పిలవడంతో వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేరు. రఘు యిల్లుదాటి బయటికి వచ్చాడు.

అతని చిత్తంలో చెప్పలేనంత క్షోభగా వుంది. నడిబజారులో, రద్దీగావున్న ట్రాఫిక్ మధ్య అడ్డదిడ్డంగా నడుస్తున్న రఘుకి ఒక కారువచ్చి ఢీకొట్టింది.

రఘు స్పృహతప్పి రోడ్డుమీద ఒరిగిపోయాడు. అక్కడున్న వాళ్ళలో చలమయ్యకూడా వున్నాడు. చలమయ్య రఘుని హాస్పటల్‌లో చేర్పించి, ఇంటికి పరుగెత్తుకువచ్చాడు.

\+ + +

అందరూ హాస్పిటల్‌కి పరుగెత్తుకు వచ్చారు! రఘు రెండోసారి మృత్యు ముఖంలోనుంచి బైటపడ్డాడు! అతనికి పోయిన మతి తిరిగివచ్చింది.

డాక్టరు ఆదేశించిన ప్రకారం జయ మొట్టమొదటిగా అతని కెదురు వచ్చింది.

రఘుకి కన్నీళ్ళతోవున్న జయ ముఖం చూసేసరికి మనసు కలత చెందినట్లు అయింది.

"జయా! నాకేమైంది? నేను ఎంతసేపటినుంచి యిలా వున్నాను?" అన్నాడు.

"మీకు యాక్సిడెంట్ అయింది. తలకి దెబ్బ తగిలింది. విశ్రాంతి తీసుకోండి" అంది జయ. జయ మనసులో ఆనందపు పొంగులు, దుఃఖపు కెరటాలు ఒకేసారి లేచి పడుతున్నాయి.

"యాక్సిడెంట్ అయిందా?" తలని తడిమి చూసుకున్నాడు. డాక్టరు అక్కడికి వచ్చాడు.

"అవును! మీరు కొద్దిరోజులు బెడ్డుమీదనుంచి కదలకూడదు. పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి" అంటూ హెచ్చరించాడు.

"అలాగా! అయితే మనం పండగకి యింటికి రావటం లేదని నాన్నకి టెలిగ్రాం యివ్వాలి!" అన్నాడు. జయ కన్నీళ్ళు కనిపించకుండా ముఖం తిప్పుకుంది.

రఘుకి కాస్త స్వస్థత చిక్కింది. తల్లీ చెల్లెళ్లు యిక చూడవచ్చునని డాక్టరు చెప్పాడు.

రఘు తండ్రి రాకకోసం వేయికళ్ళతో ఎదురు చూస్తున్నాడు. వైధవ్య చిహ్నాలతో వచ్చిన తల్లిని చూసి దిగ్భ్రాంతి చెందాడు. తల్లి బావురుమంది! తండ్రిపోయిన వైనం విని కృంగిపోయాడు. తన చేతులతో తండ్రి అంత్యక్రియలు చేయలేకపోయినందుకు దుఃఖపడ్డాడు. కానీ జయ జరిగిందంతా చెప్పింది.

రఘు రెండుసంవత్సరాలు తను మతిలేకుండా గడిపిన వైనం విని నిశ్చేష్టుడయ్యాడు.



దుర్గ చంటిబిడ్డతో దగ్గరకు వచ్చింది. పాండుకూడా వచ్చాడు! శర్మ జైలునుంచి రిలీజు అయివచ్చాడు.

తల్లి - చెల్లెళ్ళు - తమ్ముడు, పాండు, ఒక్కొక్కరు ఒకరుమించి ఒకరు జయ గుణగణాలు, సహన సౌశీల్యాలు పొగుడుతూంటే, రఘు ఆనందంతో తన చెవుల్ని తను నమ్మలేనట్టుగా చూస్తూ వినసాగాడు. అతనికి జరిగినదంతా తెలిసింది.

రఘు డిశ్చార్జ్ అయ్యాడు. జయ అతన్ని ఆహ్వానించడానికి యింటిదగ్గరే వుంది.

తల్లితో, శాంత, దుర్గ, శర్మలతో, రఘు యింటికి వచ్చాడు. వాకిట్లోనే మంగ ఎదురైంది.

'అమ్మగారు, మీకివ్వమన్నారు' అంటూ యింటి తాళం చెవులూ, ఉత్తరం మంగ యిచ్చింది.

ఆ వుత్తరం చదివేసరికి రఘు ప్రాణం ఎగిరిపోయినంత పనైంది.

"మీ నాన్నగారి కోసం మిమ్మల్ని వదులుకుంటున్నాను! మీరు సరైన పిల్లనిచూసి వివాహం చేసుకుని ఆయన ఆశని నెరవేర్చండి! నేను లాయర్‌తో మాట్లాడి మనం విడిపోవటానికి అవసరమైన కాగితంమీద సంతకాలు పెట్టాను" అంటూ అంత్యసమయంలో పరంధామయ్య తనని అడిగిన కోర్కెగురించి వ్రాసింది.

జయ వెళ్ళిపోయింది. అని తెలియగానే అందరూ తెల్లబోయారు.

శర్మ, పాండు, రఘు, అందరూ తలోవైపు జయని వెతకడానికి పరిగెత్తారు.

+ + +

ఎదురుగా వస్తున్న రైలుకి ప్రాణాలు అర్పించటానికి నిలబడిన జయని ఎవరో బలంగా రెండు చేతులతో యివతలకి లాగారు! జయ గింజుకుంటూ తిరిగి చూసింది.

ఎదురుగా రఘు నిలబడివున్నాడు.!

"పద! నువ్వు ఒక్కదానివి ఎందుకు? యిద్దరం కలిసి చనిపోదాం!" అన్నాడు

"మీ నాన్న" అంది జయ కన్నీళ్ళతో.

"నాన్నకి నామీద నిజమైన ప్రేమవుంటే, నాకెంతో యిష్టమైన వ్య ద్వేషించడు" అన్నాడు రఘు.

అంతలో అక్కడికి అందరూ వచ్చారు.

శర్మ, శాంత, దుర్గ, పాండు అందరూ జయని చుట్టుముట్టారు. జానకమ్మ కోడలిని దగ్గరకు తీసుకుంది.

"యింటికి వెళదాం రామ్మా!" అంది.

"జయా! ఇంకా కొద్దిరోజులు నాన్న బ్రతికివుంటే తప్పకుండా యీ మా ఆయనకూడా అని వుండేవారు! పద! స్వర్గంలోవున్న నాన్న నిన్ను తప్పక క్షమిస్తా అన్నాడు రఘు.

జయ కళ్ళలో నీళ్ళు తిరిగినాయి! అత్తగారిని హత్తుకుపోయి బావురుమం ఆ కన్నీళ్ళలో జయ మనసులోవున్న భయ, సందేహాలు కొట్టుకుపోసాగినాయి

✦ ✦ ✦